"జాతీయ ప్రజాస్వామిక విప్లవం ప్రధాన శత్రువులైన సామ్రాజ్యవాదానికి, వారి తొత్తులైన బడా బూర్జువా వర్గానికీ, భూస్వామ్య విధానానికీ వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడిన విప్లవం. ఈ భారత విప్లవ క్రమమంతటా లేదా జనతా ప్రజాస్వామిక విప్లవ క్రమమంతటా విభిన్నమైన రెండు రకాల మౌలిక కర్తవ్యాలుంటాయి. అయినప్పటికీ ఆ కర్తవ్యాలను ఒకదాని నుండి మరొకదానిని వేరుచేయజాలం. సామ్రాజ్యవాదం, దాని దళారీ తొత్తు అయిన భారత నిరంకుశ పెట్టుబడిదారీ వర్గం భూస్వామ్య విధానానికి ప్రధాన మద్దతుదారులు, పరిరక్షకులు. అందువలన సామ్రాజ్యవాదాన్ని కూలదోయడానికి సాగే పోరాటం, భూస్వామ్య విధానాన్ని కుళ్లగించి వేయడానికి చేసే పోరాటం ఒకదానితో ఒకటి సంబంధం ఉన్నవే. దీనినే మరో విధంగా చెప్పాలంటే, భారత సమాజం ప్రధానంగా సామ్రాజ్యవాదం నీడన, దాని తొత్తులైన దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల నీడన పరిరక్షించబడుతున్న భూస్వామ్య విధానంపైన ఆధారపడినది. కావున ఈ శిథిలమౌతున్న భూస్వామ్య విధానాన్ని కుళ్లగించి వేయడానికి చేసే పోరాటం, సామ్రాజ్యవాదాన్ని, దానిచే పెంచి పోషించబడుతున్న దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలించడానికి చేసే పోరాటం ఒకదాని నుండి మరొకటి విడదీయరానివి. అందువల్ల, జాతీయ విప్లవం, ప్రజాస్వామిక విప్లవాల రెండు మౌలిక కర్తవ్యాలు ఒకే సమయంలో విస్పష్టమైనవిగానూ, కలగలిసిపోయినవిగానూ ఉన్నాయి. జాతీయ విప్లవాన్ని, ప్రజాస్వామిక విప్లవాన్ని రెండు పూర్తిగా భిన్నమైన విప్లవ దశలుగా పరిగణించడం తప్పు. నూతన ప్రజాస్వామిక విప్లవపు ప్రధాన సారం వ్యవసాయక విప్లవమే.

విప్లవాన్ని పరిపూర్తి చేయడానికిగాను, దానిని ముందుకు తీసుకుపోయి సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడమనేది రెండవ దశకు సంబంధించిన కర్తవ్యం. మొదటి దశ రెండవ దానికి ముందు షరతు. భారత జనతా ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను పరిపూర్తి చేయడం ద్వారా మాత్రమే మనం సోషలిస్టు విప్లవానికి పునాదిని వేయగలుగుతాం. జనతా ప్రజాస్వామికం సోషలిజంలోని ఒక అవిభాజ్యమైన భాగం, ప్రపంచ సోషలిస్టు విప్లవంలోని ఒక అవిభాజ్యమైన భాగం. జనతా ప్రజాస్వామికానికి సోషలిజానికి మధ్య ఉన్న ఈ విడదీయరాని సంబంధాన్ని విస్మరించడం తప్పు. అట్లాగే రెండు దశలను గందరగోళపరిచి ఒక్క గెంతులో సోషలిజాన్ని చేరుకోవాలని ఆలోచించడం కూడా అంతే తప్పు. అంతే హానికరమైనది.

నూతన ప్రజాస్వామిక విప్లవ దశకూ, సోషలిస్టు దశకూ మధ్యలో ఏ బూర్జువా నియంతృత్వ మధ్యస్థ దశ రాదు."

(సిపిఐ (మావోయిస్టు) డాక్యుమెంటు-'భారత విప్లవ వ్యూహం-ఎత్తుగడలు', 31వ పేజీ నుంచి.)

**ప్రపంచ పీడిత జాతుల, ప్రజల ప్రధాన శత్రువైన సామ్రాజ్యవాదాన్ని ఈ భూతలంపై భస్మీపటలం చేయండి!**

**భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కామ్రేడ్స్ భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో మార్చి 23ను సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటించండి!**

*కేంద్రకమిటీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పిలుపు!*

కేంద్రకమిటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

వారి దళారీ పాలకవర్గాలను కూలదోసి, దోపిడీ, పీడన, వివక్షలకు తావులేని సమాజాన్ని స్థాపించే లక్ష్యంతో ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని, అందులో భాగంగా మన దేశంలో భారత విప్లవ పథ నిర్దేశకులు, మన పార్టీ వ్యవస్థాపకులు, మన ఉపాధ్యాయులు కామ్రేడ్ చారు మజుందార్, కన్హయ్ చటర్జీలు నిర్దేశించిన మార్గంలో కార్మికవర్గ నాయకత్వంలో కార్మిక-కర్షక మైత్రి పునాదిగా, నాలుగు విప్లవ వర్గాల ఐక్యసంఘటనపై ఆధారపడి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో పురోగమింపజేద్దాం! వెనువెంటనే సోషలిజం-కమ్యూనిజం వైపుగా ముందడుగు వేద్దాం! ఇందుకోసం మన దేశంలో కామ్రేడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి పలువురు దేశభక్తులు, వేలాది మంది కమ్యూనిస్టు విప్లవకారులు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది విప్లవ, జాతీయ పోరాటకారులు, ప్రజలు తమ విలువైన ప్రాణాలను అర్పించి గొప్ప త్యాగాలు చేశారు. వారి కన్నకలల్ని సాకారం చేద్దాం!

* ప్రపంచ కార్మికులారా, ఏకంకండి !
* మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి !
* కార్మికవర్గ అంతర్జాతీయత వర్ధిల్లాలి !
* ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి !
* ఇంక్విలాబ్ జిందాబాద్ !
* సామ్రాజ్యవాదం, అన్ని దేశాల ప్రతీఘాతకులు నశించాలి !
* రకరకాల రివిజనిజం నశించాలి !
* వివిధ దేశాల కార్మికవర్గ విప్లవ పార్టీల, సంస్థల ఐక్యత వర్ధిల్లాలి !
* సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవ, ప్రజాస్వామిక సంస్థల, శక్తుల ఐక్యత వర్ధిల్లాలి !
* ప్రపంచ కార్మికుల, పీడిత జాతుల, పీడిత ప్రజల ఐక్యత వర్ధిల్లాలి !
* రకరకాల పోస్ట్‌మాడర్నిస్టు, సంస్కరణవాద, ఆర్థికవాద, గాంధీవాద, చట్టబద్ధవాద సిద్ధాంతాలు నశించాలి !
* భారత పాలకవర్గాల బ్రాహ్మణవాద హిందూ భావజాలం నశించాలి !
* భారత పాలకవర్గాల విస్తరణవాదం నశించాలి !
* భారత నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!
* భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

కేంద్రకమిటీ

10-2-2018 భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# ప్రపంచ పీడిత జాతుల, ప్రజల ప్రధాన శత్రువైన సామ్రాజ్యవాదాన్ని ఈ భూతలంపై భస్మీపటలం చేయండి!

# భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కామ్రేడ్స్ భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో మార్చి 23ను సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటించండి!

***కేంద్రకమిటీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పిలుపు!***

ప్రియమైన కామ్రేడ్స్,

మార్చ్ 23. అది బ్రిటిష్ సామ్రాజ్యవాద దాస్య శృంఖలాల నుండి దేశాన్ని విముక్తి చేయడానికై 'ఇంక్విలాబ్ జిందాబాద్', 'సామ్రాజ్యవాదం నశించాలి' అంటూ నినదిస్తూ సాయుధంగా పోరాడిన గొప్ప దేశభక్తులు, సాహసిక యోధులు కామ్రేడ్స్ భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు ఉరితీయబడి ప్రాణాలర్పించిన దినం. అది సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి చెరిగిపోని చిహ్నంగా నిలిచిన దినం. ఆనాటి నుండి నేటి వరకూ దేశాన్నీ, దేశ ప్రజలను సామ్రాజ్యవాద దాస్య శృంఖాలాల నుండీ, దోపిడీ, పీడన, వివక్షల నుండీ, వారి దళారీల పాలన నుండీ విముక్తి సాధించే లక్ష్యంతో జరుగుతున్న పోరాటాలలో దేశ పీడిత ప్రజలనూ, ప్రత్యేకంగా యువతరాన్నీ ఉత్తేజపరుస్తూ, వారిలో ధైర్యసాహసాలను, త్యాగశీలతను పెంపొందిస్తున్న చారిత్రాత్మక దీక్షా దినం. దేశంలో బ్రిటిష్ వలస పాలన నెలకొల్పబడినప్పటి నుండి ఇలాంటి లక్షలాది మంది వీరుల, ప్రజల అసంఖ్యాక త్యాగాల ఫలితంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తెరవెనక్కి తగ్గి 70 సంవత్సరాలు గడిచినప్పటికీ, మన దేశ దళారీ పాలకవర్గాల-దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, బడా భూస్వామ్య వర్గాల దేశద్రోహకర, సామ్రాజ్యవాద అనుకూల, ప్రజావ్యతిరేక విధానాల వలన దేశం నేటికీ సామ్రాజ్యవాదుల నయావలస తరహా పరోక్ష పాలన, విచ్చలవిడి దోపిడీ, రాజకీయ అజమాయిషీకి గురవుతూనే ఉన్నది. భగత్‌సింగ్, ఆయన సహచరులు వలసవాదుల దాస్యం నుండి విముక్తి సాధించి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో కూడిన దేశాన్ని సాధించడమే కాకుండా, ఒక మనిషిని మరో మనిషి దోచుకునే వీలులేని ఏ సమసమాజ వ్యవస్థ స్థాపనకై అత్యున్నతమైన త్యాగం చేశారో, అలాంటి వ్యవస్థను స్థాపించడం ఇప్పటికీ సాధించాల్సిన ఒక ప్రధాన కర్తవ్యంగానే ఉంది. ఇలాంటి పరిస్థితులలో, ప్రపంచంలో పీడిత జాతులకూ, పీడిత ప్రజలకూ ప్రధాన శత్రువుగా ఉన్న సామ్రాజ్యవాదాన్ని ఈ భూమండలం నుంచి సమూలంగా ధ్వంసం చేసి పీడిత జాతులను, ప్రజలను విముక్తి చేసే లక్ష్యంతో సాగుతున్న ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా కొనసాగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక నూతన ప్రజాస్వామిక విప్లవంలో

విశాల ప్రజల్ని విస్తృతంగా సమరశీలంగా కదిలించి దేశాన్ని విముక్తి చేయడానికి తోడ్పడే ఉద్దేశ్యంతో 2018 నుండి ప్రతి సంవత్సరం మార్చ్ 23ని సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటించాల్సిందిగా, మన పార్టీకి చెందిన యావత్తు శ్రేణులకు, పిఎల్‌జిఏ బలగాలకు, విప్లవ, ప్రజాస్వామిక సంఘాలకు, నాలుగు ప్రజాస్వామిక వర్గాలు కార్మిక, కర్షక, పెటీబూర్జువాజీ, జాతీయ బూర్జువాజీకి చెందిన పీడిత ప్రజలు, దళిత–ఆదివాసీ– మతమైనారిటీ–మహిళ తదితర పీడిత సెక్షన్ల, పీడిత జాతుల ప్రజలకు, కేంద్రకమిటీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పిలుపునిస్తున్నది.

## సామ్రాజ్యవాదం-యుద్ధం-కార్మికవర్గ విప్లవం

ఈ భూమిపై వర్గ సమాజాలు ఆవిర్భవించిన తర్వాత వేల సంవత్సరాల వర్గపోరాట పరిణామ క్రమంలో చిట్టచివరి వర్గ సమాజమైన పెట్టుబడిదారీ సమాజం ఆవిర్భవించింది. పెట్టుబడిదారీ విధానంలో క్రమానుగతంగా తలెత్తిన సంక్షోభాల క్రమంలో గుత్త పెట్టుబడిదారీ విధానం ఏర్పడి అనివార్యంగా యావత్ ప్రపంచాన్ని దోచుకునే వైపుగా సామ్రాజ్యవాదంగా పరిణామం చెందింది. పెట్టుబడిదారీ తొలి దశలో ఉన్న ప్రగతిశీల స్వేచ్ఛ వ్యాపార దశలో, ప్రజాస్వామ్యం ప్రాతిపదికన (పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాల పరిధిలోనే) సామాజిక సంబంధాలు ఉండేవి. పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ అయిన సామ్రాజ్యవాద దశలో అది తన ప్రగతిశీల లక్షణాల్ని పూర్తిగా కోల్పోయింది, అభివృద్ధి నిరోధకంగా తయారైంది. అది మానవజాతికి దోపిడీ, పీడనలను, యుద్ధాలను, మారణహోమాలను, వినాశనాలను తప్ప మరేమీ ఇవ్వలేదు. సామ్రాజ్యవాదం నేటి ప్రపంచంలోని పీడిత జాతుల, కార్మిక–కర్షక తదితర పీడిత ప్రజల పాలిట రక్తపిశాచి అయ్యింది. సామ్రాజ్యవాద దేశాలు, గుత్త సంస్థలు గుత్త లాభాలను ఆర్జించడం కోసం, దోపిడీ ప్రయోజనాలను సాధించుకోవడం కోసం, తమ సంక్షోభాన్ని పరిష్కరించుకోవడం కోసం తమ బలాబలాల కనుగుణంగా ప్రపంచాన్ని వాటాలు వేసి పంచుకుంటాయి. ఇందుకోసం అవి ఎంతటి ఘోరమైన, మానవాళికి వినాశకరమైన యుద్ధాలకైనా తెగిస్తాయి.

మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ చెప్పినట్లు, సామ్రాజ్యవాదం అంటే గుత్త పెట్టుబడిదారీ విధానం, పరాన్నభుక్కు లేదా శిథిలమౌతున్న పెట్టుబడిదారీ విధానం, మరణావస్థలో ఉన్న పెట్టుబడిదారీ విధానం. సామ్రాజ్యవాదం అంటే కార్మికవర్గ సోషలిస్టు విప్లవ తొలిసంధ్య. సామ్రాజ్యవాదం కృత్రిమైన ద్రవ్య ప్రపంచాన్ని నిర్మించి, తద్వారా తన సంక్షోభాన్ని పరిష్కరించుకోవాలని కన్నకలలు పేకమేడల్లా కూలిపోవడానికి గల కారణాన్ని లెనిన్ తన "సామ్రాజ్యవాదం–పెట్టుబడిదారీ అత్యున్నత దశ" అనే గ్రంథంలోనే బహిర్గతం చేశారు. పెట్టుబడిదారీ సమాజంలోని ప్రధాన వైరుధ్యం ఉత్పత్తి విధానం ఉచ్ఛస్థాయిలో



స్థానం తర్వాత మరో స్థానాన్ని గుంజుకోవాలి. దానికి సమయం పడుతుంది." (మావో ఏరిన రచనలు, 5వ సంపుటి, అమెరికా సామ్రాజ్యవాదం ఒక కాగితం పులి, పేజీలు 400–401). దీన్ని బట్టి యుద్ధ ఫలితాలను నిర్ణయించేది ఆధునిక ఆయుధాలు, టెక్నాలజీ కాదనీ మానవుల చైతన్యయుత పాత్రనే యుద్ధంలో నిర్ణయాత్మకమైందిగా ఉంటుందనీ స్పష్టమవుతుంది. నేడు భారత పాలకవర్గాలు చాలా శక్తివంతమైన రాజ్యయంత్రాంగాన్ని కలిగి ఉన్నాయనీ అవి మునుపెన్నటికన్నా రోజు రోజుకూ అనేక కోరల్ని పెంచుకుంటున్నాయనేది స్పష్టం. దీనికి సామ్రాజ్యవాదుల, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. భారత రాజ్యాంగయంత్రాన్ని కూలదోయడం అంటే అంత తేలికైన పని కాదని కూడా మనకు తెలుసు. దీనికి లెక్కకు మించిన కోరలున్న మాట వాస్తవమే. కానీ, హైటెక్నాలజీని కలిగి ఉన్న అమెరికా సామ్రాజ్యవాదులకూ అనేక దురాక్రమణ యుద్ధాలలో ఆయా దేశాల్లో సాయుధులైన ప్రజల చేతుల్లో ఎలా ఓటములను చవిచూడాల్సి వచ్చిందో ఈ సందర్భంగా మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా నేడు పెంపొందుతున్న అద్భుతమైన విప్లవ పరిస్థితి నెలకొని ఉంది. దీన్ని సరైన పద్ధతిలో ఉపయోగించుకోగలిగితే విప్లవ శక్తులు అజేయంగా పురోగమించడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

నిజానికి దేశంలో కేంద్ర, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, విద్యార్థులు–యువత, మేధావులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, చేతివృత్తులవారు, లఘు పరిశ్రమల యజమానులు, వ్యాపారులు, వకీళ్లు, డాక్టర్లు, హెల్త్‌వర్కర్లు, దళితులు, ఆదివాసులు, ముస్లిం, క్రైస్తవ మత మైనారిటీలు, మహిళలు, కవులు, రచయితలు, కళాకారులు, నిజమైన దేశభక్తులు, పర్యావరణ పోరాటకారులు, తదితర సెక్షన్లు, కశ్మీర్, ఈశాన్య ప్రాంత జాతులు కొనసాగిస్తున్న పోరాటాలన్నీ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అంతర్భాగమే. దేశవ్యాప్తంగా హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలను, వివిధ పీడిత వర్గాలు, సెక్షన్లు, పీడిత జాతులు చేస్తున్న పోరాటాలను సామాజిక విప్లవంతో జోడించాలి. ఎందుకంటే దేశాన్ని అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థగా దిగజార్చి దోపిడీ, పీడన, వివక్షతలను చెలాయిస్తున్న సామ్రాజ్యవాదం, వారి బంట్లను సామాజిక విప్లవం ద్వారానే తుదముట్టించడం సాధ్యమవుతుంది. మార్క్సిజం–లెనినిజం–మావోయిజం సిద్ధాంత మార్గదర్శకత్వంలో కార్మికవర్గ నాయకత్వంలో కొనసాగుతున్న ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా భారతదేశం వంటి అర్ధలస, అర్ధభూస్వామ్య దేశాలలో నూతన ప్రజాస్వామిక విప్లవాలను, పెట్టుబడిదారీ–సామ్రాజ్యవాద దేశాలలో సోషలిస్టు విప్లవాలను విజయవంతం చేయడం ద్వారా మాత్రమే సామ్రాజ్యవాదాన్నీ, ప్రతీఘాతకులందరినీ ఈ భూమండలం నుంచి నిర్మూలించి ప్రజాస్వామిక, సోషలిస్టు సమాజాన్ని స్థాపించడం సాధ్యమవుతుంది. రండి! కార్మికవర్గ నాయకత్వంలో కార్మికవర్గ అంతర్జాతీయతను ఎత్తిపడుతూ సామ్రాజ్యవాదాన్ని, సకల దేశాల్లోని

ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, పీడిత ప్రజలు తమ భవిష్యత్తును తమ స్వహస్తాలతో ఎలా నిర్మించుకుంటున్నారో, ఈ మొత్తం క్రమం ఎలా ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాని దేశ ప్రజల ముందుంచుతున్నదో మనం ప్రతిభావంతంగా చెప్పాలి. ఈ విధంగా ఆచరణపూర్వకంగా మన పార్టీ నాయకత్వంలో ముందుకు తేబడుతున్న నిజమైన అభివృద్ధి నమూనాను, సోషలిస్టు రష్యా, చైనాల తరహాలోని అభివృద్ధి నమూనాను, సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడీ, పీడనలు, వివక్షలకు తావులేని అభివృద్ధి నమూనాను మనం దేశవ్యాప్తంగా పెద్దెత్తున ప్రచారం చేయాలి.

దళారీ పాలకవర్గాలు ప్రజల ప్రాథమిక హక్కులు, పీడిత జాతుల హక్కులు, ఉపాధి హక్కు, సంక్షేమ రాజ్యం తదితర ఎన్నో రకాల హక్కుల గురించి తొలి నుంచి ఇచ్చిన హామీలు అన్నీ బూటకమని తేలిపోయాయి. అడుగడుగునా వారు చేపట్టే చర్యలు సామ్రాజ్యవాద ప్రయోజనాలతో ముడిపడి ఉన్నవేనని స్పష్టమవుతున్నాయి. నిజానికి వారు ప్రజలకు కష్టాలు, కడగండ్లు, దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగం, యుద్ధాలు, మరణాలు తప్ప మరేమీ ఇవ్వలేరు. ఇవ్వరు. ఎందుకంటే వారి ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలకు పూర్తిగా భిన్నమైనవి. వారి స్వీయ ప్రయోజనాలు సామ్రాజ్యవాద దోపిడీ వ్యవస్థతో ముడిపడి ఉండగా, పీడిత ప్రజల ప్రయోజనాలు ఆ వ్యవస్థను ధ్వంసం చేసి ఒక నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు వ్యవస్థను, కమ్యూనిస్టు వ్యవస్థను స్థాపించడంతో ముడిపడి ఉన్నాయి. ఈ వర్గ వైరుధ్యం వర్గ పోరాటం, సాయుధ పోరాటం, ప్రజాయుద్ధం ద్వారానే పరిష్కారం అవుతుంది. ప్రపంచంలో అత్యంత విప్లవకర వర్గంగా ఉన్న కార్మికవర్గానికి మాత్రమే దీనికి నాయకత్వం వహించగలిగే సామర్థ్యం ఉంది.

సామ్రాజ్యవాదం ఎంతో భీకరమైనదిగా, అజేయమైనదిగా కనపడుతుంది. కానీ అది వాస్తవం కాదు. కామ్రేడ్ మావో ఇలా అన్నారు, "అమెరికా సామ్రాజ్యవాదం చాలా శక్తివంతమైనది. కానీ, వాస్తవంలో అది శక్తివంతమైనది కాదు. అది ప్రజా బాహుళ్యం నుండి వేరుపడి ఉండి ప్రతివొక్కరి చేత, ఆఖరికి అమెరికా ప్రజల చేత కూడా అసహ్యించుకోబడి ఉంది. కాబట్టి రాజకీయంగా అది చాలా బలహీనంగా ఉంది. చూపులకు అది చాలా శక్తివంతమైనదే, కానీ వాస్తవంలో దాన్ని చూసి భయపడనక్కరలేదు. అది ఒక కాగితపు పులి. ..... అమెరికా సామ్రాజ్యవాదం ఒక కాగితపు పులి అని మేమంటున్నప్పుడు మేము వ్యూహాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాం. మొత్తం మీద చూసినప్పుడు, దాన్ని మనం తప్పనిసరిగా చిన్నచూపు చూడాలి. కానీ ప్రతి ఒక్క భాగానికి సంబంధించి దాన్ని మనం తప్పక జాగ్రత్తగా పట్టించుకోవాలి. దానికి పంజాలు, కోరలు ఉన్నాయి. దాన్ని మనం ఒక్కొక్క ముక్కగా నాశనం చేయాలి. ఉదాహరణకు, దానికి పది కోరలుంటే, మొదటిసారి ఒక కోరనూడగొట్టు! తొమ్మిది మిగిలిపోతాయి. మరో దాన్ని ఊడగొట్టు! ఎనిమిది మిగిలిపోతాయి. అన్ని కోరలు ఊడిపోయిన తర్వాత దానికింక పంజాలు మిగిలి ఉంటాయి. మన యావచ్ఛక్తితోనూ దానితో పోరాడి, దాని నుండి, ఒక



సామాజీకరింపబడడం, ఉత్పత్తిని వ్యక్తిగత యాజమాన్యం కలిగిన పిడికెడు మంది కార్పొరేట్ ఘరానాలు స్వంతం చేసుకోవడమే. అంటే పిడికెడు మంది గుత్త పెట్టుబడిదారులు/సామ్రాజ్యవాదులు యావత్తు ప్రపంచ ప్రజల రక్తాన్ని పిండుకుంటారన్నమాట.

గుత్త పెట్టుబడిదారులు తమ గుత్తాధిపత్య శక్తి ద్వారా సగటు లాభాన్ని మించి అధికంగా గుత్త లాభాలు సంపాదిస్తారు. గుత్త లాభాల సంపాదన కోసం కార్మికుల శ్రమ తీవ్రతను పెంచి దోచుకునేందుకు వారి రక్తాన్నీ, చెమటనూ పూర్తిగా పిండేటటువంటి వివిధ రకాలైన టెక్నాలజీనీ, శ్రమ పద్ధతులను ప్రవేశపెడతారు. దీనికి తోడు వారు వినియోగ వస్తువుల ధరలను పెంచడం ద్వారా కార్మిక, కర్షక తదితర పీడిత ప్రజల ఆదాయం నుండి కొంత భాగాన్ని కాజేస్తారు. తమ గుత్తాధిపత్య శక్తిని ఉపయోగించి వ్యవసాయ ఉత్పత్తుల ధరలను తగ్గించేసి, రైతులు సృష్టించిన విలువలో కొంత భాగాన్ని కాజేస్తారు. మరో పక్క పారిశ్రామిక వస్తువుల ధరలను పెంచుతారు. గుత్త ధరల నిర్ణయం (మోనోపలీ ప్రైసింగ్) ద్వారా గుత్త సంస్థలకు వెలుపల ఉన్న పెట్టుబడిదారుల లాభంలో ఒక భాగాన్ని కూడా చేజిక్కించుకోగలుగుతారు. అసమాన మారకపు రేట్ల ద్వారా వారు వలస-అర్ధవలస దేశాల ప్రజలను కొల్లగొడతారు.

పెట్టుబడిదారీ విధానంలో స్వేచ్ఛాయుత పోటీ గుత్తాధిపత్యానికి దారితీస్తుంది కానీ గుత్తాధిపత్యం పోటీని అంతరింప చేయజాలదు. తద్విరుద్ధంగా గుత్తాధిపత్యం పోటీని మరింతగా తీవ్రం చేస్తుంది. ఉత్పత్తి సాధనాలు నానాటికీ మరింతగా అతి కొద్దిమంది గుత్త ప్రభువుల చేతుల్లో కేంద్రీకృతమవుతుండడం వల్ల గుత్తాధిపత్యం ద్వారా పోటీ అంతమయ్యే ప్రశ్నే తలెత్తదు. లెనిన్ చెప్పినట్లు, "పోటీ, గుత్తాధిపత్యం అనే రెండు విరుద్ధ సూత్రాల కలయికే సామ్రాజ్యవాదపు సారాంశం. ఈ కలయికే అంతిమంగా దాని వినాశనానికి, అంటే సామాజిక విప్లవానికి దారితీసేది."

గుత్త సంస్థలు గుత్త లాభాలు దోచుకోవాలని పోటీ పడుతూ వెనుకబడిన దేశాలను వివిధ రూపాల్లో కొల్లగొట్టడం ద్వారా ఆ దేశాల స్వతంత్ర సామాజిక ఉత్పత్తి శక్తులు నాశనమైపోయాయి. తమ ప్రకృతి సిద్ధమైన సహజ వనరులు – కలప, ఖనిజ సంపదలు, ప్రత్యేకించి చమురు, సహజ వాయువు, బొగ్గు, బంగారం, ఇనుము వంటి అనేక ఖనిజాలు, అడవులు, సాగు భూములు, పంటలు, రబ్బరు, టీ, కాఫీ వంటి ప్లాంటేషన్లు సామ్రాజ్యవాద కంపెనీల దోపిడీకి గురికావడంతో ఆ దేశాల ప్రజలు దుర్భర దారిద్ర్యానికి గురయ్యారు. వారు తమ భూములను, నివాస స్థలాలను వదిలి పట్టణాలలో మురికివాడల్లో దుర్భరమైన జీవితం గడపాల్సి వచ్చింది. ఆ దేశాలు వలస-అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థలుగా దిగజారిపోయాయి. ఇదంతా పరాన్నభుక్కు స్వభావం కలిగిన సామ్రాజ్యవాదానికి వ్యక్తీకరణే.

పెట్టుబడిదారీ దేశాల్లో గుత్త సంస్థలు తమ గుత్త లాభాల వేటలో అంతర్జాతీయ గుత్త సంస్థలు ఏర్పడడం, వాటి మధ్య యావత్తు ప్రపంచాన్ని వాటా వేసుకొని దోచుకోవడం అనేదే సామ్రాజ్యవాదం. ఈ వాటాల కుమ్ములాటల్లో ఒప్పందాలు కుదరనప్పుడు, ఒప్పందాలు ఉల్లఘించబడినప్పుడు, సమాజ అసమానాభివృద్ధి వల్ల నూతన సామ్రాజ్యవాద పోటీదార్లు తమ వాటాను డిమాండు చేసినప్పుడు ప్రపంచ యుద్ధాలు బద్దలవుతూ వస్తున్నాయి. ఈ వైరుధ్యాన్ని/సమస్యను పరిష్కరించేందుకు సామ్రాజ్యవాదం ఆయా సందర్భాల్లో పలు చిట్కా వైద్యాలు చేసింది గానీ అవి విఫలమవుతూనే వచ్చాయనేదానికి చరిత్రే సాక్ష్యం. ఈ సమస్య పరిష్కారానికి దాని వద్ద ఎటువంటి అద్భుత ఆయుధమూ లేదు. అందుకే వినాశనం తప్ప దానికి మరో మార్గం లేదని మార్క్సిస్టు మహోపాధ్యాయులు పదే పదే ప్రకటించారు. చారిత్రకంగా కొన్ని వాస్తవాలను పరిశీలిస్తే ఇది మరింత స్పష్టమవుతుంది.

సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభాలకు ప్రధాన కారణం ఉత్పత్తి తగినంతగా లేకపోవడం కాదు, ఉత్పత్తి అధికంగా ఉండడం, ఉత్పాదక శక్తిని వినియోగించలేకపోవడం. అమ్ముడుపోని సరుకులు పెద్దెత్తున పేరుకపోయి ఉండడము, ఫ్యాక్టరీల మూసివేత, బ్యాంకులు ఎత్తివేయడము, షేర్ల విలువ పడిపోవడము, శాశ్వత నిరుద్యోగం, అరాచక ఉత్పత్తి విధానం ద్వారా, యుద్ధాల ద్వారా ఉత్పత్తి శక్తులు తీవ్ర వినాశనానికి గురికావడము, ద్రవ్యోల్బణం, కూడు, గూడు, గుడ్డ లేమితో కోట్లాది ప్రజలు దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతుండగా మిగులు సరుకులను ధ్వంసం చేయడం, అభద్రత, మొత్తం ఆర్థిక వ్యవస్థ స్థంభించిపోవడము, ఆర్థిక వ్యవస్థ అంతటా అరాచకత్వం వ్యాపించడము. – ఇవన్నీ సామ్రాజ్యవాద లక్షణాలే. ఫలితంగా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యానికి వాడకానికి మధ్య ఉన్న తేడా ఆనాటికానాటికీ మరింత ఉచ్ఛస్థాయికి చేరుకుంటుంది. ఏ సామ్రాజ్యవాద దేశం కూడా పడిపోయిన ఉత్పత్తి రేటును తిరిగి పెంచి నిలకడతో కూడిన  ఉద్యోగాలను సృష్టించే స్థితిలో ఉండదు. అంటే ఉత్పత్తి శక్తులను పూర్తిగా వినియోగించుకొని పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయడమనే ప్రక్రియే పెట్టుబడిదారీ విధానంలో ఉనికిలోకి రాదు. ఒక పక్క ఆహారం, బట్టలు గుట్టలుగా ఉంటాయి, మరో పక్క  విశాల శ్రామిక జనరాశులు తిండి, బట్ట సైతం లేక దుర్భర దారిద్ర్యంతో ఆకలిచావులతో అల్లాడుతుంటారు. అందుకనే సామ్రాజ్యవాదాన్ని శిథిలమయ్యే పెట్టుబడిదారీ విధానమని లెనిన్ సూత్రీకరించారు.

రెండు ప్రపంచ యుద్ధాలలోనూ, ప్రపంచ పీడిత జాతులు, ప్రజలతో పాటు ఓటమిపాలైన, నష్టపోయిన సామ్రాజ్యవాద దేశాలు సైతం ఒక వైపు అంతులేని వినాశనానికి గురికాగా, ఆ శిథిలాలనే పునాదులుగా చేసుకొని సంపదలు పోగు చేసుకున్న చరిత్ర అమెరికా సామ్రాజ్యవాదులది. దీనితో 1950లో అమెరికా స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి.) ప్రపంచపు



బహుళజాతి సంస్థల పెట్టుబడి మదుపులపై ఆధారపడిన వివిధ "అభివృద్ధి ప్రాజెక్టులను" చేపట్టడం ద్వారా భారత దోపిడీ పాలకవర్గాలు ఉపాధి, మార్కెట్ అవకాశాలను పెంపొందించడం ద్వారా ప్రజల జీవనస్థాయి పెరుగుతుందని చెబుతున్నాయి. సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు, కార్పొరేట్ ఘరానాలకు సూపర్ లాభాలను ఆర్జించి పెట్టే, ప్రజల బతుకుల్ని ప్రత్యేకించి, కార్మికుల, రైతుల, దళితుల, ఆదివాసుల, మహిళల, మైనారిటీల, పట్టణ పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడి వారిని దుర్భర దారిద్ర్యంలోకి నెట్టే ఈ "అభివృద్ధి పంథా" ఎంత బూటకమైందో ఏ వెనుకబడిన దేశాన్ని పరిశీలించినా అర్థమవుతుంది. ఈ పంథాలో 'అభివృద్ధి', విస్థాపన అనేవి ఒకే నాణేనికి రెండు వైపుల్లా ఉంటాయి. అంటే అది బహుళజాతి కంపెనీలను అభివృద్ధి చేసి, పీడిత ప్రజలను విస్థాపితం చేస్తుంది. పీడిత ప్రజల బతుకుల జీవన స్థాయిని అభివృద్ధి చేయడం కాక, పాతాళంలోకి తొక్కివేస్తుంది.

ఈ 'అభివృద్ధి పంథా'లో భాగమే వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు, ప్రత్యేకించి రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు దళారీ ప్రభుత్వాలు పెద్దెత్తున అమలు జరుపుతున్న సామ్రాజ్యవాద ప్రాయోజిత వ్యవసాయ రుణం, పంటల బీమా, రుణ మాఫీ, నరేగా, వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర పథకాలు. 1985 నుంచి 2015 వరకూ పంటల బీమా పథకం వివిధ కారణాల వల్ల ఏ విధంగా విఫలమయ్యిందో ప్రభుత్వ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక స్పష్టంగా పేర్కొంది. 2016 ఖరీఫ్ సీజన్‌లో పంటల బీమా పథకం వల్ల బీమా కంపెనీలే భారీ స్థాయిలో లాభాలను ఆర్జించాయంటే ఇది ఎవరి ప్రయోజనం కోసం అనేది సులభంగా అర్థం చేసుకోవచ్చు. నిజానికి పంటల బీమా పరిహారం రైతులకు అందించకపోవడం, బ్యాంకు రుణాలు చెల్లించాలని బ్యాంకులతో పాటు ఫైనాన్స్ కంపెనీలు వేధించడం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.  ఈ విధంగా మార్కెట్ ఆర్థిక వ్యవస్థను నిర్మించి, బలోపేతం చేసి, వ్యవస్థీకృత మార్పును తీసుకురావడానికి చేపట్టిన పంట రుణాలు, పంటల బీమా, కనీస మద్దతు ధర పథకాలు ఒక్కొక్కటిగా విఫలం అయినాయి. అవి పేదల పేరుతో కుబేరులకే ఉపయోగపడడాన్ని బట్టి ఆ పథకాల బూటకత్వం బహిర్గతమవుతోంది. మన పార్టీ ఈ అభివృద్ధి నిరోధక "పంథా" డొల్లతనాన్ని ఎండగడుతూ, ప్రజాయుద్ధ క్రమంలో పీడిత ప్రజల సమైక్యతనూ, సంఘటిత శక్తినీ పెంపొందిస్తూ వారి సహకార శ్రమపై, సమిష్టి కృషిపై ఆధారపడి నిర్మాణమై పనిచేస్తున్న విప్లవ ప్రజా ప్రభుత్వాలను కాపాడుకోవాలి, విస్తరించాలి, అభివృద్ధి చేయాలి. ఇవి పీడిత ప్రజలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా ఎంత విస్తృతంగా, ఎంత క్రియాశీలంగా భాగస్వాములను చేస్తున్నాయో; ప్రణాళికాబద్ధంగా ఎలా స్వతంత్ర, స్వావలంభన విధానాలు అవలంబిస్తున్నాయో; యివి అన్ని రంగాల్లో మహిళల, పిల్లల పాత్రను ఎలా పెంపొందిస్తున్నాయో; ఇవి అనుసరిస్తున్న వ్యవసాయ, విద్యా, వైద్య, అటవీ రక్షణ, న్యాయ, సాంస్కృతిక, ప్రజా సంక్షేమ, ఆత్మరక్షణ విధానాలు ఎలా

ఇన్‌సర్జెన్సీ వ్యూహంలో భాగంగా బలగాలను, ప్రజల మెదళ్లను, హృదయాలను గెలుచుకునే ఎత్తుగడలను ఉపయోగించేందుకు ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికి పాలసీ, పరిశోధనా సంస్థలను వారు ఏర్పాటు చేశారు. మరో వైపు, స్మాల్ ఆర్మ్స్ కంట్రోల్ (ఎందుకంటే మావోయిస్టు గెరిల్లాల వద్ద చిన్న ఆయుధాలే ఉంటాయి), ఐఇడి వాచ్, డిస్‌ఆర్మ్‌మెంట్ అండ్ పీస్ టాక్స్ సంబంధిత సంస్థలు (ఏదోక రకంగా మావోయిస్టులను చర్చలలోకి దించి వారిని నిరాయుధం చేయడం వీటి లక్ష్యం), చిల్డ్రన్ ఇన్ కాన్‌ఫ్లిక్ట్ ఆర్గనైజేషన్స్ (పిల్లల దుర్గతికి మావోయిస్టులే కారణమని ఇవి నిందిస్తాయి), ఉమెన్ ఇన్ కాన్‌ఫ్లిక్ట్ ఆర్గనైజేషన్స్ మొదలైన పరిశోధనా సంస్థలు కూడా ఉన్నాయి. మూడవ వైపు, మావోయిస్టు విప్లవ పోరాటాలను, ప్రజా నిరసనలను నియంత్రించే, ఇంటలిజెన్స్-రికన్నాయిసెన్స్-సర్వైలెన్స్‌కు సంబంధించి అందుబాటులో ఉన్న తాజా టెక్నాలజీ గురించి పోలీసులకు, పారామిలటరీకి, సైన్యానికి సూచనలు అందించే పరిశోధనా సంస్థలను కూడా వారు ఏర్పాటు చేశారు.

భారత ప్రభుత్వం మావోయిస్టు ఉద్యమానికి వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయిల్, యూరప్‌లకు సంబంధించిన కౌంటర్ ఇన్‌సర్జెన్సీ నిపుణుల సలహాలను అనుసరిస్తున్నది. అందువల్ల, ప్రపంచవ్యాప్తంగా కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ఆపరేషన్లను (కశ్మీర్, ఈశాన్య ప్రాంతాలతో సహా) విప్లవ, ప్రజాస్వామిక కార్యకర్తలు నిరంతరం లోతుగా పరిశోధించడం ద్వారా మావోయిస్టు ప్రాంతాల్లో భవిష్యత్తులో ఏం జరగనున్నదనే దానిపై సరైన అవగాహన ఏర్పరచుకోవాలి. సామ్రాజ్యవాద కౌంటర్ ఇన్‌సర్జెన్సీ వ్యూహానికీ, కౌంటర్ గెరిల్లా ఆపరేషన్లకు వ్యతిరేకంగా సరైన కౌంటర్ ఎత్తుగడలన్ని రూపొందించుకొని అమలు చేయాలి. భారతదేశంలో ప్రజాయుద్ధానికి మద్దతుగా ఇప్పటికే దేశ, విదేశాల్లో కొనసాగుతున్న సంఘీభావ ఉద్యమాలను, ప్రజాయుద్ధంపై సామ్రాజ్యవాదులు అమలు చేస్తున్న కౌంటర్ ఇన్‌సర్జెన్సీ చర్యలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనోద్యమాలను బలోపేతం చేసి విస్తరింపజేయాలి. ఈ క్రమంలో పీడిత జాతుల, పీడిత ప్రజలపై అన్ని రంగాల్లో జరుగుతున్న సామ్రాజ్యవాదుల దాడులకు వ్యతిరేకంగా ఆయా దేశాల్లోనూ, ప్రపంచవ్యాప్తంగానూ విశాల ఐక్యసంఘటనలను నిర్మించి విప్లవోద్యమాలను, ప్రజా ఉద్యమాలను అభివృద్ధి చేయాలి.

**దేశ పాలకవర్గాలు అనుసరిస్తున్న దేశద్రోహకర, సామ్రాజ్యవాద అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సమైక్యంగా పోరాడండి!**

**ప్రియమైన కామ్రేడ్స్!**

మొత్తం మీద చూసుకున్నప్పుడు సామ్రాజ్యవాదులు, వారి దళారీ పాలకవర్గాలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకించి వెనుకబడిన దేశాలలో వికృతమైన అభివృద్ధి పంథాను ముందుకు తెస్తున్నారు. ఇందులో భాగంగా సామ్రాజ్యవాద ద్రవ్య సంస్థల ఆర్థిక సహాయంతో లేదా



స్థూల ఉత్పత్తిలో ఇంచుమించు సగానికి సగం అయ్యింది.

అదే సమయంలో పెట్టుబడిదారీ సార్వత్రిక సంక్షోభాన్ని వినియోగించుకొని తూర్పు యూరప్ చైనా, ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియాలు పెట్టుబడిదారీ బంధనాల నుండి విముక్తి చెందాయి. ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని పురోగమింపజేసే సమర్థవంతమైన సాధనంగా పనిచేసే సోషలిస్టు క్యాంపు ఆవిర్భవించింది. కామ్రేడ్ స్టాలిన్ సూచించినట్లుగా అన్ని రంగాలను స్పృశించే ఏకైక ప్రపంచ మార్కెట్టు పతనం కావడమనేది రెండవ ప్రపంచ యుద్ధపు అతి ముఖ్యమైన ఆర్థిక పర్యవసానం.

1950 దశాబ్దం మధ్య నాటికి అన్ని ప్రముఖ సామ్రాజ్యవాద శక్తులూ సామ్రాజ్యవాద క్యాంపుకి ఎదురులేని నాయకుడిగా ముందుకొచ్చిన అమెరికా సామ్రాజ్యవాదం సహాయంతో కొరతల సమస్యను అధిగమించి తమను తాము సుస్థిరపరుచుకోవడంతో పాటు క్రమంగా వ్యాపార రంగంలో అమెరికాతో పోటీపడుతూ ప్రపంచ మార్కెట్లో దాని వాటాని తగ్గిస్తూ వచ్చాయి. 1973లో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడానికి ముందు 1950 దశాబ్దం మధ్య కాలం నాటికి యుద్ధ పూర్వ ఉత్పత్తి స్థాయిల్ని అధిగమించిన వాటి ఆర్థిక వ్యవస్థలు దాదాపు 2 దశాబ్దాల పాటు అత్యంత వేగంగా విస్తరించసాగాయి. పెట్టుబడిదారీ విధానం పాక్షిక స్థిరత్వానికి దారితీసింది.

కానీ అది శాశ్వతంగా నిలబడలేకపోయింది. 1973 నుండి సుదీర్ఘ మాంద్య కాలంలోకి ప్రవేశించడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిరంతరాయంగా విస్తరిస్తోంది అనే భ్రమ పటాపంచలయింది. వియత్నాం, కంపూచియా, లావోస్ ప్రజలూ, ఇండోచైనా ప్రజలూ సాగించిన వీరోచిత జాతి విముక్తి యుద్ధంలో అమెరికా సామ్రాజ్యవాదులు చిత్తుగా ఓడిపోవడం, ప్రపంచ పునర్విభజన కోసం పోటీదారుగా, అగ్రరాజ్యంగా ఆనాడు సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదంగా ఆవిర్భవించిన నేపథ్యంలో ఈ సంక్షోభం రంగం మీదికి వచ్చింది. దీంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పెరుగుదల రేటు మొత్తంగానే మందగించింది. అమెరికా జి.డి.పి. 2003 నాటికి సుమారుగా ఐదింట ఒక వంతుకు పడిపోయింది. అందుకు తగినట్లుగానే 1970 దశాబ్దం మొదట్లోనే డాలర్ ప్రపంచ ప్రతిష్ట దారుణంగా పడిపోయింది. 1984 కల్లా, అమెరికా మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత మొదటిసారిగా నికర పెట్టుబడిని దిగుమతి చేసుకునే దేశంగా మారిపోయింది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు ప్రపంచ రుణదాతగా వ్యవహరించిన తర్వాత అమెరికా 1985లో 110 బిలియన్ డాలర్ల విదేశీ అప్పుతో అతి పెద్ద రుణగ్రహీతగా మారిపోయింది. 1990 దశకం తొలినాళ్లలో సున్నాగా ఉన్న అమెరికా వర్తమాన లోటు 2000 నాటికి 400 బిలియన్ డాలర్లకూ, 2005 తొలినాళ్లకు 750 బిలియన్ డాలర్లకూ చేరుకుంది. మిలిటరీ ఖర్చులూ, రుణాలపై తిరిగి చెల్లింపులు అనే రెండు అంశాలూ ఈ

పెరుగుతున్న బడ్జెట్ లోటుకు అత్యంత ముఖ్యమైన కారణాలయ్యాయి. ఇవి రెండూ కలిపి అమెరికా బడ్జెట్‌లో 50 నుండి 60 శాతానికి చేరుకున్నాయి. ఈ విధంగా అమెరికా సామ్రాజ్యవాదం క్రమంగా బలహీనపడడానికి ప్రధాన కారణం అది యుద్ధ ఆర్థిక వ్యవస్థగా మారడమే.

పెట్టుబడిదారీ విధానంలోని అంతర్గత వైరుధ్యాల్ని, సంక్షోభాన్నీ పరిష్కారం చేయడంలో పెట్టుబడిదారీ సంక్షోభానికి ఆర్థిక శాస్త్రవేత్త కీన్స్ పరిష్కారమూ, సోకాల్డ్ సంక్షేమ రాజ్య అర్థశాస్త్రమూ ఘోరంగా విఫలమయ్యాయి. భారీ రుణాల ద్వారా, లోటు బడ్జెట్ ద్వారా సంక్షోభం నుండి బైటపడడానికి ప్రభుత్వాలు పెద్దయెత్తున కలుగజేసుకున్నప్పటికీ అవి ఎందుకూ కొరగాకుండా పోయాయి. తదనంతర కాలంలో తూర్పు యూరప్ దేశాల, సోవియట్ యూనియన్, చైనాల యొక్క ఆర్థిక వ్యవస్థలు, ప్రపంచ మార్కెట్‌లో పూర్తిగా సమ్మిళితమైన కారణంగా ప్రపంచ పెట్టుబడికి వాటి తలుపులు పూర్తిగా తెరుచుకున్నా గానీ అది ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ సంక్షోభ తీవ్రతను అంతగా తగ్గించలేకపోయింది.

ఇది సంక్షోభ పరిష్కారానికి సామ్రాజ్యవాద పెట్టుబడిని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించే వైపుకూ, అనుత్పాదక, స్పెక్యులేషన్ రంగాల వైపుకు వెళ్లేలా నెట్టింది. నయా ఉదారవాద అర్థికశాస్త్రం లేదా మానిటరిస్టు సిద్ధాంతం 1970 దశకం మధ్యకాలం నుండి అంతర్జాతీయ పెట్టుబడికి ఒక ఊతపదం అయింది. సమాచార ఉపగ్రహ వ్యవస్థ అభివృద్ధిలో, సమాచారాన్ని ప్రసారం చేసే సాంకేతిక పరిజ్ఞానంలో బ్రహ్మాండమైన పురోగతి వల్ల 'స్పెక్యులేటివ్' పెట్టుబడి కొద్ది క్షణాలలోనే దేశాల సరిహద్దులను దాటి ప్రవహించడం సాధ్యమైంది. దీంతో 80 దశకం మధ్యకాలం నుండి ఈ సంక్షోభానికి పరిష్కారంగా సామ్రాజ్యవాదులు ఉదారీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణల్ని (ఎల్.పి.జి.) ముందుకు తేవడం ద్వారా ప్రపంచ ప్రజల మీద నూతన దాడి కొనసాగింది.

అమెరికాలో 2008లో గృహరుణాల గాలిబుడగ పగిలి ప్రారంభమైన తీవ్ర ద్రవ్య, ఆర్థిక సంక్షోభం మరింత వినాశకరంగా మారింది. అతివేగంగా యూరప్, జపాన్‌లను చుట్టుముట్టి ఎడతెరిపి లేకుండా ఇప్పటికీ కొనసాగుతున్నది. ఇది యావత్తు అర్ధ వలస, అర్ధ భూస్వామ్య దేశాల ఆర్థిక వ్యవస్థలపై కూడా వ్యతిరేక ప్రభావం వేసింది. జి-20 దేశాలు ముఖ్యంగా అమెరికా పెద్దెత్తున చేపట్టిన ఉద్దీపన పథకాలు అమలు చేశాయి. ప్రజాసంక్షేమ పథకాలపై కోతలు విధించాయి లేదా వాటిని రద్దు చేసి ప్రజల మూపులపై సంక్షోభ భారాన్ని మోపాయి. కార్మికుల శ్రమశక్తిని మరింతగా దోపిడీ చేసేందుకు శ్రమ తీవ్రతను పెంచాయి. లక్షలాది కార్మికులను తొలగించాయి. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ఇది తిరిగి సంక్షోభం తీవ్రతరం కావడానికి దారితీసింది. ఫలితంగా అమెరికా, యూరప్, జపాన్ మొదలైన దేశాలు



చేయడంలో ప్రభుత్వాలకు సలహాలిస్తున్నాయి.

మరో విషయం ఏమిటంటే, భారత పాలకవర్గాలు మావోయిస్టు ఉద్యమంపై 24 గంటలూ, 365 రోజులూ గద్ద కన్ను వేసి ఉంచేందుకై డజన్ల కొలదీ పరిశోధనా సంస్థలను ఏర్పరచాయి. విదేశీ పరిశోధనా సంస్థలకు సామ్రాజ్యవాదులు నిధులు అందిస్తున్నారు. భారతదేశంలో తిరుగుబాట్లను అధ్యయనం చేయమని వాటిని ఆదేశించారు. భారతదేశంలో కూడా మావోయిస్టు ఉద్యమాన్ని అధ్యయనం చేసే అనేక పరిశోధనా/సలహా సంస్థలు-టీములు ఉన్నాయి. ఐడిఎస్ఏ, సిఎల్ఏడబ్ల్యుఎస్, ఐపిసిఎస్, ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ వంటి కొన్ని ముఖ్యమైన సంస్థలను ప్రభుత్వం నడుపుతున్నది. వీటితో పాటు ఎస్ఏటిపి, ఎస్ఎస్‌పిసి (సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ పీస్ అండ్ కాన్‌ఫ్లిక్ట్), ఇంకా ఇటువంటివి ఉన్నాయి. వివేకానంద (ఇంటలిజెన్స్) ఫౌండేషన్ (అజిత్ దోబల్), ఇండియా ఫౌండేషన్ (అతని కొడుకు ఆధిపత్యంలో ఉంది), అంబానీ-నిధులతో నడిచే అబ్జర్వర్ రీసర్చ్ ఫౌండేషన్, ఎఫ్ఐఎన్ఎస్, ఇంకా ఇటువంటివి అనేకం ఉన్నాయి. ఇవి మావోయిస్టు ఉద్యమాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేసి, యుద్ధతంత్రం, పాలసీల విషయంలో చేపట్టాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నాయి.

ప్రభుత్వ పోలీసు, పారామిలటరీ, మిలటరీ సంస్థలతో పాటు ఈ భారత, విదేశీ భద్రతా సంబంధిత పరిశోధనా, విధాన సంస్థలు (లేదా మేధోబృందాలు), భారతదేశంలో, విదేశాల్లో అనేక విశ్వవిద్యాలయాలు కూడా నక్సల్/మావోయిస్టు అంశంపై చాలా వైవిధ్యపూరితమైన కోణాల నుంచి చాలా ఆసక్తితో పరిశోధన చేస్తున్నాయి.

కేంద్ర, రాష్ట్ర పోలీసు, ఇంటలిజెన్స్, పారామిలటరీ బలగాలు మావోయిస్టు గెరిల్లాలు/నాయకుల కదలికలపై 24 గంటలూ నిఘా పెడుతున్నాయి. అదే సమయంలో ఈ పరిశోధనా సంస్థలు 24 గంటలు భావజాలపరమైన/వ్యూహాత్మక నిఘాను పెడుతున్నాయి. తమ పరిశోధనపై ఆధారపడి కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ఆపరేషన్లకు, సిద్ధాంతానికి, వ్యూహం-ఎత్తుగడలకు సంబంధించిన విధానాలలో సవరణలు, మార్పుల గురించి ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాయి. రెండవది, సామ్రాజ్యవాదులు పోలీసులు, సైన్యం లేదా పారామిలటరీ ద్వారా లభించే రిపోర్టులకు పరిమితం కాకుండా కింది స్థాయిలో వాస్తవాలను అర్థం చేసుకోవడానికి వారు తమ స్వంత స్వతంత్ర పరిశోధనా సంస్థలను వారు ఏర్పాటు చేశారు.

ఈ భారత, విదేశీ పరిశోధనా సంస్థలు మావోయిస్టులు నిర్వహించే ప్రతి ఒక్క చర్యను, సంఘటనను, దాడినీ, అది ఎంత చిన్నదైనప్పటికీ, భారతదేశంలో ఎక్కడ జరిగినప్పటికీ రికార్డు చేస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా విప్లవాలను నిర్మూలించేందుకై వారు సృష్టించిన వివిధ రకాల అనేక సంస్థలను చూస్తే వారి కేంద్రీకరణ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుంది. ఒక వైపు, కౌంటర్

మిలిటెంట్‌గా కొనసాగినప్పటికీ సరైన లక్ష్యం, నాయకత్వం లేకపోవడం వల్ల మధ్యంతరంగా నిలిచిపోగా కొన్ని ఉద్యమాలు వివిధ రూపాల్లో కొనసాగుతున్నాయి. అయితే ఈ ఆందోళనలన్నీ భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక డిమాండ్లను ఏదోక రకంగా ముందుకు తెచ్చాయి. ప్రస్తుతం సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభం తీవ్ర స్థాయిలో కొనసాగుతున్న నేపథ్యంలో అన్ని పీడిత వర్గాల, సెక్షన్ల, జాతుల పోరాటాలు వివిధ రూపాల్లో దేశవ్యాప్తంగా వివిధ స్థాయిల్లో కొనసాగుతున్నాయి. ఈ పోరాటాలను సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాలుగా అభివృద్ధి చేయడంపై కార్మికవర్గ పార్టీ మరింతగా కేంద్రీకరించాల్సి ఉన్నది.

మావోయిస్టు పార్టీల విషయానికి వస్తే, భారత పాలకవర్గాలు, పెట్టుబడిదారీ దేశాలు మావోయిస్టుల సమస్య నుండి వీలైనంత త్వరగా బయటపడాలని అత్యంత తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రత్యేకించి, భారత పాలకవర్గాలు మావోయిస్టు పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న ఉద్యమాన్ని పూర్తిగా అణచివేయాలనే లక్ష్యంతో రెట్టింపు దృష్టి సారిస్తున్నాయి. దీనికి ఒక ముఖ్యమైన కారణం, భారత ప్రభుత్వం హిందూ మహా సముద్రంలో గానీ, మరెక్కడైనా గానీ విస్తరణవాద కాంక్షతో తన ప్రభావాన్ని పెంచుకునేందుకు బాహ్య (విదేశీ) ఆపరేషన్ల కోసం కశ్మీర్, మావోయిస్టు ఉద్యమం కారణంగా పారామిలటరీని, సైన్యాన్ని అనుకున్న విధంగా మోహరించలేక పోతున్నది. ఆ విధంగా అది చేయగలిగితే తన విస్తరణవాదకాంక్ష నెరవేర్చుకుంటూ సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు తోడ్పడడానికి మార్కెట్ల విస్తరణ వంటి అనేక ప్రయోజనాలు చేకూరతాయి. అదే సమయంలో, చైనా సోషల్ సామ్రాజ్యవాదం తన ప్రభావ పరిధిని వేగంగా విస్తరించుకోవడం భారతదేశాన్ని ఆందోళనకు గురిచేస్తున్నది. చైనాను అదుపు చేయాలన్నా భారత ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదుల తోడ్పాటుతో నిశ్చయాత్మకంగా తన సాయుధ బలగాలను బాహ్య ఆపరేషన్ల కోసం మోహరించాల్సి ఉంటుంది. అయితే కశ్మీర్ పోరాటం, ఈశాన్య జాతుల పోరాటాలు, మావోయిస్టు ఉద్యమం సజీవంగా ఉన్నంత వరకూ, దెబ్బలు తీస్తున్నంత వరకూ భారత ప్రభుత్వం తన విస్తరణవాద లక్ష్యాల కోసం విదేశాల్లో తాను ఆశించినంతగా సైన్యాన్ని మోహరించడం కష్టం.

అయితే ఈ తిరుగుబాట్లను, విప్లవాలను అణచడంలో సామ్రాజ్యవాదానికి ఎంతో అనుభవం ఉంది. ప్రత్యేకించి కమ్యూనిస్టు విప్లవాల పట్ల అది ఎటువంటి దయాదాక్షిణ్యాలు చూపదు. సామ్రాజ్యవాద దేశాలు మావోయిస్టు ఉద్యమాలపై వివిధ కోణాల నుంచి నిరంతరం పరిశోధన చేస్తున్నాయి. అవి ప్రభుత్వాలతో, సైన్యాలతో, మేధోబృందాలతో, విశ్వవిద్యాలయాలతో, ఎన్‌జిఓలతో, మిలటరీ, పోలీసు, పారామిలటరీ విభాగాలతో కూడిన విశాల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. వాటితో విషయ పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నాయి. అవి పరస్పరం శిక్షణ పొందుతున్నాయి. వాటితో కలిసి జాయింట్ సెమినార్లు, పరిశోధన, వర్క్‌షాపులు నిర్వహిస్తున్నాయి. అవి మావోయిస్టులతో వ్యవహరించే విషయంలో పాలసీలను తయారు



మళ్లీ మళ్లీ సంక్షోభంలో కూరుకొని పోతున్నాయి. ఈ సంక్షోభం వల్ల ప్రపంచంలో ఈ కింది మౌలిక వైరుధ్యాలు నానాటికీ తీవ్రతరం అవుతున్నాయి:

ఎ) సామ్రాజ్యవాదానికీ, పీడిత జాతులకూ, ప్రజలకూ మధ్య వైరుధ్యం;

బి) పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దేశాల్లో బూర్జువా వర్గానికీ కార్మిక వర్గానికీ మధ్య వైరుధ్యం;

సి) సామ్రాజ్యవాద దేశాల మధ్యా, గుత్తాధిపత్య పెట్టుబడిదారీ బృందాల మధ్య వైరుధ్యం.

ఈ వైరుధ్యాల్లో, సామ్రాజ్యవాదానికీ, పీడిత జాతులూ, ప్రజలకూ మధ్య వైరుధ్యం ప్రధాన వైరుధ్యం. ప్రస్తుతం ఆ వైరుధ్యం ఇతర వైరుధ్యాల్ని ప్రభావితం చేస్తుంది. ఇతర వైరుధ్యాలపై నిర్ణయాత్మక ప్రభావం చూపుతుంది.

పెట్టుబడిదారీ విధాన సార్వత్రిక సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ప్రపంచ రాజకీయాల్లో జరుగుతున్న గొప్ప మార్పులను ప్రత్యేకించి అగ్రరాజ్యంగా సోవియట్ యూనియన్ కుప్పకూలడం, దాని రాజకీయ పతనం, అమెరికన్ సామ్రాజ్యవాదం బలహీనపడడం, నూతనంగా చైనా సోషల్ సామ్రాజ్యవాద శక్తిగా ఆవిర్భవించడం, సామ్రాజ్యవాదుల మధ్య అంతర్గత కుమ్మక్కు, పోటీ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఫాసిస్టు దాడి, ప్రపంచ మార్కెట్‌పై, వనరులపై తమదైన ప్రత్యేక అజమాయిషీ కోసం అమెరికా నేతృత్వంలో జరుగుతున్న సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధాలు, ప్రపంచ యుద్ధ ప్రమాదం, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న విప్లవ పోరాటాలకు రోజురోజుకూ పెరుగుతున్న అనుకూల స్థితి – వీటిని మనం అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

### ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా : ప్రపంచ విప్లవ తుఫాను కేంద్రాలు

సామ్రాజ్యవాదం అత్యంత తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిన ప్రతీసారీ అది సంక్షోభానికి పరిష్కారంగా తన ఈ సంక్షోభ భారాన్ని ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని వెనుకబడిన దేశాలపై మోపి తన దోపిడీ విధానాలను వీటిపై రుద్దుతూ వచ్చింది. 80 దశకం మధ్యకాలం నుండి అది ముందుకు తెచ్చిన ఎల్‌పిజి విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ, ఉదారీకరణ, ప్రభుత్వ ఖర్చుల్లో భారీ కోతలు, సబ్సిడీల ఎత్తివేత, రుణాల నిలిపివేత, కరెన్సీ విలువ తగ్గింపు, రుణాలకు షేర్ల బదిలీ, అడ్డు లేకుండా సామ్రాజ్యవాద సరుకుల, సర్వీసుల, పెట్టుబడుల స్వేచ్ఛాయుత ప్రవాహం, ఎగుమతి వైపే దృష్టి పెట్టే వ్యూహం – ఇంకా ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాల ద్వారా దేశీయ పరిశ్రమల్ని పథకం ప్రకారం నిర్మూలిస్తూ, ఉన్న పరిశ్రమల్ని కేవలం ప్రపంచ స్థాయి పరిశ్రమల భాగాల స్థాయికి దిగజారుస్తూ సాగిన ప్రపంచీకరణ ఈ దేశాల్లో కనివినీ ఎరుగని ఆర్థిక, సామాజిక, రాజకీయ సంక్షోభాన్ని సృష్టించింది. దీనితో

లక్షలాది మంది కార్మికులు నిరుద్యోగులుగా మారారు. చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. సామ్రాజ్యవాదులు ఈ దేశాలకు ఆధునిక టెక్నాలజీ అందకుండా చేయడంతో పాటు ఆయా దేశాల ప్రజల శ్రమశక్తిని, ముడిపదార్థాలను కొల్లగొడుతూ ఆయా దేశాల్లో చౌకగా తయారయ్యే పారిశ్రామిక ఉత్పత్తులను తక్కువ ధరలకు దిగుమతి చేసుకుంటూ ఈ దేశాలను తీవ్రంగా దోపిడీ చేశాయి. మరోవైపు సామ్రాజ్యవాద దేశాలు కాపిటల్ గూడ్స్, ఆయుధాలు, విలాస సరుకులు తయారుచేసి ఈ దేశాలకు అమ్మి విపరీత లాభాలు పోగు చేసుకున్నాయి. వెనుకబడిన దేశాలను సబ్సిడీలలో కోతలు విధించాలని వత్తిడి చేస్తూ, తమ సరుకులకు భారీ సబ్సిడీలు కల్పిస్తున్నాయి. ఫలితంగా పరిశ్రమల్లో, సర్వీసు రంగంలో, వ్యాపారంలో సామ్రాజ్యవాద మదుపుల ద్వారా, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, రాయల్టీలు, గుత్తాధిపత్య ధరలు, మేధోవలస, ఇంకా అనేక ఇతర మార్గాల ద్వారా ఈ దేశాల నుండి సామ్రాజ్యవాద దేశాలకు అపారమైన సంపద తరలిపోయింది.

ఈ సంక్షోభం వల్ల ఆసియా పులులుగా పిలువబడిన ఇండోనీషియా, మలేసియా, థాయ్‌లాండ్ సింగపూర్, అంతకు మునుపు మెక్సికో, అర్జెంటీనా, ఇతర లాటిన్ అమెరికా దేశాల స్టాక్ మార్కెట్లు కూడా కుప్పకూలిపోయి ఈ ఆర్థిక వ్యవస్థలు పెద్ద కుదుపుకు గురయి పోయాయి. నేడు ప్రపంచంలోని ప్రతి ఆర్థిక వ్యవస్థకూ కృత్రిమమైన రుణ ఆధారిత పెరుగుదల అనేది ఒక లక్షణంగా ఉంది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం ఈ ఆర్థిక వ్యవస్థల శాశ్వత లక్షణాలుగా మారిపోయాయి. పీడిత దేశాల్లో దారిద్ర్యం, పోషకాహార లేమి మాత్రమే నిజ వృద్ధి గల రంగాలైనాయి. సామ్రాజ్యవాదం ఆహార ధాన్యాల్లో స్వయం సమృద్ధి కలిగి ఉన్న చాలా దేశాల్ని కేవలం తమ మనుగడ సాగించడం కోసమే దిగుమతులపై సంపూర్ణంగా ఆధారపడే శాశ్వత కరువు పీడిత ప్రాంతాలుగా మార్చేసింది.

ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మంది అత్యంత పేదరికంలో, సుదీర్ఘకాలంగా పోషకాహార లోపంతో జీవిస్తున్నారు. సంవత్సరానికి ఒక కోటి 70 లక్షల మంది పేదరికంతో మరణిస్తున్నారు, ఇందులో సగం మంది పిల్లలు. అత్యంత పేదరికంలో బతుకుతున్న ప్రపంచ ప్రజలలో 75% పేద రైతాంగమే. ఏడున్నర లక్షల మందికి (750 మిలియన్ల ప్రజలు) పరిశుభ్రమైన నీరు అందుబాటులో లేదు. ఇరవైశాతం మందికి విద్యుత్తు అందుబాటులో లేదు. వందల, లక్షల మంది (వందల మిలియన్ల) ప్రజలు సామ్రాజ్యవాద యుద్ధాలతో, బలవంతపు విస్థాపనతో, అంటు రోగాలతో, ఆకలితో, క్రూరమైన నిరుద్యోగంతో విలవిలలాడుతున్నారు. పదింట ఏడు మంది ఆఫ్రికన్లు నేడు పోషకాహార లేమితో బాధపడుతున్నారు. బ్రెజిల్, ఇండోనీషియా, మెక్సికోలో మూడో వంతు కంటే ఎక్కువ జనాభాకు పోషకాహార లేమి వ్యాపించింది. చమురు వనరులు పుష్కలంగా ఉన్న వెనిజులాలో 80 శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తోంది.



దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గానికి, బడా భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని, సాయుధ పోరాటాన్ని నడిపే మావోయిస్టులను 'సమాధాన్' వ్యూహంతో అణచివేయడం ద్వారా, కశ్మీర్, ఈశాన్య జాతుల విముక్తి పోరాటాలను అణచివేయడం (తమ భాషలో టెర్రరిస్టు నిర్మూలన) ద్వారా 'హిందూ రాజ్యాన్ని' స్థాపించడం, దేశంలో ఫాసిస్టు పాలన కొనసాగించడమే. అందువల్లనే ఈ ముఠా దేశంలోని పేదరికం, నిరక్షరాస్యత, రోగాలు, ఆకలి చావులు, రైతాంగ ఆత్మహత్యలు తదితర సామాజికార్థిక సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు బ్రాహ్మణవాద హిందూ మతోన్మాదాన్ని, కశ్మీర్ సమస్యలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా, సరిహద్దు సమస్యలో చైనాకు వ్యతిరేకంగా యుద్ధోన్మాదాన్ని, జాతీయోన్మాదాన్ని రెచ్చగొడుతున్నది. వాటికి బలికాకుండా విప్లవ, ప్రజాస్వామిక శక్తులు ప్రజలను రాజకీయంగా చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉంది. పెరుగుతున్న హిందూ ఫాసిజం ముప్పుకు వ్యతిరేకంగా విశాల ప్రాతిపదికన ప్రజలను సమీకరించి బలమైన, మిలిటెంట్ ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది.

మొత్తం మీద భారత పాలకవర్గాలు ఏమి ఆశిస్తున్నప్పటికీ వారు అనుసరిస్తున్న సామ్రాజ్యవాద నిర్దేశిత విధానాలు దేశంలో సామాజిక, ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తూ వస్తున్నాయి. ఈ సంక్షోభం భారత ప్రజల జీవితాలను, ప్రత్యేకించి రైతాంగం, కార్మికవర్గం, పట్టణ పేద ప్రజానీకం, విద్యార్థి, యువజనుల, మహిళల, దళితుల, ఆదివాసీల, మతమైనారిటీల, పీడిత జాతుల ప్రజల జీవితాలను నానాటికి మరింత దుర్భరమవుతోన్న పరిస్థితులలోకి నెడుతోంది. దాని ఫలితంగా వారి పోరాటాలు, ఘర్షణలు సామాజిక, ఆర్థిక రంగాలలో స్పష్టంగా సునిశితమవుతూ వస్తున్నాయి.

ఈ క్రమంలో కశ్మీరు, ఈశాన్య జాతుల విముక్తి పోరాటాలు 1950ల నుండే సుదీర్ఘకాలంగా కొనసాగుతూ భారత పాలకవర్గాలకు పక్కలో బల్లెంగా నిలిచాయి. వీటితో పాటు ఒక స్పష్టమైన విప్లవ సిద్ధాతం, రాజకీయ-సైనిక పంథాతో కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో జరిగిన నక్సల్బరీ రైతాంగ సాయుధ తిరుగుబాటు, తదనంతరం మునుపటి సిపిఐ (ఎం-ఎల్) నాయకత్వంలో శ్రీకాకుళం, గోపీవల్లభపూర్, బీర్భూం, లఖింపూర్-ఖేరి ... మొదలైన చోట్ల, మునుపటి ఎంసిసి నాయకత్వంలో సోనార్‌పూర్, కాంక్సా-బుద్‌బుద్ మొదలైన చోట్ల ఈ వెల్లువ దేశవ్యాప్తంగా విస్తరించింది. వివిధ విప్లవ స్రవంతులు నక్సల్బరీ పంథాను ఎత్తిపడుతూ సిపిఐ (మావోయిస్టు)గా ఐక్యం కావడంతో, ప్రస్తుతం దాని నాయకత్వంలో దేశంలో బలమైన భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గ పోరాటం దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో పురోగమిస్తున్నది. ఇంకా దేశంలో పలు చోట్ల వివిధ కార్మిక, రైతు ఆందోళనలు, దళితుల ఆందోళనలు, ఆదివాసుల ఆందోళనలు, మైనారిటీల ఆందోళనలు, పౌరహక్కుల ఆందోళనలు, మహిళా ఉద్యమాలు, పర్యావరణ ఉద్యమాలు కొనసాగుతున్నాయి. ఇందులో కొన్ని ఆందోళనలు

డిమాండ్‌తో పోరాటం నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటికీ ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలు నెరవేరలేదు. ఈ జాతుల, ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమాలను తమ సైనిక శక్తి ఇనుప పాదాల కింద దారుణంగా అణచివేయడానికి లక్షలాది సైనిక, అర్ధసైనిక బలగాలను మోహరించారు. కాశ్మీర్‌లో గత 25 ఏళ్లలో ఒక లక్ష మంది ప్రజానీకం హతమార్చబడ్డారు. భారత సైన్యం, భూటాన్ సైన్యంతో కుమ్మక్కై నిర్వహించిన సైనిక దాడులలో ఉల్ఫా, కె.ఎల్.ఓ., బోడో మొదలైన సంస్థలకు చెందిన వందలాది మద్దతుదారులను కేడర్లను చంపింది. ఈ పోరాటాలన్నీ సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో భాగమే.

దేశంలో అధికారాన్ని హస్తగతం చేసుకున్న హిందూ ఫాసిస్టు మోడీ–అమిత్‌షా–మోహన్ భాగవత్ ముఠా ఆధ్వర్యంలో నానాటికీ హిందూ ఫాసిజం ముప్పు పెరుగుతున్నది. ప్రజల హక్కులను, ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు ఇప్పటికే అనేక క్రూరమైన ఫాసిస్టు చట్టాలు ఉన్నాయి. అనేక విప్లవ, జాతివిముక్తి, ప్రజాస్వామిక సంస్థలను పాలకవర్గాలు నిషేధించాయి. వీటితో పాటు హిందూ ఫాసిస్టులు కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలలో పాగా వేసి 'నూతన భారత నిర్మాణం' పేరుతో 2022 కల్లా దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చే లక్ష్యంతో హిందూ మతదురహంకారాన్ని రెచ్చగొడుతుండడంతో, ఈ ఫాసిస్టు శక్తులు చెప్పిందే శాసనంగా అమలు చేసే పరిస్థితి ఏర్పడుతోంది. కశ్మీరుకు నామమాత్రపు స్వయంప్రతిపత్తిని కల్పించే 370, 35ఏ ఆర్టికల్స్‌ను సైతం రద్దు చేసేందుకు, సుదీర్ఘకాలం నుంచి భారతదేశంలో ఉంటున్న రోహింగ్యా ముస్లిములను తరిమివేసేందుకు, అయోధ్యలో రామాలయాన్ని నిర్మించేందుకు – ఒక్క మాటలో దేశంలో బ్రాహ్మణవాద హిందూ శాసనాన్ని విధించేందుకు కుట్రలు జరుగుతున్నాయి.

'నూతన భారత నిర్మాణానికి' ప్రకటిత లక్ష్యాలుగా పరిశుభ్రమైన, పేదరికం లేని, అభివృద్ధి చెందిన, అవినీతిరహిత, టెర్రరిస్టురహిత, కులతత్వం, మతతత్వం (ఫండమెంటలిజం), వేర్పాటువాదం లేని భారతాన్ని నిర్మించడమని మోడీ–అమిత్‌షా–మోహన్ భాగవత్ ముఠా చెప్పినప్పటికీ ఇది సామాన్య ప్రజానీకాన్ని మభ్య పెట్టేది మాత్రమే. ఈ ప్రకటిత ఎజెండా వెనుక దాగివున్న నిజమైన లక్ష్యం – దేశాన్ని సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, బడా భూస్వామ్య వర్గాల ప్రయోజనాలకు ఎలాంటి ఆటంకాలు లేని భారతదేశాన్ని నిర్మించడమే, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, బడా భూస్వామ్య వర్గాల అధికారాన్ని సుస్థిరం చేసుకోవడమే. ఒక వైపు దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి దక్షిణాసియాలో నమ్మిన బంటుగా నిలుపుతూ చైనాను ఎదుర్కోవడం ద్వారా, మరోవైపు దేశంలో అగ్రకులాల ఆధిపత్యాన్ని సుస్థిరం చేయడం కోసం పీడిత కులాలను ప్రత్యేకించి దళితులను అణగదొక్కడం (తమ భాషలో కులతత్వరహిత) ద్వారా, మత మైనారిటీలను అణచివేయడం (తమ భాషలో మతతత్వరహిత) ద్వారా, బ్రాహ్మవాద హిందూ ఫాసిజాన్ని బలోపేతం చేయడం ద్వారా; సామ్రాజ్యవాదానికి,



పెరూలో శ్రామికశక్తిలో కేవలం 25 శాతం మందికి మాత్రమే పని దొరుకుతోంది, 83 శాతం జనాభాకు కడుపు నిండా తినడానికి తిండి లేదు. కేవలం ఒక రోజు భోజనం కోసం తమ శ్రమశక్తిని అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న కోట్లాది బీద ప్రజలకు ఉపాధి కల్పించలేనీ – ఉత్పాదక శక్తులను ధ్వంసం చేసే – ఒక వైపు కనీస జీవితావసరాలు తీరక విశాల మెజారిటీ ప్రజానీకం నాశనం అయిపోతుంటే, మరోవైపు దాని బ్రహ్మాండమైన ఉత్పాదక యంత్రాల్ని పనిలేకుండా ఖాళీగా ఉంచే – పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క క్రూర దోపిడీ, అణచివేత, అమానుష, అన్యాయ స్వభావాన్నే అది బహిర్గతపర్చింది.

సమాచార సాంకేతిక పరిజ్ఞానం మీద తమకు గల సంపూర్ణ గుత్తాధిపత్యం ద్వారా సామ్రాజ్యవాదులు ఇంతకు ముందెన్నడూ కనివినీ ఎరుగని స్థాయిలో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో సాంస్కృతిక దాడిని దూకుడుగా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులు సమర్పించే కార్యక్రమాలనూ, ప్రచారాన్నీ, సాంస్కృతినీ వ్యాపింపజేసే మొత్తం ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ఇంటర్‌నెట్, అన్ని రకాల సమాచార వనరులు దాదాపుగా వేళ్ల మీదా లెక్కించగల సామ్రాజ్యవాద కంపెనీలే తమ గుప్పెటలో ఉంచుకున్నాయి. ప్రపంచీకరణ దాడితో స్థానిక ప్రజలను పరవస్తు వ్యామోహంలో ముంచెత్తి, స్థానిక సంస్కృతుల్ని, దీనితో పాటు దేశీయ ఆర్థిక వ్యవస్థలను నాశనం చేస్తున్నారు.

తన ఆర్థిక సంక్షోభపు భారాన్ని పీడిత జాతుల మీదకు నెట్టడం ద్వారా సామ్రాజ్యవాదం ఆ దేశాల్లో సామాజిక, రాజకీయ, సాంస్కృతిక సంక్షోభాల్నే కాక పర్యావరణ సంక్షోభాన్ని కూడా సృష్టించింది. ఈ బహుళజాతి సంస్థల సంకుచితమైన స్వల్పకాల లాభాలాలస మూలంగా వెనుకబడిన దేశాల్లోని అత్యధిక ప్రాంతాల్లో నేల, నీరు, వాతావరణం, అడవులు కలుషితమైపోయాయి. దక్షిణ కొరియాలో ఆమ్ల వర్షాలు కురిశాయి. విషవాయువు వెలువడడం వల్ల భోపాల్ మారణకాండలు వంటివి జరిగాయి. పీడిత దేశాల సముద్రాలు, నదులు, అడవుల్లో సామ్రాజ్యవాద దేశాలు పెద్దెత్తున హానికరమైన పారిశ్రామిక వ్యర్థ పదార్థాల్ని పారవేయడం (డంపింగ్) వల్ల పెద్దెత్తున మొక్కలు, జంతువులు, జలచరాలు నాశనమై పోయాయి.

సామ్రాజ్యవాద ఏజెన్సీల చురుకైన మద్దతు, ఆర్థిక సహాయాలతో ఎన్.జి.ఓ.లు (ప్రభుత్వేతర సంస్థలు) పీడిత దేశాల్లో తమ యంత్రాంగాన్ని పెంచుకుంటున్నాయి. ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే సంక్షేమ పథకాలపై ఖర్చును తగ్గిస్తూ ఎన్.జి.ఓ.లకు ఆ బాధ్యతను అప్పజెప్తున్నాయి. ఈ ఎన్.జి.ఓ.లు ప్రజల్లో భ్రమల్ని కల్పించి తప్పుదోవ పట్టిస్తూ సామ్రాజ్యవాదానికి సహాయపడుతున్నాయి. అయితే సామ్రాజ్యవాదులు వెనుకబడిన దేశాలపై సాగించే విచక్షణారహిత దోపిడీ, లూటీలకు వ్యతిరేకంగా పెద్దెత్తున ప్రజా ఉద్యమాలూ, జాతి విముక్తి పోరాటాలూ, కార్మికవర్గ నాయకత్వంలోని విప్లవోద్యమాలూ చెలరేగుతూనే ఉన్నాయి.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు ప్రపంచ సోషలిస్టు విప్లవ తుఫాను కేంద్రాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఇది నానాటికీ సామ్రాజ్యవాదానికి పీడిత జాతులకూ, ప్రజలకూ మధ్య వైరుధ్యాన్ని పదునెక్కిస్తున్నది.

ప్రపంచ వ్యాప్తంగా విప్లవానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్న నేపథ్యంలో కొన్ని అనుకూల పరిణామాలు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు, సోషలిస్టు శిబిరం, సోషలిస్టు చైనా దిగజారిపోయిన తరువాత 'మార్క్సిజం-లెనినిజం- మావోయిజానికి కాలం చెల్లిపోయింది, ప్రస్తుత సమస్యను పరిష్కరించడానికి అది చెల్లదు' అనీ, 'సోషలిజం కంటే పెట్టుబడిదారీ విధానం మెరుగు' అనీ చేసిన మొదలయిన ప్రచారాలు ఇప్పుడు మరింతగా బహిర్గతం అవుతున్నాయి. వాటి స్థానంలో 'పెట్టుబడిదారీ విధానం నశించాలి', 'మార్క్సిజం చదవండి, కాపిటల్ (కాపిటల్ మార్క్స్ ప్రముఖ రచన) చదవండి' లాంటి నినాదాలు ఐరోపా, అమెరికాలలో మరింతగా ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి. ఈ దేశాలలో 'కాపిటల్', ఇతర మార్క్సిస్టు లెనినిస్టు పుస్తకాలూ వేలాది ప్రతులు అమ్ముడుపోతున్నాయి. భారత్, ఫిలిప్పైన్స్, టర్కీ, బ్రెజిల్, పెరూలలో మార్క్సిజం-లెనినిజం-మావోయిజం (ఎంఎల్ఎం) పునాదిగా ప్రజాయుద్ధాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజాయుద్ధం పురోగమిస్తోంది. భారతదేశంలో ప్రభుత్వ కిరాయి సాయుధ బలగాలు క్రూరమైన అత్యాచారాలు, పాశవిక ఆపరేషన్ గ్రీన్‌హంట్ క్యాంపెయిన్‌ను కొనసాగిస్తూ, ప్రజలపై అన్యాయమైన యుద్ధాన్ని కొనసాగిస్తున్నప్పటికీ మన పార్టీ, భా.క.పా.(మావోయిస్టు) నేతృత్వంలో ప్రజాయుద్ధం ఎగుడు-దిగుడు మార్గంలో పురోగమిస్తున్నది. అలాగే కొన్ని దేశాలలో రివిజనిస్టుల నుంచి విడివడి నిజమైన కమ్యూనిస్టు శక్తులు మార్క్సిజం- లెనినిజం-మావోయిజం పునాదిగా నూతన కమ్యూనిస్టు పార్టీలు ఏర్పరచుకుంటున్నాయి. అనేక దేశాలలో నూతనంగా మావోయిస్టు పార్టీలు, సంస్థలు ఏర్పడడం, కొన్ని మావోయిస్టు పార్టీలు బలహీనపడిన స్థితి నుంచి తిరిగి పుంజుకుంటూ వాటిలో కొన్ని ప్రజాయుద్ధాలకు, సోషలిస్టు విప్లవాలకు సన్నాహాలు చేస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో మావోయిస్టు పార్టీల మధ్య ఒక బలమైన వేదిక - ఇంటర్నేషనల్ - తరహా నిర్మాణం అవసరం గురించి చర్చ తీవ్రతరం కావడం - ఇవన్నీ ప్రపంచ కార్మికవర్గ సోషలిస్టు విప్లవానికి తోడ్పడే, దాన్ని పురోగమింపజేసే అంశాలే.

సుదీర్ఘకాలంగా పాలస్తీనా ప్రజలు తమ భూభాగం కోసం, తమ జాతి విముక్తి కోసం ఇజ్రాయిల్ విస్తరణవాద దాడులకు వ్యతిరేకంగా దృఢంగా పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఒక వంక పాలస్తినా ప్రజలు పెద్దయెత్తున సమీకృతులై పోరాడుతుండగా మరోవంక గెరిల్లా యోధులు, మిలిటెంట్లు ఇజ్రాయెల్ దురాక్రమణదారులపై రాకెట్లు బాంబులతో దాడులు చేస్తున్నారు. ఇటీవల పాలస్తీనా పోరాటకారుల్లో రెండు ముఖ్యమైన రాజకీయ గ్రూపులు తమ విభేదాలను



సమస్యలు ఉన్నప్పటికీ, సాంఘికంగా వెనుకబడని కొన్ని కులాల ప్రజలు - వ్యవసాయ రంగంలో వచ్చిన సంక్షోభం వల్ల రాజస్థాన్‌లో గుజ్జర్లు, ఆంధ్రప్రదేశ్‌లో కాపులు, గుజరాత్‌లో పాటిదార్లు, హర్యానాలో జాట్లు, మహారాష్ట్రలో మరాఠాలు రిజర్వేషన్లు కావాలని చేస్తున్న ఆందోళనలు సరైనవి కాదని చెప్పాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు, వ్యవసాయ సంక్షోభానికి వ్యతిరేకంగా ఉద్యమించేలా వారిని సంఘటితం చేయాలి. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే, పీడిత ప్రజలు వ్యవస్థ మార్పు కోసం సామాజిక విప్లవాల వైపు వెళ్లకుండా పక్కదారి పట్టించేందుకూ, సామాజికంగా వెనుకబడిన కులాలలో పెట్టీబూర్జువా వర్గాన్ని స్థిరపరచడానికీ, చిన్నదే అయినా అందులో పలుకుబడి కలిగిన ఒక ఉన్నత వర్గాన్ని సృష్టించి తమలో కలుపుకునేందుకూ రిజర్వేషన్లను పాలకవర్గాలు ఉపయోగించుకున్నాయి. అందువల్ల దళిత తదితర పీడిత కులాల, పీడిత వర్గాల ప్రజలు రిజర్వేషన్లకు గల పరిమితి గురించీ, సామాజిక వెనుకబాటుతనానికీ, కులపీడనకూ, వర్గ పీడనకూ గల మూల కారణాలను గురించీ ఆలోచించి ఈ దుస్థితి నుంచి శాశ్వతంగా బయటపడడానికి తక్షణ, దీర్ఘకాలిక కార్యక్రమం, సరైన పంథాను చేపట్టాలి. వారు భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో భాగం కావడం ద్వారానే తమ లక్ష్యం వైపుగా పురోగమించగలుగుతారు.

జాతుల సమస్య : చైనాలో లాగా, రష్యాలో లాగా భారతదేశంలో ఒక్కజాతే మొత్తం మీద పెత్తనం చెలాయించగల స్థానంలో లేదు. అంతేకాదు, ఈ జాతులన్నీ వాటి వాటి అభివృద్ధి క్రమంలో వేరువేరు దశల్లో ఉన్నాయి. భారతదేశపు ప్రస్తుత సరిహద్దులను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నిర్ణయించారు. నేటి 'సమైక్యత' పలు ప్రజా సమూహాలను, జాతులను ఒక ఏకపక్ష కేంద్ర అధికారానికి లోబర్చడం అనేది పునాదిగా గల సమైక్యతే, అందుచేత ఈ అసమాన, అభివృద్ధి నిరోధక 'సమైక్యత'ను పీడిత జాతులు, ప్రాంతాలు వ్యతిరేకిస్తున్నాయి. భారతదేశంలోనూ సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసే పాలకవర్గాలు దేశ 'ఐక్యత, సమగ్రత'గా చెప్పబడే నినాదం పేరుతో దేశాన్ని జాతుల బందిఖానాగా మార్చివేశారు. ఇది సామ్రాజ్యవాదుల దిశానిర్దేశంలో భారత పాలకవర్గాల విస్తరణవాద వ్యూహంలో భాగమే. ఇటువంటి నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో జాతులు సాయుధ పోరాటంతో సహా వివిధ పోరాట రూపాల్ని చేపట్టి పురోగమిస్తున్నాయి. కాశ్మీరీలు, నాగాలు, మణిపురీలు, అసోమీలు, ఈశాన్య ప్రాంతంలోని ఇతర జాతుల పోరాటాలు ఇప్పటికే సాయుధ రూపాన్ని తీసుకొని కొనసాగుతున్నాయి. ఈ జాతుల ప్రజలు కేవలం తమ స్వంత గుర్తింపు (ఐడెంటిటి) కోసమే కాక న్యాయమైన, గౌరవప్రదమైన, విడిపోయే హక్కు కూడా ఉన్న స్వయం నిర్ణయాధికార ఆశయం కోసం పోరాడుతున్నారు. వివక్షకు గురైన ప్రాంతాలలోని వివిధ జాతుల, ప్రాంతాల ప్రజలు బోడోల్యాండ్, గోర్ఖాల్యాండ్, విదర్భ వంటి ప్రత్యేక రాష్ట్రాల డిమాండ్ల కోసం పోరాడుతున్నారు. ప్రత్యేక రాష్ట్ర

రాష్ట్రాల్లో ఇప్పటికే నిషేధం విధించారు. దేశమంతటా దీన్ని అమలు చేయాలని చూస్తున్నారు. ఇటువంటి వాటిని ఖండించిన ప్రముఖ ప్రజాస్వామికవాదులు, రచయితలు గోవింద్ పన్సరే, కల్బుర్గి, దబోల్కర్, గౌరీ లంకేష్ మొదలైన వారిని సైతం కాషాయ ఉగ్రవాద హంతక దళాలు హత్య గావించాయి. ఈ ఫాసిస్టు శక్తులు ముస్లిములను పాకిస్తాన్‌కు పారదోలాలని కుట్రలు చేస్తున్నాయి, బాహాటంగా ప్రకటిస్తున్నాయి. మత మైనారిటీలను, ముఖ్యంగా ముస్లిం ప్రజలను బలి పశువులుగా చేస్తూ మెజారిటీ మతస్తులలో ఒక ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం, తద్వారా సామ్రాజ్యవాదుల, వారి దళారుల దోపిడీ ప్రయోజనాలను నెరవేర్చడం అనేది హిందూ ఫాసిస్టుల క్రమబద్ధమైన, సమగ్రమైన విధానం.

ముస్లిం ప్రజా సముదాయాన్ని గురించి సచ్చర్ కమిటీ నివేదిక, దాని సిఫార్సులు ముస్లిమ్ ప్రజా సముదాయపు వెనుకబాటుతనం, దాన్ని సరిదిద్దాల్సిన ఆవశ్యకతా సమస్యను లేవనెత్తాయి. ఇది దేశంలో మత మైనారిటీల దుస్థితిని తెలుపుతున్నది. బాబ్రీ మసీదు విషయంలో కోర్టులు అనుసరిస్తున్న సాచివేత వైఖరి ఈ దేశ వ్యవస్థపై హిందూ భావజాల ఆధిపత్యాన్ని, దాని బూటకపు సెక్యులరిజాన్ని చాటిచెబుతున్నది. ఒక పక్క 'మేక్ ఇన్ ఇండియా' పేరుతో పెద్దెత్తున విదేశీ సామ్రాజ్యవాదుల పెట్టుబడులను ఆహ్వానిస్తూ దేశాన్ని సామ్రాజ్యవాదులకు దోచబెట్టేందుకు మోడీ అమలు చేస్తున్న విధానాలకూ, మరో పక్క దేశంలో మోడీ నాయకత్వంలో హిందూ సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో పెచ్చరిల్లుతున్న హిందూ ఫాసిజానికీ మధ్య విడదీయరాని సంబంధం ఉంది. దీన్ని బహిర్గతం చేస్తూ విశాల ప్రజారాశులలో పెద్దెత్తున ప్రచార క్యాంపెయిన్లను నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉంది. ఇప్పటికే హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా ముస్లిములు, దళితులు, క్రైస్తవులు, ఆదివాసీలు, తదితరులు వివిధ రూపాల్లో సంఘటితమై ఆందోళనలు సాగిస్తున్నారు. ఈ ఆందోళనలన్నీ సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో భాగమేనని చాటిచెప్పాల్సిన అవసరం ఉంది.

రిజర్వేషన్లు : దేశాన్ని అర్ధ భూస్వామ్య వ్యవస్థగా నిలిపి ఉంచినంత కాలం అది సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా వెనుకబాటుతనంలోనే ఉంటుంది. అలా ఉండడం సామ్రాజ్యవాదులకు, భారత దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, బడా భూస్వామ్య పాలకవర్గాలకు అవసరం. అయితే పీడిత కులాల ప్రజలు తమ బతుకులను మార్చుకోవడం కోసం సుదీర్ఘకాలంగా కొనసాగిస్తున్న పోరాటాల ఫలితంగా పాలకవర్గాలు రిజర్వేషన్లు తీసుకురావాల్సి వచ్చింది. ఈ రిజర్వేషన్లు ఏదోక మోతాదులో పీడిత కులాల ప్రజలకు ఉపయోగపడ్డాయి. వీటిని మనం సమర్థించాలి. వీటిని కాపాడుకోవడానికి పీడిత కులాలకు అండగా ఉద్యమాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా సామాజికంగా, ఆర్థికంగా అణచివేతకు గురవుతున్న ముస్లిము, దళిత క్రిస్టియన్‌లు, బాగా వెనుకబడిన కులాల ప్రజలు తగిన రిజర్వేషన్ సౌకర్యం కోసం సుదీర్ఘకాలంగా చేస్తున్న పోరాటాలను బలపరచాలి. అదే సమయంలో ఆర్థికంగా తీవ్రమైన



పరిష్కరించుకొని ఐక్యసంఘటనను ఏర్పర్చుకోవడం అనుకూల పరిణామం. జెరూసలేంను ఇజ్రాయిల్ రాజధానిగా అమెరికా గుర్తించడానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన నిరసన వ్యక్తమైంది.

2006లో లెబనాన్ ప్రజానీకం హిజ్‌బుల్లా నాయకత్వం కింద 33 రోజులు సాగిన యుద్ధంలో ఇజ్రాయెల్ బలగాలను అవి సిగ్గుతో తలవంచుకునే రీతిలో ఎదురుదెబ్బ తీయడం ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజానీకానికి ఉత్తేజాన్ని కలిగించింది.

ఇరాక్‌లో అమెరికా పాశవిక సైనిక, వైమానిక దాడులకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం ప్రజా ప్రతిఘటన కొనసాగింది. ఈ ప్రతిఘటన ఫలితంగానే అమెరికా తన సేనలను అది ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అయితే ఆ తర్వాత కూడా అక్కడి తొత్తు ప్రభుత్వాన్ని ఉపయోగించుకొని ఇరాక్‌లో తన ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు అమెరికా కుట్రలు చేస్తూ తన పాశవిక సైనిక దాడులను కొనసాగించింది. ఫలితంగా అక్కడ ప్రజా ప్రతిఘటన తాత్కాలికంగా బలహీనపడినప్పటికీ అమెరికా సామ్రాజ్యవాద దోపిడీకి, జోక్యానికి, దాని తొత్తు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల నిరసన, ప్రతిఘటన కొనసాగుతూనే ఉంది.

ఆఫ్ఘనిస్తాన్‌లో పోరాటకారుల ప్రతిఘటనా చర్యలు పెరగడం, ఆఫ్ఘనిస్తాన్ అంతటా విస్తరిస్తుండడంతో అమెరికా సామ్రాజ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నాయి. అందువల్ల డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే సిరియా, ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా సేనల్ని పెంచి అక్కడ దాడుల్ని తీవ్రతరం చేశాడు.

మ్యాన్మార్‌లోని రోహింగ్యా ముస్లిములు తమ జాతి విముక్తి కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారు. చైనా సోషల్ సామ్రాజ్యవాదుల అండతో అక్కడి బుద్ధిస్టు సైనిక నిరంకుశ పాలకవర్గాలు ఈ పోరాటాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తున్నాయి. 2017 ఆగస్టు, సెప్టెంబర్‌లలో అక్కడి బుద్ధిస్టు ఫాసిస్టు సైన్యం, ప్రతీఘాతక బుద్ధిస్టు మూకలు కలిసి రోహింగ్యా ముస్లిములపై క్రూరమైన, అమానవీయమైన ఊచకోతలకు, మహిళలపై హేయమైన అత్యాచారాలకు పాల్పడ్డారు. దీంతో దాదాపు 7 లక్షల మంది రోహింగ్యా ప్రజలు బంగ్లాదేశ్‌కు కట్టుబట్టలతో పారిపోవాల్సి వచ్చింది. దీనికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన నిరసన పోరాటాలు జరిగాయి.

2018 జనవరిలో కుర్దుల జాతి విముక్తి పోరాటం తీవ్రతరమైంది. టర్కీ సైనిక, వైమానిక దాడులను తిప్పికొడుతూ కుర్దు ప్రజలు, పోరాటకారులు వీరోచితంగా పోరాడుతున్నారు.

సంక్షోభానికి దారితీస్తున్న సామ్రాజ్యవాద దేశాల ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా యూరప్ ఖండంలో అనేక ప్రాంతాలు స్వాతంత్ర్యం, ప్రత్యేక గుర్తింపు కోసం పోరాటాలకు దిగాయి. డిసెంబర్ 2017లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్పెయిన్ నుంచి కేటలోనియా

ప్రాంతం విడిపోయే డిమాండ్‌ను సమర్ధిస్తూ ప్రజలు తీర్పు నిచ్చారు. అనేక సంవత్సరాల నుంచి ఇదే బాటలో ఇటలీలోని వెనీటో, సార్డినియా; స్పెయిన్‌లోని బాస్క్ కంట్రీ; బ్రిటన్‌లోని స్కాట్‌ల్యాండ్, వేల్స్; డెన్మార్క్‌లోని ఫరోయే దీవులు; బెల్జియంలోని ఫ్లెమిష్ వంటి ప్రాంతాలు పోరాడుతున్నాయి.

లాటిన్ అమెరికా ఖండంలో ఆర్థిక సంక్షోభం యొక్క అమెరికా అనుకూల ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల యొక్క పర్యవసానాలకు వ్యతిరేకంగా శ్రమజీవి ప్రజారాశులు, మధ్యతరగతి ప్రజలు పోరాటాలు సాగిస్తున్నారు. వెనెజులాలో చావెజ్ సోషలిజం నమూనా విఫలమైపోయింది. ఇది ఆ దేశ ఆర్థిక, రాజకీయ సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక రాజకీయ పోరాటాలకు వాతావరణాన్ని మరింత అనుకూలంగా మలచడానికి తోడ్పడింది.

ఒక వైపు సామ్రాజ్యవాద దేశాలు, ప్రత్యేకించి అమెరికా తన వద్ద పలు సార్లు భూమండలాన్ని ధ్వంసం చేయగలిన అణ్వాస్త్రాలతో సాయుధమై ఉండి, మరో వైపు అణ్వాస్త్రాలు తయారు చేస్తుందనే సాకుతో ఉత్తర కొరియాపై, ఇరాన్‌పై కయ్యానికి దిగేందుకు దురహంకార విధానాన్ని ప్రదర్శిస్తూ ఉంది. అయినప్పటికీ రష్యా, చైనాల మద్దతుతో ఉత్తర కొరియా ఆత్మరక్షణా చర్యలు చేపడుతోంది. అమెరికా సామ్రాజ్యవాదాన్ని ధిక్కరించి, వ్యతిరేకిస్తూనే ఉంది. ఇరాన్‌లో పెరుగుతున్న నిరుద్యోగానికీ, అవినీతి, ప్రభుత్వ అణచివేతకూ వ్యతిరేకంగా పెల్లుబికిన ప్రజా ఆందోళనలో యుద్ధోన్మాదంతో అమెరికా బహిరంగంగా నిస్సిగ్గుగా జోక్యం చేసుకోవడాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా నిరసిస్తున్నారు.

## తిరిగి పుంజుకుంటున్న కార్మికవర్గ, ప్రజా పోరాటాలు

పెట్టుబడిదారులు పడిపోతున్న లాభాల రేటును ఎదుర్కోవడానికి తమ సంక్షోభ భారాన్ని కార్మికవర్గం మూపులపై నెట్టడానికి వివిధ పద్ధతులను అమలు చేస్తున్నారు. ఇందులో కార్మికుల్లో ఒక భాగాన్ని తొలగించడం ద్వారా ఖర్చును తగ్గించుకోవడానికి వీలుగా చేపట్టే విలీనాల ద్వారా, పనిని వేగవంతం చేయడం ద్వారా శ్రమ ఉత్పాదకతను పెంచడం; తక్కువ స్థాయిలో లాభాలను అందించే పరిశ్రమలను మూసివేయడం; చివరిగా తక్కువ వేతనాలు గల ప్రాంతాలకు మొత్తంగా లేదా పాక్షికంగా ఉత్పత్తి యూనిట్లను తరలించి తద్వారా వెనుకబడిన దేశాల చవక శ్రమశక్తిని దోచుకోవడమే కాక దాంతో పాటు తమ దేశాల్లో కార్మికులపై దోపిడీ రేటును తీవ్రతరం చేయడం మొదలైనవి ఉన్నాయి. గుత్తపెట్టుబడిదారులు పునర్వ్యవస్థీకరణ ద్వారా విశాలమైన శ్రామిక రిజర్వు సైన్యాన్ని సృష్టించి కార్మికుల్లో పెద్దయెత్తున ఉద్యోగ అభద్రతను సృష్టించారు. తద్వారా నిజ వేతనాల్ని ఘోరమైన స్థాయికి పడగొడుతున్నారు. ఉదాహరణకు, వెనుకబడిన దేశాల్లోని తక్కువ స్థాయి వేతన ప్రాంతాలకు ఉద్యోగాలను బదిలీ చేయడం ద్వారా



పైన కూడా దాడిని ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు, 'అభివృద్ధి' పేరిట వారు తమ మూలవాసీ ప్రాంతాల నుండి, భూముల నుండి నానాటికి ఇంకా ఎక్కువ సంఖ్యలో బయటకు తరిమేయబడుతున్నారు. వీరిలో కొందరిని ఏమాత్రం జీవయోగ్యంకాని ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పిస్తున్నారు. గతంలో, అడవుల నరికివేత, ఆనకట్టలు, పెద్ద పరిశ్రమలు తదితర ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా వారు నిర్వాసితులయ్యేవారు. ఇటీవల ఆదివాసీ ప్రాంతాలలో పుష్కలంగా ఉన్న ముడి పదార్థాలు, సహజ వనరులను చేజిక్కించుకోవడానికై సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గం ఆదివాసులను వారి ఆవాసాల నుండి తరిమేస్తున్నారు. నిర్వాసితులుగా చేయబడడం, నివాస స్థలాల నుండి తరిమేయబడడం అనే సమస్య అఖిల భారత ప్రాముఖ్యత గల తీవ్ర సమస్యగా పరిణమించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల హయాంలో క్రైస్తవ మతం చొరబడిన విధంగానే, నేడు దేశవ్యాప్తంగా హిందూ ఫాసిజం పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో ఆదివాసీలను 'ఘర్ వాపసీ' పేరుతో హిందూ మతంలోకి బలవంతంగా భాగం చేసే దాడి కొనసాగుతున్నది.

మత మైనారిటీల సమస్య : భారత పాలకవర్గాలు, వారి సామ్రాజ్యవాద ప్రభువులు, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదులు కుల, మత భావోద్వేగాలను ప్రత్యేకించి హిందూ ఫాసిజాన్ని పెంచి పోషిస్తున్నారు. వారు నానాటికి మరింతగా తమ విశ్వసనీయతను కోల్పోతూ ఉండడంతో ప్రజలు తమలో తాము కొట్లాడుకొని ఒకరినొకరు చంపుకునేలా చేయడానికై బ్రిటిష్‌వారి 'విభజించి–పాలించు' విధానాన్ని బరితెగించి వినియోగిస్తున్నారు. ఆర్.ఎస్.ఎస్., విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్, శివసేన, హిందూ జన జాగృతి, గోరక్షకులు వంటి బ్రాహ్మణవాద హిందూ ఫాసిస్టు, విప్లవ ప్రతీఘాత ముఠాలను ఏర్పరచి ఎగదోస్తున్నారు. భారత పాలకవర్గాలు అత్యంత కుట్రపూరితంగా ఒక పథకం ప్రకారం దేశ విభజన సందర్భంగానూ, ఇందిరాగాంధీ హత్య సందర్భంగానూ, గుజరాత్‌లో గోద్రా ఘటన, ఇంకా ఇటువంటి అనేక సందర్భాలలోనూ ముస్లిములపై, సిక్కులపై పెద్దెత్తున అమానవీయమైన, క్రూరమైన ఊచకోతలు సాగించడం, బాబ్రీ మసీదును కూలదోసే ప్రహసనాన్ని అమలు చేయడం ద్వారా హిందువులకూ, ముస్లిములు, సిక్కులకూ మధ్య ఆరని చిచ్చు రగిలించాయి. సమాజాన్ని మత ప్రాతిపదికన నిలువునా చీల్చి వేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశంలోని విశాల మార్కెట్‌పై మరింత పట్టు బిగించేందుకు ఉన్న సామ్రాజ్యవాదులే ఒక పథకం ప్రకారం హిందూ ఫాసిస్టు మోడీని అధికారంలోకి తీసుకొచ్చిన విషయం జగమెరిగిన సత్యం. ముస్లిములను, దళితులను గో మాంసం తిన్నారనీ, అమ్మారనీ, గోవధ చేసారనే సాకుతో సామూహికంగా దాడులు చేసి హత్యలు (మాస్ లించింగ్) చేస్తున్నారు. లవ్ జిహాద్, ఘర్ వాపసీల పేరుతో మతమైనారిటీలపై సాంస్కృతిక దాడి జరుగుతోంది. వందేమాతరం గీతం పాడని వారినీ, భారత్ మాతా కీ జై అనని వారిపై దేశద్రోహులుగా ముద్రవేసి దాడులు చేస్తున్నారు. గోవధను బిజెపి పాలిత

వ్యవస్థల ద్వారా పురుషుల అణచివేతను కూడా ఎదుర్కొంటున్నారు. వరకట్నం, బాల్య వివాహాలు, వైధవ్యం, దేవదాసి వ్యవస్థ వంటి ఈ దుర్మార్గమైన సంప్రదాయాలన్నీ ప్రధానంగా నేటికీ కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి, సామ్రాజ్యవాద ప్రాయోజిత ఉదారీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, వినిమయ వస్తు వ్యామోహాల మూలంగా మహిళలపై లైంగిక వేధింపులు, ఇతర అత్యాచారాలు తీవ్రతర మవుతున్నాయి. స్త్రీలకు సమాన హక్కులు కల్పించే రాజ్యాంగ చట్టాలనబడేవి దగాకోరు చట్టాలుగా రుజువయ్యాయి. స్త్రీలు నానాటికీ ఎక్కువగా ఉత్పత్తి రంగంలోకి వస్తున్నప్పటికీ వారికి తక్కువ వేతనాలు ఇస్తారు. వారిని ప్రత్యేక లింగ ప్రాతిపదిక గల పనులకే పరిమితం చేస్తారు. పని స్థలాల్లో అన్ని రకాల వేధింపులు ఎదుర్కొంటున్నారు. పితృస్వామిక భావజాలం ఫలితంగా తలెత్తిన స్త్రీల పట్ల వివక్షతాపూరిత ఆచారాల వల్ల జనాభాలో పురుషులతో పోల్చినప్పుడు స్త్రీల శాతం తగ్గిపోయింది. మతోన్మాదాన్నీ, మతఛాందసతత్వాన్నీ, ముఖ్యంగా హిందూ మతోన్మాదాన్నీ రెచ్చగొట్టడానికి పాలకవర్గాలు చేస్తున్న ప్రయత్నాల వల్ల స్త్రీల కష్టాలు మరింతగా పెరిగాయి. స్త్రీలు న్యాయంగా తమ హక్కుల కోసం తల ఎత్తుకొని ధీమాగా నిలబడడంతో దాన్ని ఎదుర్కోవడానికి లైంగిక అత్యాచారాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. వివిధ పోరాటాల్లో ముందుకు వస్తున్న స్త్రీలపై అత్యంత దుష్ట నిర్బంధ చర్యగా ఈ ఆయుధాన్ని రాజ్యం కూడా ఉపయోగిస్తోంది. రాజ్యంతో సహా పాలకవర్గాల వివిధ పార్టీల అండదండలతో నడుస్తున్న భూస్వామ్య శక్తుల ప్రైవేటు సేనలు కూడా మహిళల/ప్రజా ఉద్యమాల అణచివేతకు ఒక దుర్మార్గమైన ఆయుధంగా లైంగిక అత్యాచారాన్ని ఉపయోగిస్తున్నాయి.

భూస్వామ్య-సామ్రాజ్యవాద సంస్కృతి : భారతదేశంలో సామ్రాజ్యవాద అనుకూల సంస్కృతి, వినిమయ వస్తు వ్యామోహ సంస్కృతి అడ్డూ-ఆపూ లేకుండా పెరుగుతూ మౌలికంగానే దేశభక్తి విలువలను ధ్వంసం చేస్తున్నది. శ్రమ పట్ల, స్త్రీల పట్ల, పీడిత కులాలు, తదితర ప్రజా సముదాయాల పట్ల వైఖరి, వివాహ కట్టుబాట్లు, పుట్టుక, చావు, భాష మొదలైన వాటి నుంచి మొదలుకొని ఇంచుమించుగా అన్ని అంశాల పైనా పుట్టుక ద్వారా అధికృతా భావం గూడు కట్టుకొని ఉన్న బ్రాహ్మణవాద కుల వ్యవస్థ పునాదిపై ఉన్న భూస్వామ్య సంస్కృతి రాజ్యమేలుతున్నది. ఆధునిక సామ్రాజ్యవాద సంస్కృతిగా చెప్పబడేది కాలం చెల్లిపోయిన తిరోగామి బ్రాహ్మణత్వ సంస్కృతితో తేలికగానే నేస్తం కడుతుంది. ఇది విప్లవ, నూతన ప్రజాస్వామిక సంస్కృతి పెరుగుదలకు ఆటంకంగా ఉంది.

ఆదివాసీ సమస్య : ఆదివాసులు దేశ జనాభాలో 8% దాకా ఉంటారు. వీరు దేశంలో అమితంగా దోపిడీ, పీడనలకు గురవుతున్న ప్రజలు. వీరు భూస్వాములు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గం, ఫారెస్టు అధికారుల, కాంట్రాక్టర్ల, షావుకార్ల, ప్రభుత్వం, సామ్రాజ్యవాదుల మొదలైన వారి ద్వారా దోపిడీకి గురవుతున్నారు. వారు తమ భాష, సంస్కృతి, సాంప్రదాయాల



అమెరికా కార్పొరేషన్లు వేతనాల రూపంలో 150 బిలియన్ డాలర్లను ఆదా చేసుకుంటున్నాయని అంచనా.

అమెరికాలోని అనేక రాష్ట్రాలు భారీ బడ్జెట్ లోటుతో నడుస్తూ, సంక్షేమ పథకాల్లో ఎక్కువ వాటికి స్వస్తి పలికాయి. ఫలితంగా, నల్లజాతివారూ, అమెరికాలోని శ్వేతేతర ప్రజలూ అందరికన్నా ఎక్కువగా గట్టి దెబ్బతిన్నారు. నగరాల్లో నల్లజాతివారు నివసించే మురికివాడల సంఖ్య పెరుగుతోంది. మధ్యతరగతి ప్రజల జీవన స్థితిగతులు కూడా దారుణంగా పడిపోతున్నాయి. నేడు పారిశ్రామిక దేశాలన్నిటా కాంట్రాక్టు లేబర్, పార్ట్-టైం, టెంపొరరీ (తాత్కాలిక) ఉద్యోగాలూ సాధరణ లక్షణాలయ్యాయి. ఇటువంటి చర్యల ద్వారా అమెరికా కార్పొరేషన్లు దాదాపుగా 300 బిలియన్ డాలర్లను ఆదా చేస్తున్నాయని అంచనా. ఫలితంగా వేతనాల కోతకూ, పనిని వేగవంతం చేసే చర్యలకూ, రిట్రెంచిమెంట్లకూ, సంక్షేమ పథకాల రద్దుకూ వ్యతిరేకంగానూ, ఇతరత్రా పోగొట్టుకున్న హక్కుల కోసమూ, సామ్రాజ్యవాద దేశాల్లోని కార్మికులు పెద్దెత్తున పోరాటాలు కొనసాగిస్తున్నారు.

పెట్టుబడిదారీ దేశాల్లో ధనికులకూ, పేదలకూ మధ్య తేడా నేడున్నంతగా మునుపెన్నడూ లేదు. అమెరికాలోని అత్యున్నత స్థాయిలోని ఒక శాతం కుటుంబాలు నేడు కలిగి ఉన్నంత దేశ సంపదను గతంలో ఎన్నడూ కలిగి ఉండలేదు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ వ్యక్తిగతంగా కలిగి ఉన్న సంపద అమెరికా జనభాలో దిగువ స్థాయిల్లోని జనాభాలో 40 శాతం జనాభా కలిగి ఉన్న సంపదకన్నా ఎక్కువే. 1980లో అత్యున్నత స్థాయి బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ల జీతాలూ, బోనస్‌లూ సగటు అమెరికన్ ఫ్యాక్టరీ కార్మికుని జీతం కంటే 42 రెట్లు ఉండగా, నేడది 419 రెట్లకు పెరిగింది.

ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ప్రతి ఒక్క కార్మికుడికి పొంచి ఉండడంతో తమ హక్కుల్ని తిరిగి సాధించుకోవడం కోసం పశ్చిమ యూరప్ అంతటా, జపాన్, అమెరికాల్లోనూ కార్మికులు మరింత మిలిటెంట్ యూనియన్లలో సంఘటితపడుతున్నారు. జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్ దేశాలలో కార్మికులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగుల వంటి వివిధ ఉద్యోగుల భారీ సమ్మెలు జరుగుతున్నాయి. అంతేకాదు యూరప్‌లోనూ, అమెరికాలోనూ శ్వేతవర్ణేతర ప్రవాస కార్మికులకు వ్యతిరేకమైన జాతి దురహంకార వివక్షాపూర్వక విధానాల పట్ల ప్రతిఘటన కూడా నానాటికీ పెరుగుతోంది. అమెరికాలో జాత్యహంకార పునాదిపై అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టిన ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా గత సంవత్సర కాలంలో అమెరికాలోని నల్లజాతి ప్రజలతో పాటు, శ్వేతజాతిలోని ప్రజాస్వామిక శక్తులు, ప్రవాస ప్రజలు లక్షలాదిగా రోడ్లపైకి వచ్చి మిలిటెంట్ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రత్యేకించి, అమెరికాను ప్రపంచంలో తిరిగి 'గొప్ప' దేశంగా మార్చాలనే పేరుతో ట్రంప్ అనుసరిస్తున్న రక్షణ విధానాలకు వ్యతిరేకంగా, నల్లజాతి ప్రజలపై శ్వేతజాతి దురహంకారులు చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా,

ముస్లిం దేశాల ప్రజలపై విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా, బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్ తదితర సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ దేశాలలో కూడా ప్రవాస ప్రజలపై కొనసాగుతున్న జాత్యహంకార దాడులకు, విధించబడిన ఆంక్షలకు వ్యతిరేకంగా, వాటి వల్ల తీవ్రతరమవుతున్న నిరుద్యోగ సమస్యపైన ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. ఫ్రాన్స్, ఇటలీ తదితర యూరప్ దేశాలలో రాజ్యపు జాతి దురహంకార విధానాలకు వ్యతిరేకంగా పేద ప్రవాస ముస్లిం యువత, శ్రమజీవి ప్రజానీకం తిరగబడుతున్నారు. తూర్పు యూరప్, మునుపటి సోవియట్ రిపబ్లిక్‌లు (ప్రత్యేకించి రష్యా, ఉక్రెయిన్‌లలో), చైనాలలో ప్రైవేటీకరణ, ధరల పెరుగుదల, నిరుద్యోగం, స్వేచ్ఛాయుత వ్యాపార విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గ పోరాటాలు ఊపందుకున్నాయి.

సామ్రాజ్యవాద దేశాల్లోనూ, పీడిత దేశాల్లోనూ ఇప్పటికీ సోషల్ డెమోక్రసీ, ఆధునిక రివిజనిజం కార్మికవర్గ ఉద్యమాల్లో ఒక బలమైన శక్తిగా కొనసాగుతున్నాయి. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్ వంటి కొన్ని దేశాల్లో సోషల్ డెమోక్రాట్లు పాలకవర్గాలకు ప్రత్యక్ష ప్రతినిధులు. పెట్టుబడిదారీ విధాన సార్వత్రిక సంక్షోభ తీవ్రత వల్లా, చవక శ్రమ ప్రపంచీకరణ వల్లా సోషల్ డెమోక్రసీ వర్ధిల్లడానికి గల వస్తుగత పునాది క్రమంగా బలహీనపడుతోంది. పురోగమించిన పెట్టుబడిదారీ దేశాల్లోని సోషలిస్టు విప్లవ స్రవంతికీ, పీడిత దేశాల్లోని నూతన ప్రజాస్వామిక విప్లవాలకూ మధ్య ఐక్యతకు అది మరింతగా సానుకూల పరిస్థితుల్ని సృష్టిస్తున్నది.

పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గం తమ వర్గ డిమాండ్ల మీదే కాక సామ్రాజ్యవాద ప్రపంచీకరణకూ, యుద్ధానికీ వ్యతిరేకంగా కూడా మిలిటెంట్ పోరాటాలు చేస్తూ ఉంది. పెట్టుబడిదారీ విధానపు అంతిమ విజయం గురించి అభివృద్ధి నిరోధకులు అంతులేని ప్రచారం చేపట్టినప్పటికీ కార్మికుల్లో పెట్టుబడిదారీ విధానం పట్ల భ్రమలు మరింతగా వీడిపోతున్నాయనే విషయాన్ని సియాటిల్, ప్రాగ్, వాషింగ్టన్, నీస్, జెనోవా, మరికొన్ని చోట్ల డబ్ల్యు.టి.ఓ., ప్రపంచబ్యాంకు ఐ.ఎం.ఎఫ్, జి-8లకు వ్యతిరేకంగా సాగిన భారీ ప్రజా ప్రదర్శనలు తెలియజెబుతున్నాయి. అమెరికా నేతృత్వాన ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, సిరియాలలో సాగించిన దురాక్రమణ యుద్ధాలకు వ్యతిరేకంగా లక్షలాది ప్రజలు ప్రపంచవ్యాప్తంగా చేసిన నిరసన ప్రదర్శనలు, ప్రత్యేకించి పెట్టుబడిదారీ విధానానికి గుండెకాయ వంటి అమెరికా, పశ్చిమ యూరప్‌లలో చేసిన ప్రదర్శనలు కార్మికులకు తమ ప్రపంచ చారిత్రక పాత్ర పట్ల పెరుగుతున్న చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తాయి.

## సామ్రాజ్యవాద శక్తుల మధ్య కుమ్మక్కు, పోటీ

1970 దశాబ్ద తొలినాళ్ల నుండి ప్రపంచ సామ్రాజ్యవాద విధాన సార్వత్రిక సంక్షోభం తీవ్రతరం కావడంతో, ప్రపంచ మార్కెట్‌లో పెద్ద వాటా కోసం వాటి ఆర్థిక పోటీలో అమెరికా



అర్ధ వలస వ్యవస్థతో విడదీయలేనంతగా పెనవేసుకొని ఉంది. కుల వ్యవస్థ ఇక్కడ ఉపరితల నిర్మాణానికి సంబంధించిన అంశం (ఫినామినా) మాత్రమే కాదు, అది ఆర్థిక పునాదిలో భాగం కూడా. కులతత్వం, బ్రాహ్మణవాదం, ప్రత్యేకించి శిష్ట (ఎలైటిస్ట్) ప్రాధాన్యతను, పై నుంచి కిందికి సాగే అంతరువులతోను కూడుకొని ఉన్నవి. అవి ఒక కులంలోని వ్యక్తులకు వారి పుట్టుక నుంచే, తాము తమ కింది కూలాల వారి కంటే అధికులమనే భావనను సంతరింపజేస్తాయి. దీనికంతటికీ మతం పేరిట పవిత్ర ఆమోద ముద్ర లభిస్తుంది. బ్రాహ్మణవాద హిందూ భావజాలం సామ్రాజ్యవాద ప్రాపకంలో పెరిగిన భారత దళారీ పాలకవర్గాల భావజాలంగా ఉన్నందున పీడిత ప్రజలను రెచ్చగొట్టడానికి, వారిని విభజించడానికి ఇటు భారత పాలకవర్గాలు, అటు సామ్రాజ్యవాదులు ఇద్దరూ వాడుతోన్న ఆయుధం ఇది.

దేశంలోని పాలకవర్గాలు వేల సంవత్సరాలుగా అమలుచేస్తున్న కులవ్యవస్థ, కులతత్వం, పీడిత కులాలను దెబ్బతీస్తున్న సామాజిక పీడన, దోపిడీల ఒక ప్రత్యేక రూపం. కులతత్వం వ్యక్తి ఆత్మాభిమానాన్ని ధ్వంసం చేస్తుంది. వారిని హీనులుగా పరిగణిస్తుంది. నిచ్చెన మెట్లను పోలిన సామాజిక దొంతరను సృష్టిస్తుంది. ఈ దొంతరలో ఒక దొంతరకు చెందినవారు తమ కింది దొంతరలకు చెందిన వారందరినీ చిన్నచూపు చూస్తుంటారు. పీడిత కులాలలో అధిక సంఖ్యాకులు పేదలే. వారు వర్గపీడనతో పాటు తీవ్ర కులపీడనకు కూడా లోనవుతున్నారు. సామ్రాజ్యవాదానికి, భూస్వామ్య విధానానికి, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా సాగే వారి వాస్తవ పోరాటాలను పట్టాలు తప్పించడానికి పాలకవర్గాలు కులతత్వాన్ని వినియోగించుకుంటున్నాయి.

ఈ కులతత్వ నిచ్చెన మెట్లలో దళితులు అట్టడుగు మెట్టుగా ఉంటారు. వారిపై ఉన్న అన్ని సామాజిక బృందాల చేతుల్లో ప్రత్యేకించి భూస్వామ్య శక్తుల చేతుల్లో తీవ్రమైన సామాజిక పీడనకు గురవుతుంటారు. అమానుషమైన అంటరానితనం ఇప్పటికీ కొనసాగుతోంది. అది పెంచి పోషించబడుతోంది. తదనుగుణంగానే దళితులు రెండవ శ్రేణి పౌరులుగా చూడబడుతున్నారు. నేటికి కూడా వారిలో 90 నుండి 95% మంది భూమిలేని రైతులు లేదా పేద రైతులు లేదా గ్రామ నౌకరులే. అంటే సారంశంలో దళిత సమస్య వర్గ సమస్యయే. పాలకవర్గాలు, వారి రాజ్యాంగ యంత్రం పెంచి పోషిస్తున్న భూస్వామ్య, బ్రాహ్మణవాద హిందూ మత దురహంకార శక్తుల క్రూర దాడులకు దళితులు బలవుతున్నారు. ఈ దాడులు, మూకుమ్మడి హత్యాకాండల, మహిళలపైన మూకుమ్మడి లైంగిక అత్యాచారాల, అంతులేని సామాజిక వివక్ష, అణచివేతల రూపంలో వ్యక్తమవుతున్నాయి.

మహిళా సమస్య : భారత సమాజంలో తొలి నుంచీ బ్రాహ్మణవాద హిందూ భావజాలం ఆధిక్యంలో ఉండడం వల్ల జనాభాలో సగ భాగంగా ఉన్న మహిళలు, సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడీ, పీడనలకే కాక, కుటుంబం, కుల వ్యవస్థ, ఆస్తి సంబంధాలు, సంస్కృతి వంటి పితృస్వామ్య

దిగజారిపోయాయి. ప్రజలలో 77 శాతం దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. 2013లో విడుదలైన అర్జున్ సేన్ గుప్తా కమిటీ రిపోర్ట్ ఈ వాస్తవాన్ని నిర్ధారించింది. అంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు రోజుకు ఇరవై రూపాయలు కూడా ఖర్చు పెట్టలేకపోతున్నారు. మరో వైపు, అంబానీలు, టాటాలు, బిర్లాలు, మిత్తల్‌లు, జిందల్‌లు, రూయాలు, జీఎమ్ఆర్ మొదలయిన వాళ్లు ప్రపంచ కోటీశ్వరుల జాబితాలో చేరారు. ఇంతేకాక, వేలాది మంది బడా పెట్టుబడిదారులతో పాటు, పాలక పార్టీల నాయకులు, మంత్రులు, ఉన్నతాధికారులు వందలాది–వేలాది కోట్ల రూపాయలు స్విస్ బ్యాంకులలో, ఇతర విదేశీ బ్యాంకుల్లో రహస్యంగా దాచి పెట్టారు.

ఇది సంపన్నులకూ పేదలకూ మధ్య పెద్దెత్తున ఆర్థిక అసమానతలకు దారితీసింది. ప్రత్యేకించి, 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక శాతం ధనికుల ఆస్తి 49 శాతం పెరిగి 2016లో 58.4 శాతం అయ్యింది. 2016లో దేశంలో పది శాతం అత్యంత ధనికుల వద్ద మొత్తం ఆస్తుల్లో 80.7 శాతం ఉండినాయి. అంటే మిగతా 90 శాతం జనాభా వద్ద 19.3 శాతం ఆస్తులు మాత్రమే ఉన్నాయి (క్రెడిట్ సోర్స్ గ్లోబల్ వెల్త్ డేటా బేస్ నుంచి).

మన దేశం ఇప్పటికీ సామ్రాజ్యవాదానికి దాస్యం చేస్తూ అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థగానే ఉండడం వల్ల, మహిళలతో పాటు మన సామాజిక వ్యవస్థలో అతి ముఖ్యమైన సామాజిక సెక్షన్లుగా ఉన్న దళితులు, ఆదివాసులు, మతమైనారిటీలపై వర్గ పీడనకు తోడుగా వివిధ రకాల ఆర్థికేతర పీడనలు సైతం నానాటికీ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఈ సెక్షన్ల ప్రత్యేక సమస్యలను వివిధ బూర్జువా, పెటీబూర్జువా పార్టీలు, సంఘాలు పరిష్కరించలేవనీ, ప్రపంచంలో అత్యంత విప్లవకర వర్గమైన కార్మికవర్గ నాయకత్వంలో కొనసాగే సామాజిక విప్లవ విజయంతోనే వారి విముక్తి ముడిపడి ఉందని చారిత్రకంగా రుజువవుతున్న సత్యం. భారత సమాజాభివృద్ధికి ఆటంకంగా ఉన్న మూడు మహా పర్వతాలను – సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానం, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మికవర్గ నాయకత్వం కింద నాలుగు వర్గాల ఐక్యసంఘటనలో చేరి నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే వారి సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ఆయా ప్రత్యేక సమస్యలను విశ్లేషిస్తే స్పష్టమవుతుంది. అలాగే మన దేశంలో జాతుల సమస్య నిర్దిష్టంగా అభివృద్ధి చెందిన క్రమాన్ని దృష్టిలో పరిశీలించినప్పుడు భారత జాతుల స్వచ్ఛంద యూనియన్ కోసం కార్మికవర్గ నాయకత్వంలో కొనసాగుతున్న భారత నూతన ప్రజాస్వామిక విప్లవ విజయంతోనే జాతుల ఆకాంక్షలు నెరవేరుతాయనీ విదితమవుతుంది.

కుల సమస్య : భారతదేశంలో భూస్వామ్య/అర్ధ భూస్వామ్య విధానం యూరప్ యొక్క సాంప్రదాయిక రూపాన్ని తీసుకోలేదు. ఇక్కడ కులపీడన, నేడు నెలకొని ఉన్న అర్ధభూస్వామ్య,



అగ్రరాజ్యానికీ, పశ్చిమ యూరప్, జపాన్ సామ్రాజ్యవాదులకీ మధ్య ఉన్న వైరుధ్యాలు బహిరంగంగా ముందుకు వచ్చాయి. ఇవి 1970, 80 దశాబ్దాలలో ప్రపంచ రంగస్థలంలో చాలా ప్రభావం చూపిన అమెరికా అగ్రరాజ్యానికి ప్రధాన పోటీదారుగా ఉండిన సోవియట్ అగ్రరాజ్యం పతనం అయిన తర్వాత ఈ వైరుధ్యాలు మరింతగా పదునెక్కాయి. పడిపోతున్న సగటు లాభాల రేటు వల్లా, ప్రపంచవ్యాప్తంగా నిజ ఆదాయాలు మొత్తం మీద క్షీణించిన రీత్యా, దాదాపుగా గిడసబారిపోయిన ప్రపంచ మార్కెట్ వల్లా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ఆర్థిక రంగంలో మరింతగా నిశితమౌవుతూ వచ్చాయి.

జర్మనీ, ఫ్రాన్స్ ప్రముఖపాత్ర వహిస్తున్న యూరోపిన్ యూనియన్ (ఇ.యు.) ప్రపంచ రాజకీయాల్లో ఒక బలమైన శక్తిగా ముందుకొచ్చింది. యూరోపిన్ యూనియన్ రష్యా సరిహద్దుల వరకూ విస్తరించి ప్రపంచంలోనే అతి పెద్ద మార్కెట్‌గా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తోంది. యూరోపియన్ యూనియన్‌కు, మొత్తం యూరప్ ఖండంలోనూ, ఆఫ్రికా ఖండంలోనూ, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోనూ నానాటికి వృద్ధి చెందుతున్న స్వప్రయోజనం ఉంది. దీనికి అమెరికా ప్రయోజనాలకు పొసగనే పొసగదు. మధ్య ఆసియా దేశాలలోకి అమెరికా చొరబాట్లను ఎదుర్కోవడానికి రష్యా, చైనాలు అక్కడి కొన్ని దేశాలతో సరిహద్దు ఒప్పందాలు చేసుకున్నాయి. అయితే ప్రపంచాన్ని కుదిపివేస్తున్న ఆర్థిక సంక్షోభం కారణంగా 2017లో ఇ.యు. నుంచి బ్రిటన్ వైదొలగడంతో (బ్రెగ్జిట్) జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్‌ల మధ్య వైరుధ్యాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి.

జపాన్ 1970 దశాబ్ది చివరి కాలం నుండి అమెరికాతోనూ, ప్రపంచంలోని ఇతర దేశాలతోనూ చేసిన వ్యాపారంలో దాని మిగులు బ్రహ్మాండంగా పెరిగింది. 1980 దశాబ్దిలో అమెరికాకూ, జపాన్‌కు మధ్య వ్యాపార యుద్ధాలు ప్రత్యేకించి భీకరంగా కొనసాగాయి. 1980 దశాబ్దం చివరికల్లా అది ప్రపంచంలోనే అతి పెద్ద మదుపుదారుగా, రుణదాతగా, సహాయదాతగా మారిపోయింది. సర్వీసు రంగ సంస్థలు, పారిశ్రామిక సంస్థలతో సహా ప్రపంచంలోనే అత్యున్నత 500 కంపెనీలను కలిగిన జపాన్ అమెరికా స్థానానికి అతి సన్నిహితంగా 1990ల చివరి వరకూ రెండవ స్థానంలో ఉండింది. జపాన్ తూర్పు ఆసియా ప్రాంతంలో సామ్రాజ్యవాద పాత్రను పోషిస్తూ అమెరికాతో తన భాగస్వామ్యంపై ధీమాగా ఉన్నప్పటికీ ఇటీవల నూతనంగా సోషల్ సామ్రాజ్యవాదంగా ఆవిర్భవించిన చైనా ఆ ప్రాంతంలో తన ప్రయోజనాన్ని, ప్రభావాన్ని నిలకడగా విస్తరించడం అమెరికా, జపాన్ – రెండింటికీ సవాలుగా మారింది.

సోవియట్ యూనియన్ దాదాపు మూడు దశాబ్దాల పాటు వెనుకబడిన దేశాల్లో జాతి విముక్తి పోరాటాలనూ, స్వదేశంలోని వివిధ జాతులనూ అణచివేస్తూ అభివృద్ధి నిరోధకత్వానికి పెట్టనికోటగా నిలిచిన తర్వాత 1990 నాటికి కుప్పకూలి అనేక సర్వసత్తాక రిపబ్లిక్‌లుగా

చీలిపోయింది. సోవియట్ యూనియన్ వేసుకున్న సోషలిజం మోసపు ముసుగు చిరిగిపోయింది. అనేక సంవత్సరాల పాటు సోషలిస్టు ముసుగు కింద దాగి ఉన్న రాజ్య గుత్తపెట్టుబడిదారీ విధానం, ఫాసిజం, రష్యన్ జాత్యహంకారం, తమ అసలు రంగును బయటపెట్టుకున్నాయి. సోవియట్ యూనియన్ అంతరించి పోవడంతో కమ్యూనిజం మరణించిందని అభివృద్ధి నిరోధక బూర్జువా వర్గం అంతులేని విష ప్రచారాన్ని చేసినప్పటికీ, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్‌లలోని సంక్షోభం ప్రభుత్వ నిరంకుశాధికార పెట్టుబడిదారీ విధానపు సంక్షోభమేననీ, అంతమయింది బూటకపు కమ్యూనిజం మాత్రమేననీ చైతన్యవంతమైన ప్రపంచ కార్మికవర్గమూ, పోరాడే ప్రజలూ మరింతగా గుర్తిస్తున్నారు.

మునుపటి సోవియట్ యూనియన్ పోషించిన పాత్రను చేపట్టిన రష్యా, అప్పటి సోవియట్ యూనియన్ జనాభాలో సగం జనాభా, దానికుండిన అణ్వాయుధాల్లో 92 శాతం భాగం, దానికున్న సహజ వనరుల్లో మూడొంతుల్నీ, ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వల్నీ కలిగి ఉంది. ఆనాడు అగ్రరాజ్య హోదాని కోల్పోయినప్పటికీ అది ఒక బలమైన మిలటరీ శక్తిగా, పోటీ సామ్రాజ్యవాద శక్తిగానే కొనసాగింది. అయినప్పటికీ అది అత్యంత తీవ్రమైన ఆర్థిక రాజకీయ సంక్షోభంలో చిక్కుకొని ఉండడం వల్ల ఒకప్పుడు సోవియట్ అగ్రరాజ్యం గుప్పెట్లో ఉన్న పీడిత దేశాలపైగానీ, తూర్పు యూరప్ దేశాలపై గానీ అజమాయిషీనీ, పెత్తనాన్నీ తిరిగి చేజిక్కించుకోగల స్థితిని కోల్పోయింది. అయితే భారతదేశం లాంటి ఇతర దేశాలతో అది రక్షణ ఒప్పందాలనూ, ఒడంబడికలనూ చేసుకుంటోంది. క్రమంగా ఆర్థికంగా, రాజకీయంగా పుంజుకుంటూ ప్రపంచ రాజకీయాల్లో మరింత శక్తివంతంగా తన సత్తా ప్రదర్శించే ప్రయత్నం చేస్తోంది. ఇప్పుడది ఒక గణనీయమైన సామ్రాజ్యవాద శక్తిగా ఉంది.

2010 నుండి అమెరికా, తూర్పు యూరప్ దేశాల్లో కొన్నింటిని, పాత సోవియట్ రిపబ్లిక్ దేశాల్లో కొన్నింటిని నాటో కూటమిలోకి చేర్చుకుని రష్యాను ఆందోళనకు గురి చేసింది. అప్పటికీ రష్యా తన ఆర్థిక వ్యవస్థను ఓ మేరకు సరిదిద్దుకొని, అంతర్జాతీయంగా తన ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం అమెరికాతో తీవ్రమైన ఘర్షణలోకి దిగింది. అందులోభాగంగా అమెరికా తొత్తు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌పై రిఫరెండం ముసుగుతో యుద్ధానికి దిగి క్రిమియాను కలుపుకొన్నది. అలాగే మధ్యప్రాచ్యంలోని తన ప్రయోజనాల్ని రక్షించుకోవడంలో భాగంగా సిరియాలో అధ్యక్షుడు అసద్ పక్షాన అమెరికా ప్రాయోజిత తిరుగుబాటుదార్లకు వ్యతిరేకంగా యుద్ధం చేస్తోంది. మరోవైపు షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్, బ్రిక్స్ కూటములలో చైనాతో కలసి అమెరికాకు, నాటో కూటమికి వ్యతిరేకంగా రష్యా సైనిక సన్నాహాలు చేసుకుంటోంది. ఇదంతా అమెరికా, రష్యాల మధ్య తీవ్రతరమవుతున్న వైరుధ్యపు వ్యక్తీకరణే.

ప్రముఖ శక్తులైన అమెరికా, యూరోపియన్ యూనియన్, రష్యా, జపాన్‌ల నడుమ ఉన్న



రెండు కోట్ల మందికి మించిన 14 ఏళ్ల లోపు పిల్లలు అమానుష పరిస్థితుల కింద పని చేస్తున్నారు. ప్రపంచంలోని మొత్తం నిరక్షరాస్యులలో సగానికి పైగా భారత దేశంలోనే ఉన్నారు. ఆరోగ్యం, విద్య, రవాణా, తాగు నీరు, సాగునీరు, విద్యుత్తు వీటికి ఇంతకు మునుపు ఇస్తున్న సబ్సిడీలను క్రమపద్ధతిలో ఎత్తివేస్తున్నారు. ఖర్చును రాబట్టే పథకాలను మోసపూరితంగా ప్రవేశపెడుతున్నారు. ఇ.పి.జడ్.లు (ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్స్) విచ్చలవిడిగా వెలుస్తూ ఉండడంతో మహిళలు ఇంతకు ముందుకన్నా అధిక సంఖ్యలో అమానుష పరిస్థితులలో పని చేయడానికి నెట్టబడుతున్నారు. వారిని అక్కడ ఆర్థికంగానూ, లైంగికంగానూ కూడా దోచుకుంటున్నారు.

పాలకవర్గాలు అనుసరిస్తున్న సామ్రాజ్యవాద నిర్దేశిత విధానాల వల్ల సహజ వనరుల్ని హేతువిరుద్ధంగా ఖర్చు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణా ప్రమాణాలను తుంగలో తొక్కి దేశ ప్రయోజనాలను కూడా దెబ్బతీస్తూ పర్యావరణ సమతౌల్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేయబడుతున్నాయి. ప్రమాదకరమైన కాలుష్యాన్ని విడుదల చేసే పరిశ్రమలు, రసాయన పరిశ్రమలు, భూమిని, గాలిని, నీటిని, వాతావరణాన్ని కలుషితం చేస్తుండడం మూలంగా పర్యావరణం ఘోరంగా దెబ్బతినిపోవడానికీ, జీవావరణం (ఎకాలజీ) సంక్షోభానికి దారితీస్తూ, ప్రజల ప్రాణాలకే కాక, చెట్లు, చేమల, జంతువుల, పక్షుల ప్రాణాలను కూడా నిరంతర ప్రమాదంలోకి నెడుతోంది.

సామ్రాజ్యవాదులే నిర్దేశించిన కొత్త విద్యా విధానం ప్రకారం, విద్యారంగానికి సబ్సిడీలు, గ్రాంటులలో కోతలు, విద్యా సంస్థలను నానాటికి ఇంకా ఎక్కువగా ప్రైవేటుపరం చేయడానికి బాటను సుగమం చేశాయి. ఈ క్రమం వల్ల ఇప్పటికే తలకు మించిన భారంగా తయారైన ఫీజులు ఇంకా పెరగనుండడంతో ఈ క్రమం విద్య నేర్చుకోవడానికయ్యే ఖర్చును నిరంతరం పెంచుతోంది. పైగా, కొత్త ఉద్యోగాలు కల్పనకు దారిని పూర్తిగా మూసివేయడం, ప్రైవేటీకరణల వల్ల నానాటికి పెరుగుతున్న నిరుద్యోగం, వీటి వల్ల విద్యార్థి యువజనులకు పూర్తిగా అనిశ్చితమైన భవిష్యత్తు ఎదురవుతోంది. ఆ విధంగా విద్యారంగాన్ని వ్యాపార రంగంగా చేసే క్రమం నానాటికి వేగాన్ని పుంజుకుంటూ ఉండడంతో అది సమాజంలోని బలహీన సెక్షన్లకు విద్య దక్కకుండా చేస్తోంది. ఇప్పటికే బ్రాహ్మణవాద హిందూ భావజాలంతో విద్యా విధానం, విద్యా సంస్థలు నిండి ఉన్నాయి. హిందూ ఫాసిస్టు శక్తులు గద్దె నెక్కడంతో విద్య, విద్యా సంస్థల కాషాయీకరణ, విద్యాలయాలలో విద్యార్థినులపై పితృస్వామిక ఆంక్షలు తీవ్రరూపం దాల్చుతున్నాయి.

సామ్రాజ్యవాద నిర్దేశిత ఎల్‌పిజి విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం వల్ల భారత ఆర్థిక వ్యవస్థ బాగా క్షీణించిపోయింది. మధ్యతరగతి పరిస్థితే కాక, జాతీయ బూర్జువా వర్గంలోని ఒక గణనీయమైన సెక్షన్ పరిస్థితితో సహా భారత ప్రజల జీవన పరిస్థితులు

ధరలను మార్కెట్ నియంత్రణకు వదిలివేసింది. ధరల పెరుగుదలకు తోడుగా సబ్సిడీ, సంక్షేమ కార్యక్రమాలలో కోతలు, ఫాక్టరీ యజమానుల లాకౌట్, ఫ్యాక్టరీ మూసివేత ప్రకటనలూ, లక్షలాది కార్మికుల తొలగింపు, పర్మనెంటు కార్మికుల సంఖ్యలో తగ్గుదల, ఈ స్థానంలో అమానవీయ పరిస్థితిలో క్యాజువల్ వ్యవస్థ కింద కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరగడం, కార్మికుల, ఉద్యోగుల ప్రావిడెంటు ఫండ్ వడ్డీ రేట్లు తగ్గడం, పెరుగుతున్న నిరుద్యోగం, వేతనాలలో కోతలు, సామాజిక సేవల నిధులలో కోతలు లేదా రద్దు, నిజ వేతనాలలో తగ్గుదల, కోట్లాది వ్యవసాయ కార్మికులకు, భూమిలేని, పేద రైతాంగానికి ఉపాధి లేకపోవడం, భరించరాని అప్పుల భారంతో లక్షలాది రైతుల ఆత్మహత్యలు, బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం, రైతాంగం, మురికివాడలలో నివసిస్తున్న శ్రామిక ప్రజల విస్థాపన, కరువు, ఆకలి చావులలో పెరుగుదల – ఇవన్నీ శ్రామిక ప్రజల పరిస్థితిని భరించలేని విధంగా మారుస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం మీద, ప్రత్యేకించి తల్లీబిడ్డల ఆరోగ్యం మీద కూడా వేగంగా పెరుగుతున్న ధరల ప్రభావం భయంకరంగా ఉంది. దీని కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం, టీబీ, మలేరియా, కామెర్ల వంటి సాధారణ వ్యాధులు పేద ప్రజలకు మరణాంతక వ్యాధులుగా మారి ప్రాణాన్ని హరిస్తున్నాయి. అకాల మరణాలు, ముఖ్యంగా శిశువులు, పిల్లలు, గర్భిణీ స్త్రీల మరణాలు చాలా ఎక్కువగా పెరుగుతున్నాయి. దేశీయ అవసరాలను బలిపెడుతూ ఎగుమతులను ప్రోత్సహిస్తూ ఉండడంతో అత్యావశ్యక వినిమయ వస్తువులు సామన్య మానవుడికి అందుబాటులో లేకుండా పోతున్నాయి. ద్రవ్యోల్బణం 1990 దశకంలోనే రికార్డు స్థాయికి చేరుకుంది.

దేశంలో నిరుద్యోగం అతి వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 18 కోట్ల మంది విద్యావంతులైన నిరుద్యోగులున్నారు. ఏటా ఒక కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్న మోడీ ఎన్నికల వాగ్దానం ఈ మూడేళ్ళ కాలంలో అక్షరాలా బూటకమని తేలిపోయింది. ఈ మూడేళ్ళలో మోడీ ప్రభుత్వం కేవలం 2.5 లక్షల ఉద్యోగాలు మాత్రమే కల్పించింది. లక్షలాది ఉద్యోగాలను ఖాళీగా ఉంచి ఉద్యోగులపై తీవ్రమైన పని భారం పెంచింది. ఏటా ఒక కోటీ ముప్పై లక్షల మంది డిగ్రీలు పట్టుకుని ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఉద్యోగాలు కల్పించలేని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలుగా తేలిపోతున్నాయి. ఈ సమస్యను ఇప్పుడు నడుస్తోన్న నయా సరళీకరణ విధానాలు ఇంకా ఉధృతం చేస్తున్నాయి. దీని మూలంగా మార్కెట్‌లో కారుచౌకగా శ్రమశక్తి లభ్యమవుతుండడంతో, ఇది కార్మికుల నిజ వేతనాలలో కోతకు దారితీసింది. సబ్ కాంట్రాక్టులు ఇవ్వడం, ఆటోమేషన్, రేషనలైజేషన్ చర్యల ద్వారా కార్మికులను రిట్రెంచి చేయడం, రిక్రూట్‌మెంట్ మీద, కొత్త ఉద్యోగాల కల్పన మీద నిషేధం, బలవంతపు రిటైర్‌మెంటు పథకాలు – ఇవన్నీ జోరుగా సాగుతున్నాయి. పరిశ్రమలు, గనులు, సేవారంగం – ఇవి రోజు రోజుకు తమ ఉద్యోగులు, కార్మికుల సంఖ్యను తగ్గించి వేస్తున్నాయి.



ఆర్థిక రాజకీయ వైరుధ్యాలు ప్రపంచ మార్కెట్‌కై జరుగుతున్న సునిశిత పోటీ వల్ల తీవ్రతరమయ్యాయి. చాలా కాలం క్రితమే యూరోపియన్ యూనియన్‌కి జవాబుగా అమెరికా కెనడా, మెక్సికోలను కలుపుకొని ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతాన్ని (నాఫ్టా) నెలకొల్పినప్పటికీ ట్రంప్ అధికారంలోకి రాగానే తన ప్రయోజనాలకు అనుకూలంగా ఈ కూటమి ప్రాతిపదికనే మార్చడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. జపాన్ చాలా కాలం క్రితమే ఆస్ట్రేలియా సహకారంతో ఏర్పర్చిన ఎపెక్ (ఆసియా–పసిఫిక్ ఆర్థిక సహకారం)ను కూడా ట్రంప్ తన ప్రయోజనాలకు అనుకూలంగా మార్చాలని ప్రయత్నిస్తున్నాడు.

నేడు దాదాపు ప్రతి పెట్టుబడిదారీ దేశానికి దేశీయ మార్కెట్ రక్షణ విధానం (ప్రొటెక్షనిజం) సాధారణ లక్షణంగా మారిపోయింది. వ్యవసాయ సబ్సిడీలు, ఉక్కు సబ్సిడీలు ప్రత్యేకించి వివాదాస్పద అంశాలుగా మారాయి. డబ్ల్యు.టి.ఓ. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ 'ద్వంద్వ' ప్రమాణాలకు వేదిక అయ్యింది. అంటే సామ్రాజ్యవాద దేశాలు ప్రత్యేకించి అమెరికా, మిగతా ప్రపంచం అంతటికీ 'స్వేచ్ఛా వాణిజ్యాన్ని' నిర్దేశిస్తూ వెనుకబడిన దేశాల నుండి వచ్చే సరుకులపై దిగుమతి సుంకాలను విధిస్తున్నాయి. అదే సమయంలో తమ దేశీయ మార్కెట్ రక్షణ విధానాన్ని అమలు చేస్తున్నాయి.

ప్రముఖ సామ్రాజ్యవాద శక్తులే కాక పెట్టుబడిదారీ పునరుద్ధరణ తర్వాత చైనా కూడా ప్రపంచ రాజకీయాల్లో మరో ముఖ్యమైన మొనగాడుగా ముందుకొచ్చింది. చైనా సోషల్ సామ్రాజ్యవాద దేశంగా నూతనంగా ఆవిర్భవించి సామ్రాజ్యవాద వ్యవస్థలో భాగం కావడంతో ప్రపంచంలో నూతన ధృవీకరణలు వేగం పుంజుకున్నాయి. 30 లక్షల మంది గల అతి పెద్ద సాయుధ బలగంతో, 12 లక్షల పారా మిలిటరీ బలగాలతో ప్రస్తుత ప్రపంచంలో చైనా ప్రముఖ మిలిటరీ శక్తిగా ఉంది. నేడు ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మిలిటరీ బడ్జెట్ ఉన్న చైనా పెద్దయెత్తున తన సాయుధ బలగాలను ఆధునీకరించింది. అది 2050 నాటికి ప్రపంచంలో అగ్రశ్రేణి సైనిక శక్తిగా తయారు కావడానికి ఏటా ఏడు శాతానికి సైనిక బడ్జెట్‌ను పెంచేసింది. చైనా తన దేశ కార్మిక–కర్షక తదితర పీడిత ప్రజలతో పాటు ప్రపంచ ప్రజలను, ప్రత్యేకించి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రజలను దోచుకోవడం ద్వారా ఆర్జించిన సూపర్ గుత్త లాభాల భారీ ద్రవ్య నిల్వలు దాని ప్రపంచాధిపత్య వ్యూహానికి శక్తివంతమైన వనరుగా ఉన్నాయి. దీంతో అది చమురు, సహజవాయువులు సమృద్ధిగా గల 250 చిన్న ద్వీపాలు, పగడాల దీవులతో కూడిన మొత్తం స్ప్రాట్లీ ద్వీప సముదాయంపై తనకే అధికారం ఉందని అనడంతో ఇది ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, తైవాన్, బ్రూనెయ్ వంటి తూర్పు ఆసియా దేశాలతో సంఘర్షణలకు కారణమైంది. ఇది పసిఫిక్ ప్రాంతంలో తనకు సవాలుగా మారడంతో పై తూర్పు ఆసియా దేశాల పక్షం వహిస్తూ అమెరికా చైనాను నిలువరించేందుకు పసిఫిక్ కేంద్రిత

వ్యూహాన్ని రూపొందించుకుంది. చైనా ఆఫ్రికాలోని అనేక దేశాలను దోపిడీ, పీడనలకు గురిచేస్తూ ఆయా దేశాల సోకాల్డ్ సార్వభౌమాధికారానికి సైతం ముప్పుగా మారింది. అక్కడి ప్రకృతి వనరులను విచ్చలవిడిగా కొల్లగొడుతుండడంతో ఇప్పటికే అది అనేక ప్రాంతాలలో ప్రజల నిరసనను ఎదుర్కొంటోంది. దాదాపు 20 పైగా అరబ్బు దేశాలలోని సహజ వనరులను, మార్కెట్లను కొల్లగొడుతున్నది. ఆసియాలో, ప్రత్యేకించి దక్షిణ, పశ్చిమ, ఆగ్నేయ, తూర్పు ఆసియా దేశాలలో తన పట్టును పెంచుకోవడం కోసం బృహత్తర "సిల్క్ రోడ్" (ఒన్ బెల్ట్–ఒన్ రోడ్) పథకంతో అమెరికా ప్రపంచాధిపత్యాన్ని సవాలు చేస్తోంది. అది "చైనీయ లక్షణాలతో కూడిన సోషలిజాన్ని" జి జిన్‌పింగ్ ఆలోచనా విధానంతో ప్రపంచ ప్రజలను మోసగించే విఫలయత్నం చేస్తూ క్రూరమైన, అమానవీయ పద్ధతులలో తన సామ్రాజ్యవాద దోపిడీ కొనసాగిస్తూ ప్రపంచ మార్కెట్‌పై ఆధిపత్యం కోసం అమెరికాతో పోటీ పడుతూ ప్రపంచ ప్రజలకు శత్రువుగా మారింది.

మధ్యఆసియా, తూర్పు యూరప్ ప్రాంతాలు అమెరికా, రష్యా–చైనాలకూ మధ్య కుక్కలకాట్లాట వంటి పోటీకి కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి, ఇరాక్, సిరియా, యెమెన్ తదితర గల్ఫ్ దేశాలలో, కుర్దు ప్రాంతంలో కొనసాగుతున్న గెరిల్లా యుద్ధాలను, ప్రజా పోరాటాలను ఆసరా చేసుకొని తమ సామ్రాజ్యవాద ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి అవి నిరంతరం ఘర్షణలను రాజేస్తూ, సైనిక, వైమానిక దాడులు నిర్వహిస్తూ ఆ ప్రాంతాల్ని వల్లకాడులుగా మార్చివేశాయి.

ఆ విధంగా ప్రపంచ పునర్విభజన కోసం సామ్రాజ్యవాద శక్తులు పోటీపడుతూ, కుమ్మక్కవుతూనే, అదే సమయంలో పీడిత జాతుల, ప్రజల పోరాటాల్ని అణచే విషయంలో ఐక్యంగానే ఉంటున్నాయి. అందుకనే ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, సిరియా తదితర దేశాలపై అమెరికా నేతృత్వంలో జరిగిన క్రూరమైన దాడుల విషయంలో గానీ, పీడిత దేశాలపై వ్యాపార సంబంధమైన పెట్టుబడి మదుపు పద్ధతులు (ట్రిమ్స్), వ్యాపార సంబంధ మేధోపర ఆస్తి హక్కులు (ట్రిప్స్), సుంకాలు, వ్యాపారం, సేవా రంగాలలో సాధారణ ఒప్పందం (గాట్స్) వంటి వాటిని రుద్దడంలో గానీ ( ఆ తర్వాత ఈ ఒప్పందాలే డబ్ల్యుటిఓ ఏర్పాటుకు దారితీశాయి) లేదా ఐ.ఎం.ఎఫ్, ప్రపంచబ్యాంకు, ఏ.డి.బి. ఎన్.ఐ.జి.ఏ., ఐ.ఎఫ్.సి., ఐ.డి.ఏ. (ఇవి కేవలం అమెరికా సామ్రాజ్యవాద సాధనాలు కాదు, మొత్తంగా అంతర్జాతీయ పెట్టుబడికి, సామ్రాజ్యవాదానికి సాధనాలు) మొదలైన వాటి విషయంలో గానీ వివిధ సామ్రాజ్యవాద శక్తుల మధ్య కుమ్మక్కు అనేదాన్ని రోజురోజుకీ ప్రపంచ పునర్విభజన కోసం వారి మధ్య పెరుగుతున్న పోటీలో భాగంగానే అర్థం చేసుకోవాలి.

అయితే, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభమూ, ప్రతి ఒక్క సామ్రాజ్యవాద దేశంలోని



వీధుల్లో చిల్లర వ్యాపారాలు చేసుకునేవారు (హాకర్లు), రిక్షా డ్రైవర్ల వంటి అర్ధ శ్రామిక వర్గ శ్రేణులు పెరిగిపోతున్నాయి. రిట్రెంచిమెంటు ఇంకా పెరగబోతోందనే భయం, వేతన స్థంభన, ధరల పెరుగుదల, "స్వర్ణ కరచాలనం" పేరిట బలవంతపు "ఉద్యోగ విరమణ" సబ్సిడీలతో సహా సామాజిక సంక్షేమ పథకాలలో కోత, పని భారం పెంపు, కార్మిక సంఘ కార్యకలాపాలపై నానాటికి పెరుగుతున్న నిర్బంధ చర్యలు వీటి మూలంగా ఉపాధ్యాయులు, విద్యుత్ రంగ కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగులకు చెందిన ఇతర సెక్షన్లు నానాటికి మరింతగా మనోవేదనకు, అభద్రతా భావానికి గురవుతున్నారు. డాక్టర్లు, కళాశాలల, విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీలేదు.

భారత పాలక వర్గాలు సామ్రాజ్యవాదులు నిర్దేశించిన నూతన పారిశ్రామిక ఆర్థిక, వాణిజ్య విధానాలను నిరంతరం అనుసరిస్తూ ఉండడం వల్ల, లఘు, మధ్యస్థ స్వదేశీ పరిశ్రమలు పెద్ద సంఖ్యలోనే మూసివేయబడుతున్నాయి లేదా ఖాయిలా పడుతున్నాయి. ఉదాహరణకు, 1985 నాటికి ఇటువంటి పరిశ్రమలలో 1,30,000 మించిన వాటిని ఖాయిలా పడ్డ పరిశ్రమలుగా గుర్తించారు. 2001 ఫిబ్రవరి నాటికి అటువంటి యూనిట్లలో 40% (అంటే దాదాపుగా 52 వేలు) మూసివేయబడ్డాయి లేదా జాడే తెలియకుండా పోయాయి. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు తమ విధానాల అమలులోనూ, ఆంక్షలను విధించడంలోనూ అన్ని హద్దులను దాటి లఘు వినిమయ వస్తువుల పరిశ్రమలతో సహా అన్ని పరిశ్రమలలోనూ సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి చొరబాటుకు తలుపులన్నింటిని బార్లా తెరిచాయి. బ్యాంకు రుణాల మంజూరుపై ఆంక్షలు విధించాయి. కొత్త జౌళి విధానం మూలంగా, లక్షలాది చేనేత మగ్గాలు, మర మగ్గాల యూనిట్లు మూతబడ్డాయి. తద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది నేత కార్మికులు వీధిన పడ్డారు. ఈ క్రమం లఘు, మధ్యస్థ పెట్టుబడిదారీ శక్తులలో కొన్ని సెక్షన్లను కూడా దెబ్బతీసింది. మోడీ ప్రభుత్వ పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ పన్ను ద్వారా వీరి స్థితి మరింతగా దిగజారిపోయింది. కేవలం బహుళజాతి సంస్థల, వారి దళారీల ఉత్పత్తులు, వ్యాపార శాఖలే దేశమంతటా రాజ్యమేలే స్థితి ఏర్పడింది.

రూపాయి విలువ తగ్గిపోతుండడంతో దిగుమతులు ప్రియమై పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ సిలిండర్లూ, ఎరువులు, రోజువారీ అవసరాలు, బియ్యం, గోధుమలు, పప్పులు, నూనె, బంగాళాదుంపలు, ఉల్లిపాయ, కూరగాయలూ మొదలయిన ఆహార దినుసుల నిత్య జీవితావసర వస్తువుల ధరలు ఆకాశానికి ఎగబాకిపోతూ ఉండడంతో ప్రజలలోని అన్ని సెక్షన్ల, ప్రత్యేకించి పేద, మధ్య తరగతి సెక్షన్ల జీవన పరిస్థితులు మరింత దారుణంగా తయారవుతున్నాయి. యూపీఏ–2 ప్రభుత్వం ప్రతీ నెలా డీజిల్ ధర 50 పైసలు పెరుగుతుందని ప్రకటించింది. దీనినే ప్రస్తుత మోడీ ప్రభుత్వం కొనసాగించడం మాత్రమే కాకుండా చమురు, సహజ వాయువు

చర్యకు దూకుడుగా పూనుకున్నాడు. దీంతో అమెరికా, యూరప్‌లలోని రిటైల్ వ్యాపార భారీ సంస్థలు భారత మార్కెట్‌లోకి ప్రవేశించాయి.

ప్రస్తుతం మోడీ హయాంలో దేశంలోని ఖనిజ సంపదను దోచుకునేందుకు పెద్ద పరుగు సాగుతోంది. ఇందుకోసం వివిధ రాష్ట్రాలలో ప్రత్యేకించి, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలలో లక్షల కోట్ల రూపాయల ఎంఓయులపై సంతకాలు జరిగాయి. ఎస్ఇజడ్‌లు, గనుల తవ్వకాలు, భారీ డ్యాములు, థర్మల్ ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, ఎక్స్‌ప్రెస్ హైవేలు, ఓడరేవులు, బుల్లెట్ ట్రెయిన్లు, రియల్ ఎస్టేట్‌లు, హైటెక్ పార్కులు, టైగర్ ప్రాజెక్టులు తదితర అభయారణ్యాలు వంటి పలు సామ్రాజ్యవాద ప్రాయోజిత పథకాల వల్ల ఈ దేశ మూలవాసుల, రైతుల విస్థాపన సమస్య మునుపెన్నడూ లేనంత తీవ్ర స్థాయికి చేరుకుంది. ఫలితంగా గత కొద్ది సంవత్సరాలలో పది కోట్ల మంది ప్రజలు నిర్వాసితులయ్యారు. ఇది ప్రజల జీవన్మరణ సమస్యగా మారింది. నిజానికి నిర్వాసిత సమస్య భూమి సమస్యకు ఒక వ్యక్తీకరణ. భూమి సమస్య నూతన ప్రజాస్వామిక విప్లవానికి ఇరుసుగా ఉన్న వ్యవసాయ విప్లవంలో అంతర్భాగం.

అనేక రహస్య పత్రాలను వికీలీక్స్ అనే సంస్థ ఇంటర్నెట్‌లో లీక్ చేసిన వ్యవహారం, ప్రతిపక్షాల నుండి పెద్దగా వ్యతిరేకత లేకుండా ప్రభుత్వం మోన్‌సెంటో, వాల్‌మార్ట్‌ల ప్రయోజనాల కొరకు ఎవర్ గ్రీన్ అగ్రిమెంట్ ఒప్పందాలు చేసుకోవడం, భోపాల్ దుర్ఘటన బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించకుండా, 26 ఏళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత దోషులకు అతి స్వల్ప శిక్షలు విధిస్తూ, అసలు నేరస్తుడైన వారెన్ ఆండర్‌సన్‌ను దేశం విడిచివెళ్లేలా సహాయం చేయడం, అణు లయబిలిటీ బిల్లును ఆమోదించడం భారత పాలకవర్గ పార్టీల దళారీ స్వభావాన్ని చాటిచెబుతున్నాయి.

దేశంలో ఒకదాని వెన్నంటి మరో కుంభకోణం పాలకుల అసలు రంగును బహిర్గతం చేశాయి. వాస్తవానికి కుంభకోణాలను లేదా ముడుపుల చెల్లింపులను విడివిడి సంఘటనలుగా చూడలేం. పాలకవ్యవస్థ, అధికార యంత్రాంగం, న్యాయవ్యవస్థ అంతా సంపదలను పోగువేయడంలో తలమునకలైనాయి. ఈ ఘటనలను విడిగానో లేదో ఏదో ఒక పార్టీకీ, వ్యక్తికీ పరిమితం అయిన విషయంగానో చూసే పరిస్థితి లేదనే విషయం సుస్పష్టం. ఇది ఈ దోపిడీ వ్యవస్థ సహజ లక్షణంగా మారింది. దేశ చరిత్రలోనే అతి పెద్ద కుంభకోణంగా ముందుకు వచ్చిన ఒక లక్షా 76 వేల కోట్ల రూపాయల 2జి స్పెక్ట్రమ్ కుంభకోణం కేసును సాక్ష్యాలు లేవనే సాకుతో ఇటీవల కోర్టు కొట్టివేయడం ఇందులో భాగమే.

ఈ కొత్త ఆర్థిక విధానాల వల్ల కార్మికవర్గం, రైతాంగాల పరిస్థితులే కాక, ప్రజలలోని ఇతర శ్రమజీవి సెక్షన్ల పరిస్థితులు కూడా నానాటికి మరింత దారుణంగా తయారువుతున్నాయి.



సంక్షోభమూ నానాటికి ఇంకా ఘోరంగా తయారవుతున్నాయి. ఈ ఆర్థిక, ద్రవ్య, రాజకీయ సంక్షోభం సామ్రాజ్యవాద రాజ్యాలను, ప్రపంచాన్ని తిరిగి విభజించి పంచుకొని, తమ తమ ముడి పదార్థాల, చౌకశ్రమల వనరులను, మార్కెట్లను, పెట్టుబడి క్షేత్రాలను, ప్రభావ ప్రాంతాలను విస్తరించుకొనే దిశలోకి నిరంతరం నెడుతోంది. సామ్రాజ్యవాద రాజ్యాల నడుమ నిత్యమైన సౌహార్దపూరిత సంబంధాలుగా కనబడుతున్నవి సామ్రాజ్యవాద రాజ్యల నడుమ బలాబలాల్లో పైకి కనిపించని మార్పులు జరిగిన తర్వాత అంతిమాన తెగిపోతాయి.

ఔట్ సోర్సింగ్ ద్వారా, జపాన్, చైనాల వంటి కొన్ని దేశాల నుండి మితిమీరి అప్పులు చేయడం వల్ల, రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలం నుండి అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ యుద్ధ ఆర్థిక వ్యవస్థగా మారిపోవడం వల్ల, నిరంతరం యుద్ధాలలో, ప్రత్యేకించి, ఇరాక్, అఫ్ఘనిస్తాన్ యుద్ధాల ఊబుల్లో దాదాపు ఒకటిన్నర దశాబ్దం పాటు పీకలదాకా కూరుకుపోవడం వల్ల దాని వనరులన్నీ హరించుకుపోతుండడంతో అది ఆర్థికంగా, రాజకీయంగా, వ్యూహాత్మకంగా బలహీనపడింది. ఈ స్థితిలో అది తన మిత్ర దేశాలను రాజకీయంగా, సైనికంగా మునుపటి వలే తన పక్షాన నిలబెట్టుకోలేకపోతోంది. ఈ పరిణామంలో భాగంగానే గతంలో అమెరికాపై ఆధారపడిన టర్కీ, ఫిలిప్పైన్స్ వంటి దేశాలు క్రమంగా దానికి దూరమవుతున్నాయి. ఆర్థిక రంగంలో అమెరికాకు, ఇయుకు మధ్య పెరుగుతున్న పోటీ రీత్యా, తన ఆర్థిక సంక్షోభ పరిస్థితుల రీత్యా నాటో కూటమి కోసం గతంలో లాగా తాను అత్యధిక నిధుల్ని కేటాయించలేకపోతున్నది. ఈ స్థితిలో అది నాటో కూటమిని సమైక్యంగా ఉంచలేకపోతోంది. బలహీనపడుతున్న అమెరికా సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని పునరుద్ధరించేందుకు అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ప్రపంచ శాంతికి పెనుముప్పుగా మారుతున్నాయి.

ప్రపంచ పెట్టుబడిదారీ విధాన సంక్షోభం పలు సందర్భాల్లో ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని తీవ్రతరం చేయడమే గాక, స్థానిక యుద్ధాలకు దారితీసింది. సామ్రాజ్యవాదం ఉన్నంత వరకూ యుద్ధాలు అనివార్యమని 20, 21వ శతాబ్దాలలో చరిత్ర రుజువు చేసింది. 20వ శతాబ్దపు ప్రథమార్ధ భాగంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలూ సామ్రాజ్యవాదుల మధ్య ప్రపంచాధిపత్యం కోసం, దోపిడీ వాటాల కోసం జరిగిన యుద్ధాలే. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రెండు అగ్రరాజ్యాల (అమెరికా, మునుపటి సోవియట్ యూనియన్) మధ్య కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్‌వార్)లో భాగంగా అభివృద్ధి చెందిన, వెనుకబడిన దేశాల్లో జరిగిన అత్యధిక యుద్ధాలలో అవి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ భాగం అయ్యాయి. 1945-1990 మధ్య ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో కనీసం 125 స్థానిక యుద్ధాలూ, అంతర్యుద్ధాలూ, సాయుధ ఘర్షణలూ జరిగాయి. వీటిలో నాలుగు కోట్ల మంది ప్రజలు

చనిపోగా, కోట్లాది ప్రజలు క్షతగాత్రులయ్యారు. వీటిలో జరిగిన ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తే అది రెండవ ప్రపంచ యుద్ధపు మొత్తం లెక్కల కంటే ఎంతో అధికంగా ఉంటుంది.

1990ల నుండి ఇటువంటి యుద్ధాలు మరెన్నో చోటు చేసుకున్నాయి. మధ్య ఆసియాలో 1991లో ఇరాక్‌పై అమెరికా దురాక్రమణ యుద్ధం, 1992లో బోస్నియా, హెర్జిగోవినా, కొసావోలలో సెర్బియా ద్వారా రష్యా సామ్రాజ్యవాదులు రగిలించిన యుద్ధం-అమెరికా జోక్యం, 1999లో యుగోస్లావియాపై, 2001లో ఆఫ్ఘనిస్తాన్‌పై, 2003లో ఇరాక్‌పై నాటో దురాక్రమణ యుద్ధాలు, అమెరికా సామ్రాజ్యవాదుల పూర్తి మద్దతుతో పాలస్తీనా, లెబనాన్ వంటి దేశాలపై ఇజ్రాయెలీ జియోనిస్టు విస్తరణవాదులు సాగించిన నరమేధాలు, ఉత్తర ఆఫ్రికాలో సెంట్రల్ లేక్స్ ప్రాంతంలో - అంటే మునుపటి జైరి, కాంగో-బ్రెజ్‌విల్లీ, సూడాన్ మొదలైన దేశాల్లో దోపిడీ వాటాల కోసం ఫ్రాన్స్, అమెరికా సామ్రాజ్యవాదులు రాజేసిన యుద్ధాలు, ఉగాండా, రువాండా, ఇథియోపియాలలో అమెరికా రాజేసిన యుద్ధాలు, చెచెన్యాపై రష్యన్ జాత్యహంకార యుద్ధం లక్షలాది ప్రజలను పొట్టనబెట్టుకున్నాయి. ఒక్క ఇరాక్‌లోనే అమెరికా టెర్రరిజం 15 లక్షల మంది ప్రాణాలను బలిగొంది. ఇందులో 1991-2002 మధ్యకాలంలో ఏడు లక్షల మంది పిల్లలను బలిగొంది. 2003-2006 మధ్యకాలంలో ఆహుతైన ఆరు లక్షల 55 వేల ప్రజలు ఉన్నారు. గ్వాంటనామో బేలోని, అబూ ఘురిబ్‌లోని ఖైదీలపై అమెరికా సైన్యం సాగిన చిత్రహింసల ఉదంతాలు ప్రపంచాన్ని కుదిపివేశాయి. ఈ 21వ శతాబ్దంలో అమెరికా సైన్యం కుట్రపూరితంగా హొండూరాస్, ఉక్రెయిన్, ఈజిప్టులలో సాగించిన సైనిక తిరుగుబాట్లలో; బ్రెజిల్‌లో పార్లమెంట్ కుట్ర; అమెరికా మిత్ర కూటమి 20 దేశాలలో కొనసాగించిన సైనిక జోక్యాల కారణంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా 3 కోట్ల 20 లక్షల మంది ముస్లిము ప్రజల మరణాలకు దారితీసింది. ఆఫ్రికాలో సెక్యులర్, ధనిక దేశమైన లిబియాను ధ్వంసం చేసి, ఒకప్పుడు ప్రపంచంలో ప్రవాసులకు అత్యధికంగా ఆశ్రయాన్ని కల్పించిన ఆ దేశంలోని సగానికి పైగా జనాభాను విస్థాపితం చేసింది. అమెరికా తన దేశంలోని ప్రజల సంక్షేమాన్ని సైతం పక్కన బెట్టి, పెరిగిపోయిన ఇజ్రాయిల్ ఖర్చులను పూడ్చేందుకు దీర్ఘకాల ప్రాతిపదికన 40 ట్రిలియన్ డాలర్లు చెల్లించడం, ముస్లిములను ఊచకోత కోయడం కోసం ట్రిలియన్ల (వందల వేల కోట్ల) డాలర్లను 'వార్ ఆన్ టెర్రర్' (వార్ ఆన్ ముస్లిమ్స్) పేరుతో ఖర్చు చేస్తూ పేదల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం వల్లా పేదరికంలో మగ్గుతున్న అమెరికా పౌరులు సంవత్సరానికి 17 లక్షల మంది మరణిస్తున్నారు. (Dr. Gideon Polya Mendacious War Criminal Obama's Final Speech To The UN General Assembly, సెప్టెంబర్ 24, 2016, 3వ పేజీ, 6వ పాయింట్).

సిరియాలో బషర్ అల్ అసద్ ప్రభుత్వాన్ని కూలదోయడం కోసం ఐదు సంవత్సరాలకు



పడిపోయింది. అది 2013లో రికార్డు స్థాయిలో 54-55 రూపాయలకు 2018లో 64-65 రూపాయలకు పడిపోయింది.

కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ సామ్రాజ్యవాద అప్పులు, పెట్టుబడులపై ఆధారపడిన వ్యవస్థగా మారిపోయింది. దేశంలోకి ప్రవహిస్తున్న పోర్ట్‌ఫోలియో పెట్టుబడి మదుపులు పెద్దెత్తున పెరిగిపోయి దేశ ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం వహిస్తున్నాయి. ఇటువంటి స్పెక్యులేటివ్ పెట్టుబడుల ద్వారా సామ్రాజ్యవాదులు, వారి దేశీయ దళారీలు సూపర్ లాభాలు గడిస్తున్నారు.

యు.పి.ఎ.-1, 2 ప్రభుత్వాలు బిజెపి వాజ్‌పేయి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వశాఖను రద్దు చేసినట్లు అవి నాటకం ఆడినప్పటికీ అనేక రంగాల్లోకి సామ్రాజ్యవాద పెట్టుబడికి ప్రవేశం కల్పించాయి. ప్రధాన విమానాశ్రయాల నిర్మాణంలో విదేశీ పెట్టుబడికి అనుమతి ఇవ్వడం, బొగ్గు గనుల రంగంలో నూటికి నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం, విదేశీ బ్యాంకులు, బీమా కంపెనీలకు దేశంలో పూర్తి అవకాశం కల్పించడం, అమిత లాభాలు తెచ్చిపెట్టే పబ్లిక్ రంగ పరిశ్రమల వాటాల్ని సైతం కారుచౌక ధరలకే అమ్మివేయడం, పలు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించడం, రవాణా, కమ్యూనికేషన్ రంగాల ప్రైవేటీకరణ, జాతీయ రహదారుల, పోర్టుల, జల రవాణా నిర్మాణ పథకాలు ఇందులో భాగమే. రాష్ట్ర ప్రభుత్వాలతో నేరుగా లావాదేవీలు జరుపుకోవడానికి అనుమతి ఇవ్వడంతో హైటెక్ పార్కులు, హైటెక్ నగరాలు, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదులు నేరుగా అప్పులు మంజూరు చేస్తున్నారు. వాజ్‌పేయి ప్రభుత్వం ఏ భారత చట్టమూ చెల్లనీ, సామ్రాజ్యవాదుల ఇష్టారాజ్యంగా ఉండే ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ఎస్ఇజడ్) ఏర్పాటు పథకాన్ని ముందుకు తెచ్చింది. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం 260 ఎస్ఇజడ్‌లకు ఆమోదం తెలిపింది. ఎస్ఇజడ్‌లకై సామ్రాజ్యవాదులకు, భారత దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గానికి భూమిని కట్టబెట్టడం కోసం ప్రభుత్వం లక్షలాది ఎకరాల అతిసారవంతమైన వ్యవసాయ భూములను కారుచౌక ధరలతో గుంజుకోవడమనే భారత చరిత్రలోనే అతి పెద్ద భూమి దోపిడీ ఇప్పుడు నడుస్తోంది. యు.పి.ఎ.-2 ప్రభుత్వంలో అణు ఇందన ఒప్పందాలు, మైనింగ్ పాలసీ, విత్తన చట్టం, విద్యా బిల్లు, రిటైల్ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగ 'నవరత్న' పరిశ్రమలను అమ్మి వేయడం, జీవిత బీమా కంపెనీలో విదేశీ పెట్టుబడులు పెంచడం, షేర్ మార్కెట్‌లో 25 శాతం షేర్లు ఓపెన్ మార్కెట్‌లో ఆయా కంపెనీలు విడుదల చేయాలనే ప్రభుత్వ నియమం ద్వారా మన దేశాన్ని సామ్రాజ్యవాదుల చొరబాటుకు ఎన్నడూ లేని విధంగా వీలు కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రిటైల్ వ్యాపారంలో విదేశీ పెట్టుబడికి అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకించిన మోడీ ఇప్పుడు తన హయాంలో ఇదే

ద్వారా భారత మార్కెట్ ద్వారాలన్నింటిని తెరిచారు. రోజువారీ జీవితంలో ఉపయోగించే వందలాది వస్తువులపై సమస్త దిగుమతి సుంకాలను రద్దు చేశారు. సామ్రాజ్యవాద బ్యాంకుల ప్రవేశంపై ఉన్న ఆంక్షలనన్నిటినీ ఎత్తివేశారు. వ్యవసాయ రంగంలోకి, దీని అనుబంధ రంగంలోకి సామ్రాజ్యవాద కంపెనీలు, దేశంలోని కార్పొరేట్ కంపెనీలు విస్తృతంగా చొచ్చుకువచ్చే విధానాలను అవలంబిస్తున్నారు. అంతేకాక సమ్మెలను స్థంభింపజేసి, నిషేధించడానికి కొత్త కార్మికచట్టాన్ని ఆమోదించి, అమలు చేయడం మొదలెట్టారు. సామ్రాజ్యవాదులకు, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదులకు భారత మార్కెట్లలోకి ప్రవేశించడానికి స్వేచ్ఛను సమకూర్చి పెట్టడంలో వారికి ఎంతో విధేయులైన దళారులుగా పనిచేస్తూ ఈ విషయంలో గత ప్రభుత్వాల నన్నిటిని తలదన్నే వారుగా నిల్చారు. అందువల్లనే కారుచౌకగా దొరికే మన శ్రమను, భూమిని, ముడి సరుకులను, మౌలిక సదుపాయాలను, ప్రజల పొదుపు మొత్తాలను తదితర భారత వనరులను బాహాటంగా దోచుకోవడానికి సామ్రాజ్యవాదులకు అవకాశం కల్పించారు. ప్రతి వ్యాపారంలోనూ అనేకానేక రాయితీల నివ్వడంతో పాటు వారు భారీ లాభాలను అందించే భీమా రంగంలోకి ప్రవేశించేందుకు సైతం సామ్రాజ్యవాదులకు స్వాగతం పలికారు.

రాయితీల పేరుతో ప్రజాధనాన్ని కార్పొరేట్ ఘరానాలకు దోచిపెడుతున్నారు. కేవలం 2015-16లోనే కార్పొరేట్ కంపెనీలకు 6.11 లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇచ్చారు. 2004 నుంచి 2015-16 మధ్య 12 సంవత్సరాల కాలంలో ఈ విధంగా కార్పొరేట్ కంపెనీలకు మొత్తం 50 లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇచ్చారు. కేవలం ఈ ఆర్థిక సంవత్సరం 2017-18లోని మొదటి ఆరు వారాల్లోనే ఈ కంపెనీలకు 55,356 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారు. గత పది సంవత్సరాల్లో (2007-2017) ప్రభుత్వ బ్యాంకులు మొత్తం 3.60 లక్షల కోట్ల రూపాయల కార్పొరేట్ పన్నులను రద్దు చేశాయి. పెద్ద కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు, పేద, మధ్య తరగతి ప్రజల మూపుల మీద ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారం, భారీ విదేశీ రుణ మొత్తం, పెరుగుతున్న ద్రవ్య లోటు, పోలీసు, సైనిక, నిఘా విభాగాల భారీ ఖర్చు, ప్రభుత్వ రంగ కంపెనీ వాటాలను భారతీయ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అమ్మివేయడం, భారత, విదేశీ పెద్ద కార్పొరేషన్ల ప్రయోజనాలకు అనుగుణంగా మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు ప్రాధాన్యత నివ్వడం, నిరంతర రుణ ప్రొక్యూర్‌మెంట్ బాండ్ల జారీ మొదలయిన దివాళాకోరు నయా ఉదారవాద చర్యల వల్ల దేశంలో ఆర్థిక సంక్షోభం మరింతగా తీవ్రతరమయ్యింది.

డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ నానాటికీ పడిపోతూ వస్తున్నది. 1991 జనవరిలో ఒక డాలర్‌కు 18-20 రూపాయల విలువ ఉండగా 1995 మే నాటికి అది 31-40 రూపాయలకు 2003 సంవత్సరంలో అది 48-50 రూపాయల రికార్డు విలువకు



పైగా అమెరికా సామ్రాజ్యవాదుల నాయకత్వంలో సాగిన దాడుల ఫలితంగా 5 లక్షల మంది ప్రజలు మరణించారు, దాదాపు 20,00,000 మంది గాయపడ్డారు. ఒక కోటి 20 లక్షల మంది ఈ యుద్ధం వల్ల విస్థాపితులయ్యి పక్కనున్న దేశాలకు, యూరప్ దేశాలకు వలస పోయారు. శాంతి-సహనాలతో, అనేక ప్రాచీన విశ్వాసాలతో కూడిన తెగలు శాంతియుత సహజీవనం చేసిన ఆ సెక్యులర్ సమాజం ధ్వంసమై పోయింది. గత దశాబ్దంన్నర కాలంగా ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, సిరియా తదితర దేశాల్లో సాగుతున్న సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధాల ఫలితంగా లక్షలాది మంది చనిపోయి, లక్షలాది మంది గాయపడి, మరెన్నో లక్షల మంది పక్క దేశాలకు, యూరప్ దేశాలకు వలస పోవడం పెరుగుతోంది.

## అమెరికా సామ్రాజ్యవాదం - ప్రపంచ ప్రజల ప్రప్రథమ శత్రువు

ఈ విధంగా గతంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం లాగానే, అమెరికన్ సామ్రాజ్యవాదం యుద్ధాల ద్వారానే ప్రపంచవ్యాప్తంగా సంపదలను దోచుకున్నది. రెండు ప్రపంచ యుద్ధాలలోనూ అమెరికా గుత్త సంస్థలు భారీయెత్తున ఆయుధ సామగ్రిని అమ్ముకొని ఊహించని లాభాలు సంపాదించాయి. ఈ విధంగానే అమెరికా పెట్టుబడిదారీ ప్రపంచంలో సామ్రాజ్యవాద అగ్రరాజ్యంగా, ఆధిపత్య శక్తిగా మారింది. అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ యుద్ధ ఆర్థిక వ్యవస్థగా మారడంతో యుద్ధాలపైనే దాని కేంద్రీకరణ అధికంగా ఉన్నది. సెప్టెంబర్ 11 ఘటనలకు మునుపు అమెరికా వార్షిక సైనిక బడ్జెట్ 350 బిలియన్ డాలర్లుగా ఏళ్ల తరబడి నిలకడగా ఉండేది. అది ఆ తర్వాత బాగా పెరిగిపోయి అమెరికన్ బడ్జెట్‌లో సగాని కంటే అధిక భాగాన్ని ఆక్రమించింది.

ప్రస్తుతం అమెరికా ఆర్థిక ఆధిపత్యం క్షీణించినప్పటికీ, దాని రాజకీయ అధిపత్యానికి చుక్కెదురైనప్పటికీ తన సర్వాధిపత్యం కింద ఒక 'నూతన ప్రపంచ వ్యవస్థ'ని సైన్యం ద్వారా, నేటికీ ఉన్న దాని ఆర్థిక ఆధిక్యత ద్వారా నెలకొల్పడానికి అది మరింతగా బరితెగించి కృషి చేస్తూ ఉంది. అగ్రరాజ్యంగా సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత మిగిలిన సామ్రాజ్యవాదుల మధ్య అంతర్గత వైరుధ్యాలు తీవ్రతరం అవుతున్న పరిస్థితిలో ఇతర సామ్రాజ్యవాద దేశాలు ప్రత్యక్షంగా దురాక్రమణ యుద్ధాలకు సిద్ధంగా లేని పరిస్థితిలో అమెరికా అగ్రరాజ్యం ప్రజల సమరశీల, న్యాయ పోరాటాల్ని రక్తపుటేరుల్లో ముంచడానికి భయంకరమైన పథకాల్ని రచిస్తూ పన్నాగాలు పన్నుతోంది.

ప్రపంచ మార్కెట్‌లో తన స్థానాన్నీ, పీడిత దేశాలపై తగ్గిపోతున్న తన అధిపత్యాన్నీ రక్షించుకోవడం కోసం అమెరికా సామ్రాజ్యవాదం ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, లిబియా, సోమాలియా, మాలిలలో చేసినట్లు దురాక్రమణ యుద్ధాల్ని చేపడుతోంది. ఇరాన్, ఉత్తర కొరియా, క్యూబా, సూడాన్, యెమెన్, వెనిజులా, ఈక్వడార్, బొలివియా, అర్జెంటీనా, పరాగ్వే

ఇంకా కొన్ని దేశాల విషయంలో అది జోక్యానికీ, దాదాగిరికీ, వెన్నుపోట్లకీ, బ్లాక్ మెయిలింగ్‌కీ పాల్పడుతోంది. కొలంబియాలో చేసినట్లుగానే అది పీడిత ప్రజల, జాతుల విప్లవ పోరాటాల్ని నేరుగా అణగదొక్కుతోంది. ఇజ్రాయెల్ వంటి తొత్తు ప్రభుత్వాల్ని ఉపయోగించుకొని పాలస్తీనా జాతి న్యాయమైన పోరాటాల్ని అణగదొక్కుతోంది.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలపై వెన్నుపోట్లు, జోక్యం దాదాగిరి, ప్రత్యక్ష దాడి వంటి అసహ్యకరమైన చర్యల్ని కప్పిపెట్టుకోవడానికి అమెరికా ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రపంచ శాంతి-స్థిరత్వాల పరిరక్షణ, టెర్రరిజం అణచివేత, బలహీన-అసహాయ దేశాలను రక్షించడం, ప్రమాదంలో పడిన అమెరికా, దాని మిత్రదేశాల ప్రయోజనాలను కాపాడుకోవడం మొదలైన అనేక కట్టుకథలను ఉపయోగించుకుంటున్నది. 1991లో ఇరాక్‌పై చేసిన దురాక్రమణ యుద్ధంలో వలే బోస్నియా, కోసావో వంటి ప్రదేశాల్లో దశాబ్దానికి పైగా విధించిన ఆంక్షల విషయంలో వలే తన దుర్మార్గమైన పథకాల్ని నెరవేర్చుకోవడానికి అది ఐక్యరాజ్య సమితిని కూడా ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నది.

అత్యంత క్రూరమైన, అనాగరికమైన బాంబు దాడులతో వేలాదిగా, లక్షలాదిగా కూడా ప్రజల్ని పిల్లలతో సహా చంపడం ద్వారా (అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఇది సాధ్యం కావడమే విశేషం) అమెరికా సామ్రాజ్యవాదులు ప్రప్రథమ అంతర్జాతీయ టెర్రరిస్టులుగా, ప్రపంచ శాంతికి తీవ్ర ప్రమాదంగా తయారయ్యారు. ఈ నీచమైన, భయంకరమైన చర్యల ద్వారా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రపంచ రాజకీయాల్లో మున్నెన్నడూ లేనంతగా ఒంటరులయ్యారు. ప్రపంచావ్యాప్తంగా విశాల మెజారిటీ ప్రజానీకపు ద్వేషాన్ని మూటగట్టుకున్నారు. 1990ల దశాబ్దంలోనూ, నూతన సహస్రాబ్దిలో ఇప్పటి వరకూ గడిచిన దాదాపు రెండు దశాబ్దాలలోనూ, ప్రపంచవ్యాప్తంగా అమెరికా దుర్మార్గాలను ఖండిస్తూ పీడిత ప్రజలూ, జాతులూ నిర్వహించిన అమెరికా వ్యతిరేక ప్రదర్శనల వెల్లువ కొనసాగింది.

ఆయా దేశాలపై దాని దురాక్రమణ యుద్ధాలకూ, దాని దుశ్చర్యలకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా జెండాల్ని తగులబెడ్తూ దాని దౌత్యకార్యలయాలపై దాడి చేస్తూ వివిధ నిరసన రూపాల ద్వారా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ వీధుల్లోకొచ్చిన లక్షలాది ప్రజల ద్వేషాన్ని అమెరికా సామ్రాజ్యవాదులు మూటగట్టుకున్నారు. ఇస్లామిక్ ప్రపంచ ప్రజల్లో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక భావనలు అగ్రహావేశాల వల్ల ఆ దేశాల ప్రభుత్వాలు తాత్కాలికంగానైనా పైకి అమెరికా వ్యతిరేక ధోరణిని అవలంభించక తప్పడం లేదు. తమ ప్రజల అమెరికా వ్యతిరేక నిరసనలు పెరుగుతూ ఉండడంతో భయపడిపోయి, అమెరికాకు పూర్తిగా గులాంగిరి చేసే సౌదీ అరేబియా, ఈజిప్టు, టర్కీ ప్రభుత్వాలు కూడా కొంత వరకు అమెరికా విధానాల్ని వ్యతిరేకించాయి. ఇరాక్‌పై దాడులకు అమెరికాకు తమ భూభాగాన్ని



నూతన ఆర్థిక విధానాన్ని చేపట్టిన పి.వి. నరసింహారావు నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద అనుకూల ఎల్.పి.జి. విధానాలను అమలు చేయనారంభించింది. తదుపరి అధికారంలోకి వచ్చిన వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం తన 'స్వదేశీ' ముసుగును చించివేస్తూ అదే ఎల్‌పిజి విధానాలను తీవ్రతరం చేసింది. తదుపరి అధికారంలోకి వచ్చిన మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని యు.పి.ఏ.-1, 2 ప్రభుత్వాలు 'మానవముఖం' పేరుతో ఎల్‌పిజి విధానాలను మరింత తీవ్రతరం చేసాయి. ప్రస్తుత మోడీ నాయకత్వంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కూడా 'మేక్ ఇన్ ఇండియా', 'ఈజ్ ఆఫ్ బిజినెస్' పేరుతో దేశంలో సామ్రాజ్యవాదుల, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదుల దోపిడీని మరింత తీవ్రతరం చేసే విధానాలనే దూకుడుగా అమలు చేస్తోంది.

అంతర్జాతీయ వ్యవహారాల్లోకి వస్తే, భారత పాలకవర్గాలు ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా-నాటో బలగాల దురాక్రమణ యుద్ధానికి బేషరతు మద్దతు ప్రకటించాయి. ఇరాక్‌పై వాటి దాడి పట్ల మౌనవ్రతం పాటించాయి. గుజరాత్‌లో ముస్లిం ప్రజలపై సాగించిన అత్యంత భయానక ఊచకోతల పట్ల అమెరికా సామ్రాజ్యవాదులు మౌనం పాటించడం ద్వారా ఆమోదం తెలిపారు. ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రి మోడీకి వీసా రద్దు చేసి 'మానవహక్కుల పరిరక్షణ' ఫోజు పెట్టిన అమెరికాయే అదే మోడీని దేశ ప్రధానమంత్రిగా చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. పాలస్తీనా జాతి విముక్తి పోరాటంపై అమెరికా సామ్రాజ్యవాద కావలి కుక్క అయిన ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ మారణకాండ పట్ల అన్ని కేంద్ర ప్రభుత్వాలు దుర్మార్గపు మౌనాన్ని పాటించాయి.

ఆర్థిక విధానాల విషయానికి వస్తే, బిజెపి నాయకత్వంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వాలు సామ్రాజ్యవాద దోపిడీకి తలుపులను బార్లా తెరవడంలో గతంలోని అన్ని రికార్డులను అధిగమించాయి. అవి ఒక పక్క 'స్వదేశీ' మంత్రాన్ని సదా జపిస్తూనే మరోవంక అమెరికా నాయకత్వాన ఉన్న ద్రవ్య పెట్టుబడి అధినేతలు ఆదేశించిన విధానాలన్నింటిని అమలు చేస్తూనే వచ్చాయి. అవి 'సంస్కరణల రెండవ దశ' పేరిట ఈ విధానాలను అమలుచేస్తూ పి.వి. నర్సింహారావు ప్రభుత్వాన్నీ, తదనంతర ప్రభుత్వాలను ఈ విషయంలో ఎంతో మించి ముందుకు పోయాయి.

ఎన్.డి.ఏ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపుగా అన్ని రంగాలలోకి సామ్రాజ్యవాద పెట్టుబడి జొరబడడానికి గల అడ్డంకులలో ఎక్కువ భాగాన్ని తొలగించాయి. అరకొరగా మిగిలిన వాటిని కూడా పూర్తిగా ఎత్తివేస్తామని ప్రకటిస్తున్నాయి. దళారీ పాలకులు భారీ లాభాలను ఆర్జిస్తున్న కొన్ని పబ్లిక్ రంగ బడా పరిశ్రమలను సైతం కారుచౌక ధరలకు తెగనమ్మివేశారు. ఇందుకోసం వారు పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పరచారు. వారు ఒక పక్క ఎగుమతి కోసం ఉద్దేశించబడిన ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, మరో వైపు దిగుమతి పరిమితులను సడలించడం

కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికుల, ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. సంఘటిత రంగంలోని భారీ ఫ్యాక్టరీలలోని పనులను, అసంఘటిత రంగంలోని లఘు ఫ్యాక్టరీలకు బదిలీ చేస్తున్నారు. ఇటువంటి తక్కువ స్థాయి వేతనాల రంగాలలో మహిళా కార్మికులపై తీవ్రమైన దోపిడీ, పీడనలతో పాటు లైంగిక అత్యాచారాలు కొనసాగుతున్నాయి. సంఘటితపడడానికి, పోరాడడానికి కార్మికవర్గం గతంలో పోరాటాల ద్వారా సాధించుకున్న వివిధ హక్కులను ఎల్‌పిజి పాలసీలను అమలు చేయడంలో భాగంగా పాలకవర్గాలు వెనక్కి తీసుకుంటున్నాయి. సంఘటితపడడానికి, పోరాడడానికి కార్మికులు సాధించుకున్న హక్కులను తీవ్రంగా కట్టడి చేసే పలు తీర్పులు ఇవ్వడం ద్వారా బూర్జువా న్యాయస్థానాలు దూకుడుగానే కార్మిక వ్యతిరేక పాత్రను పోషిస్తున్నాయి.

గత కొద్ది సంవత్సరాలలో దేశంలోని వేరువేరు ప్రాంతాలలోని, వేరు వేరు సెక్షన్ల కార్మికవర్గం, ప్రత్యేకించి గనుల రంగంలోని కార్మికవర్గం, పాలకవర్గాలు చేపట్టిన సామ్రాజ్యవాద నిర్దేశిత నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పలు సాహసోపేతమైన పోరాటాలను నడిపింది. పైగా ఈ పోరాటాలు, కార్మికసంఘ సాధారణ సరిహద్దులను దాటి ముందుకెళ్లాయి. ఇవి కార్మికవర్గంలోని వివిధ సెక్షన్లు ఈ విధానాలకు వ్యతిరేకంగా తమ మనసుల్లో గూడుకట్టుకొని ఉన్న క్రోధాన్ని తిరుగుబాటుతత్వాన్ని వ్యక్తం చేశాయి. ఈ విధానాలకు వ్యతిరేకంగా చావో బతుకో తేల్చే పోరాటాన్ని నడపడం మినహా వారి ముందర వేరే దారి ఏదీ లేదు. అయితే, మొట్టమొదట, కార్మికవర్గంలో బాగా ఊడలు దిగి ఉన్న రివిజనిజం, సంస్కరణవాదం, ఆర్థికవాదాల ప్రభావాన్ని తుడిచిపెట్టేందుకు ఈ రంగంలో నిర్దిష్ట చొరవతో, విప్లవ రాజకీయాలను చేపట్టి రివిజనిస్టు సి.పి.ఐ., సి.పి.ఎం. సంఘాలతో సహా పాలకవర్గం నడిపిస్తోన్న కార్మిక సంఘాల సంకెళ్ల నుండి కార్మికవర్గాన్ని విముక్తం చేస్తే, అప్పుడు కార్మికవర్గం తన చారిత్రక లక్ష్య సాధనకు మునుముందుకు పురోగమించగలదు. అలా చేయడం ద్వారా మాత్రమే కార్మికవర్గం, తన మావోయిస్టు పార్టీ యొక్క దృఢ నాయకత్వం కింద సామ్రాజ్యవాదానికి, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా వివిధ సెక్షన్లు ప్రత్యేకించి రైతాంగం నడుపుతున్న అన్ని పోరాటాలను సమన్వయించి నడుపుతూ వాటిని మరింత శక్తివంతంగా సమీకరిస్తూ, వాటిని, పాత భారత దేశాన్ని ధ్వంసం చేసి, కొత్త నూతన ప్రజాస్వామిక భారత దేశాన్ని నెలకొల్పే దిశలో ఒకే ప్రవాహంగా మల్చగలదు. అటు తర్వాత ప్రపంచ స్థాయిలో సోషలిజం, కమ్యూనిజాలను నిర్మించే దిశలో వాటిని పురోగమింపజేయగలదు.

భారత దళారీ పాలకవర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఏ పార్లమెంటరీ పార్టీ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల అధికారాన్ని చెలాయించినప్పటికీ సారాంశంలో ఇవన్నీ సామ్రాజ్యవాద దోపిడీ ప్రయోజనాలను నెరవేర్చేవిగానే ఉన్నాయి. మునుపటి నెహ్రూ, గాంధీ కుటుంబాల నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగానే, సామ్రాజ్యవాదానికి ఊడిగం చేయడంలో భాగంగా 1992లో



ఉపయోగించుకునే అవకాశాన్ని ఇచ్చేందుకు నిరాకరించాయి. ఒక్క యూరపే కాక ఆఫ్రికా దేశాధినేతలు కూడా బహిరంగంగా అమెరికా ఆంక్షల్ని ధిక్కరించడంతో క్యూబా, ఇరాన్, లిబియాల్ని ఒంటరి చేయాలనే దాని ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయి.

అంతేకాక, అమెరికా సామ్రాజ్యవాదులు నాటోని పూర్తిగా తమ ఆధిపత్యం కింద ఉంచుకోవాలని బరితెగించిన ప్రయత్నాలు చేస్తూ, తన విధానాలన్నింటికీ సభ్యదేశాలు తప్పనిసరిగా ఆమోదం తెలపాలనీ అమెరికా నేతృత్వంలో జరిగే యుద్ధాల్లో వారి సాయుధ బలగాల్ని భాగస్వాముల్ని చేయాలని బలవంతం చేస్తున్నారు. దాంతో అమెరికాకీ, ఇతర నాటో సభ్య దేశాలకూ మధ్య ప్రత్యేకించి టర్కీ, ఫ్రాన్స్, జర్మనీలతో వైరుధ్యాలు పెరుగుతున్నాయి. దీనికి తోడు వార్సా కూటమి పతనం తర్వాత ఏర్పడిన ఖాళీని ఉపయోగించుకొని రష్యా సరిహద్దుల వరకూ తన అజమాయిషీని విస్తరించడానికి నాటో ప్రయత్నిస్తుండడంతో రష్యాకీ, అమెరికా నేతృత్వంలోని నాటోకి మధ్య వైరుధ్యాలు కూడా మరింత పదునెక్కుతున్నాయి. రష్యా సామ్రాజ్యవాదం బలహీనతలను అమెరికా సామ్రాజ్యవాదం చాలా బాగా తనకనుకూలంగా ఉపయోగించుకుంటోంది. జార్జియా, అజర్‌బైజాన్ వంటి దక్షిణ సి.ఐ.ఎస్ దేశాల్లోకి అది చొరబడగలిగింది.

అమెరికా ప్రజలు మునుపటి బుష్ యొక్క రిపబ్లికన్ పార్టీ లాగానే ఆ తర్వాత ఒబామా యొక్క డెమొక్రటిక్ పార్టీ తిరస్కరించారు. ప్రస్తుతం జాత్యహంకార భావజాలాన్ని రెచ్చగొట్టడం ద్వారా అధికారంలోకి వచ్చిన ట్రంప్ కూడా ఇదే బాటలో నడుస్తున్నాడు. అందువల్లనే ఈ సంవత్సర కాలంలో ట్రంప్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.

లక్షలాది ప్రజలకు మాటల్లో వర్ణించలేనంతటి బాధల్నీ, కష్టాల్నీ కలిగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజలూ, జాతులూ ప్రపంచ కార్మికవర్గ నాయకత్వంలో ఏకమై అలుపెరుగని పోరాటాన్ని కొనసాగించాలి. అన్ని వైపుల నుండి అమెరికా రాక్షసిని దెబ్బకొడుతూనే, అదే సమయంలో ప్రపంచ ప్రజలకు యూరప్, రష్యా, జపాన్, ప్రస్తుతం నూతనంగా ఆవిర్భవించిన చైనా సోషల్ సామ్రాజ్యవాదుల నుండి పొంచి ఉన్న ఘోర ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

## ఫాసిస్టీకరణ – ప్రజా ఉద్యమాలపై ప్రపంచవ్యాప్త అభివృద్ధి నిరోధక దాడి

ప్రతి జీవన రంగాన్నీ చుట్టుముట్టిన పెట్టుబడిదారీ విధానపు తీవ్రతరమౌతున్న సంక్షోభానికీ, సామ్రాజ్యవాదుల దురాక్రమణ యుద్ధాలకూ వ్యతిరేకంగా, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ప్రపంచ పీడిత జాతులు, ప్రజలు సాగిస్తున్న విప్లవ, ప్రజాస్వామ్య, జాతి విముక్తి పోరాటాలను

అణచివేయడానికి సామ్రాజ్యవాదుల నమూనా ప్రతిస్పందన ఫాసిజమే. పెట్టుబడి, ఉత్పత్తి, వీటి సాంద్రీకరణ కేంద్రీకరణ పెరిగే కొద్దీ ఈ సూపర్ గుత్త సంస్థల రాజకీయ అభివృద్ధి నిరోధకత్వం కూడా అదే విధంగా పెరుగుతోంది. బహుళజాతి సంస్థలు వాటి ప్రయోజనాల కోసం అవసరం అయినప్పుడల్లా వివిధ వెనుకబడిన దేశాల్లో మిలిటరీ ఫాసిస్టు ప్రభుత్వాల్ని నెలకొల్పాయి. ప్రపంచ భవిష్యత్తును తమ గుప్పెట్లో పెట్టుకోగల, వెనుకబడిన దేశాలకు షరతులు విధించగల దాదాపు 200 బహుళజాతి సంస్థలు ప్రపంచంలో దాదాపుగా ప్రతి దేశంలోనూ ఎన్నికైన ప్రభుత్వాల్ని పడగొట్టగలిగేంత శక్తివంతమైనవి. ఫాసిస్టు నియంతృత్వ ప్రభుత్వాల్ని నెలకొల్పబడేలా చేయడం ద్వారా నామమాత్రమైన ప్రజాస్వామిక హక్కుల్ని కూడా అణచివేయగలవు. విపరీత లాభాలు దండుకోవడం కోసం, కార్మికవర్గం నుండి సాధ్యమైనంత ఎక్కువ అదనపు విలువను రాబట్టుకోవడం కోసం ఆర్థిక వ్యవస్థల్ని పునర్ వ్యవస్థీకరించడం కోసం; సామ్రాజ్యవాద సంక్షోభ భారాన్ని ప్రజల మూపుల పైకి నెట్టడం కోసం; అన్నింటికంటే ముఖ్యంగా ప్రజల తిరుగుబాట్లను అణచడం కోసం బహుళజాతి సంస్థలకూ, వివిధ దేశాల పాలకవర్గాలకూ ఫాసిస్టు ప్రభుత్వాల్ని నెలకొల్పడం అనివార్యం. ఇందులో భాగంగా అమెరికా, యూరప్ దేశాల్లో మితవాద, సాంప్రదాయకవాద, ఫాసిస్టు పార్టీలు క్రమంగా బలం పుంజుకుంటూ అధికారంలోకి వస్తున్నాయి.

దాదాపుగా ప్రపంచంలోని అన్ని దేశాల్లో నిర్బంధ చట్టాల్నీ, ఫాసిస్టు చట్టాల్నీ తీసుకురావడానికి సామ్రాజ్యవాదులకు సెప్టెంబర్ 11 దాడులు సాకుగా అందివచ్చాయి. దేశభక్తి చట్టం, దేశభద్రతా చట్టం, ఇంకా ఇలాంటి ఇతర చట్టాల్ని అమెరికాలో ప్రవేశపెట్టారు. యూరప్ అంతటా వలస వచ్చిన వారికి వ్యతిరేకమైన చట్టాలూ, ఆంక్షలూ సర్వసాధారణమైపోయాయి. భారతదేశంలో టాడా, పోటా, ఉపా, అఫ్స్పా లాంటి నిర్బంధ చట్టాలెన్నింటినో తీసుకువచ్చారు. ప్రత్యేకించి గత రెండేళ్లలో అన్ని గల్ఫ్ రాజరికాలలో, టర్కీ, జోర్డాన్, పాకిస్తాన్, ఇండోనీషియా, ఫిలిప్పీన్స్, ఇండియా, మలేషియా, చైనా, తూర్పు యూరప్ దేశాలు, బాల్టిక్ రిపబ్లిక్‌లలో, లాటిన్ అమెరికా దేశాలన్నిట్లో మౌలిక హక్కుల్ని హరించి వేసే నల్లచట్టాలు రూపొందించడం సాధారణ లక్షణాలై పోయాయి.

మరో వైపు మతోన్మాదాన్ని, జాత్యహంకారాన్ని, జాతీయ దురభిమానాన్ని, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను పోరాటమార్గం నుండి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్పోరేట్ మీడియా ఈ భావాలతో ప్రజల మెదళ్ళను నిరంతరం కలుషితం చేస్తున్నది. ఇది పెటీబూర్జువా, బూర్జువా నాయకత్వాలు పెరగడానికీ, మత ఛాందసవాద శక్తులూ, ఫాసిస్టు, సోషల్ ఫాసిస్టు శక్తులు బలపడడానికి దారితీసింది.

ఈ నేపథ్యంలో ఒకవైపు కరుడుకట్టిన మితవాద శక్తుల్నీ, మరోవైపు కార్మికవర్గ ఉద్యమంలో



సామాజిక-ఆర్థిక నిర్మాణంలోకి సామ్రాజ్యవాదం బలంగా చొరబడి ఉండడం వల్ల భూమి ఆధారిత వ్యవస్థలను వదిలి జీవించేందుకు ప్రజలు తక్షణం ప్రత్యామ్నాయ మార్గాలుగా కనిపించే వాటికోసం పట్టణాలకు వలసపోతున్న మాట వాస్తవమే. కానీ, అదే సమయంలో, ఆ శ్రమశక్తిని ఇముడ్చుకునే సామర్థ్యంలేక ఆర్థిక వ్యవస్థ కుంచించుకొని పోయి ఉండడంతో, పట్టణ, అర్ధ-పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన నిరుపేద రైతాంగం, తిరిగి గ్రామీణ ప్రాంతాలలోని తమ మూల నివాసాలకు వెళ్లే ధోరణి పెరుగుతున్నది. ఇది అర్ధభూస్వామ్య వ్యవస్థ లక్షణం తప్ప మరొకటి కాదు.

సామ్రాజ్యవాదం, భూస్వామ్య విధానం, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానానికి నమ్మకమైన ఏజెంట్లుగా పనిచేసే స్థానిక నియంతల ముఠాలు, దుష్ట పెత్తందార్లు దళారులు, పోలీసులు, న్యాయ స్థానాల ద్వారా, ప్రభుత్వాధికార్ల దీర్ఘ దొంతర ద్వారాను, రకరకాల భూస్వామ్య కట్టుబాట్ల ద్వారాను సాగుతోన్న దోపిడీ, పీడనల ద్వారా రైతాంగ ప్రజారాశుల జీవితం నిరంతరం ధ్వంసమవుతోంది. ఇవన్నీ రైతు జీవితాన్ని దుర్భరం చేశాయి. భూస్వామ్య పీడన కేవలం గ్రామీణ ప్రాంతాల్లోనే లేదు. కేవలం రైతాంగానికే పరిమితమై లేదు. వీరితో పాటుగా, ఈ అర్ధ భూస్వామ్య ఉత్పత్తి విధానం రాజ్యాంగయంత్రం ద్వారా, సైద్ధాంతిక, సాంస్కృతిక, తదితర ఉపరితలాంశాల ద్వారా దేశ విశాల ప్రజానీకాన్ని సైతం అణచివేస్తోంది. భూస్వామ్య దోపిడీ, పీడనలు వ్యవసాయక ఆర్థిక విధానపు అభివృద్ధిని అడ్డగించడం మాత్రమే కాక దేశ పారిశ్రామికాభివృద్ధి మార్గాన్ని కూడా నిరోధిస్తున్నాయి. భారత ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వున్న ప్రధానమైన అడ్డంకులలో భూస్వామ్యం ఒకటి. అందుకని, కేవలం రైతాంగానికే కాక దేశ విశాల ప్రజానీకానికీ భూస్వామ్యానికీ మధ్య వైరుధ్యం ఉందని నిస్సందేహంగా చెప్పవచ్చు. దున్నేవారికి భూమి ప్రాతిపదికన సాయుధ వ్యవసాయ విప్లవం ఇరుసుగా గల నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారా మాత్రమే, అంటే దేశంలో అర్ధ భూస్వామ్య సంబంధాలను బద్దలు కొట్టడం ద్వారా మాత్రమే ఈ వైరుధ్యం పరిష్కారమవుతుంది తప్ప మరో విధంగా సాధ్యం కాదు.

## పెట్టుబడికీ, శ్రమకూ మధ్య వైరుధ్యం

కార్మికవర్గం, లే ఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంట్లు, వేతన స్థంభనలు, వేతనంలో కోతలు, పరిశ్రమలలో ప్రమాదాలు, సామాజిక భద్రతా ప్రయోజనాల రద్దు, క్యాజువల్ కార్మికులుగా మార్చివేయడాలు, పని వేగాన్ని పెంచడాలు వగైరాలకు, అంతేకాక, కార్మిక సంఘాల కార్యకలాపాలపై కనీస హక్కులపై ఆంక్షలు విధించబడడం వంటి వాటికి బలి చేయబడుతోంది. ప్రపంచీకరణ విధానాల ఫలితంగా పారిశ్రామిక, సమాచార, వార్తాప్రసార, వినోద పరిశ్రమల్లోనే (ఇన్‌ఫర్మేషన్, కమ్యూనికేషన్, ఎంటర్‌టైన్‌మెంట్) గాకుండా ప్రభుత్వ పాలనా, సేవారంగాలలో పెద్దెత్తున

ఉపయోగిస్తున్నప్పటికీ, దేశ జిడిపిలో వ్యవసాయం వాటా కేవలం 15-20 శాతం మాత్రమే ఉండటాన్ని బట్టి చూస్తే ఈ దేశంలో ఉత్పత్తి విధానం ఎంతగా వెనుకబడి ఉందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా చూసినప్పుడు భారతదేశంలోని అర్ధ భూస్వామ్య సంబంధాల్లో కొన్ని గణనీయమైన పరిణామాత్మక మార్పులు జరిగాయి తప్ప గుణాత్మక మార్పు జరగలేదు. ఉదాహరణకు, వక్ర పెట్టుబడిదారీ సంబంధాలు గమనించదగ్గ మేరకు పెరిగిన పంజాబ్ వంటి ఒక రాష్ట్రం, మౌలికంగా అర్ధ భూస్వామ్య స్వభావాన్నే కలిగి ఉంది.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు వ్యవసాయ రంగాన్ని అతి ఘోరంగా దెబ్బతీశాయి. ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకు వంటి సామ్రాజ్యవాద సంస్థల ఆదేశాల కనుగుణంగా, సబ్సిడీలను ఎత్తివేసిన ఫలితంగా ఎరువుల ధరలు పెరగడం, మౌలిక సదుపాయాల కల్పనలో సబ్సిడీల ఎత్తివేత, నీటి పన్నులు, విద్యుత్ ఛార్జీలు, రవాణా చార్జీలను, డీజిల్ ధరలను అపారంగా పెంచి వేయడం, వ్యవసాయోత్పత్తికి పెట్టాల్సిన మదుపు నానాటికి పెరిగిపోతూ ఉండడం, ప్రతికూల వ్యాపార షరతులు, ఎఫ్.సి.ఐ.మూసివేతతో సహా గిట్టుబాటు ధర వ్యవస్థను ఇంచుమించుగా రద్దు చేయడం, వడ్డీ వ్యాపారులు, ఫైనాన్స్ కంపెనీలు తదితర రుణదాతలు విధించే వడ్డీలు పీల్చి పిప్పిచేయడంతో మధ్యతరగతి రైతులొక్కరేకాక, ధనిక రైతులలోని పెద్ద సెక్షను కూడా బాగా దెబ్బతినిపోతున్నది. యుపి.ఏ-1 ప్రభుత్వం 'రెండవ హరిత విప్లవం' పేరుతో అనుసరించిన విధానాలు వల్ల రైతుల ఆత్మహత్యలు మాత్రం ఆగలేదు. అది బడ్జెట్‌లో 80 వేల కోట్లు రుణ మాఫీ కోసం రైతాంగానికి కేటాయించగా, అదే కాలంలో కార్పొరేట్ వర్గాలకు ఐదు లక్షల కోట్ల రూపాయలు పన్ను రాయితీలు ఇచ్చింది. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలను మించిపోయింది. అన్ని ప్రభుత్వాలు మాటల్లో రైతాంగం కోసం పాటుపడుతున్నామంటూ, వాస్తవంలో సంపన్నులకు ఎలా ఊడిగం చేస్తున్నాయో సులభంగానే అర్థం చేసుకోవచ్చు. అప్పుల బాధ, పంట నష్టాలు, వ్యవసాయం కోసం పెరిగిపోతున్న ఉత్పాదక ఖర్చులు, పడిపోతున్న వ్యవసాయోత్పత్తుల ధరల కారణంగా గత 21 సంవత్సరాల్లో దేశంలో 3.30 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మోడీ మూడేళ్ళ పాలనలో 36 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మరోవంక గిడ్డంగులలో నిల్వ చేసిన ఆహార ధాన్యాలు కుళ్లి, పుచ్చిపోతున్నాయి. ఈ పరస్పర విరుద్ధ లక్షణాలన్నీ నయా వలసవాద తరహా అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ తాలూకు స్పష్టమైన చిహ్నాలే.

రైతులు ఎంత మాత్రమూ భూమిని కోరడం లేదనీ, వ్యవసాయం నుంచి, భూమిపై ఆధారపడే వ్యవస్థల నుంచి తప్పుకోవాలని చూస్తున్నారనీ మాట్లాడేవారున్నారు. వారికి 'దున్నేవారికే భూమి' అనే కార్యక్రమ పిలుపు కాలదోషం పట్టినదిగా, ప్రశ్నించదగినదిగా కనపడుతుంది. వలసగా ఉండిన చరిత్ర నుంచి, 70 సంవత్సరాల బూటకపు 'స్వాతంత్ర్య' చరిత్ర వరకూ భారత



ద్రోహులుగా పనిచేసే సోషల్ ఫాసిస్టుల్నీ ఒంటరులను చేస్తూ కార్మికవర్గం సమరశీలంగా రాజీలేకుండా పోరాడటం ద్వారా సోషల్ ఫాసిజంతో సహా అన్ని రకాల ఫాసిజాలను ఓడించాల్సిన అవసరం ఎంతగానో ఉంది.

అలాగే తూర్పు యూరప్, గత సోవియట్ యూనియన్‌లలో ప్రజా వెల్లువలు వచ్చి అక్కడి రివిజనిస్టు పార్టీల నాయకత్వంలోని నిరంకుశాధికార పెట్టుబడిదారీ పాలనలు కుప్పకూలిపోయక ముఖ్యంగా 1990 నుండి సోషలిజం-కమ్యూనిజం, మార్క్సిజం-లెనినిజం-మావోయిజంకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులు, అభివృద్ధి నిరోధకులూ అత్యంత విషపూరితమైన ప్రచారానికి పూనుకున్న నేపథ్యంలో వివిధ సామాజిక వర్గాల ప్రాముఖ్యతను నిరాకరిస్తూ, వర్గ విశ్లేషణను ఆర్థిక రిడక్షనిజంగా చూపిస్తూ, రేస్, లింగ, కుల జాతి వంటి అస్థిత్వాలు సమకాలీన వాస్తవాలు అని ప్రకటించే పోస్ట్ - మోడర్నిజం, పోస్ట్ - మార్క్సిజం మొదలైన బూర్జువా, పెటీబూర్జువా సిద్ధాంతాలు ముందుకు వచ్చాయి. నేడు 'సిద్ధాంతాల అంతం', 'చరిత్ర అంతం' మొదలైన వాటిని సూచించే యుగంలో ఉన్నామనీ, పెట్టుబడిదారీ విధానం మాత్రమే తన మనుగడను నిలుపుకున్న వ్యవస్థగా అంతిమ విజయం సాధించిందనీ, దీనికి ప్రత్యామ్నాయం లేదని వీరు నొక్కి చెబుతుంటారు. అధికారం కోసం పోరాటం అవినీతిపరుల్ని తయారు చేస్తుందనీ అది తప్పకుండా నియంతృత్వ పాలనలకు దారితీస్తుందనీ, కేంద్రీకృత ప్రణాళికా రచన నిరంకుశాధికారానికి దారితీస్తుందనీ వారు అంటారు. రాజ్యానికి ప్రత్యామ్నాయంగా వారు 'పౌర సమాజాన్ని' ముందుకు తెస్తారు. ఆర్థిక రంగంలో మార్కెట్ నియంత్రించే శక్తిగా ఉండాలంటారు. ఆ విధంగా ఈ ధోరణులన్నీ, వీటిలో కొన్ని ఇప్పటికీ 'వామపక్ష' ముసుగును ధరిస్తాయి. ఇవి అంతర్జాతీయ పెట్టుబడి యొక్క నయా ఉదారవాద విధానాలకూ, నయా వలసవాద దోపిడీ, అదుపు రూపాలకూ ప్రత్యక్ష, పరోక్ష వకాల్తాదారులుగా ఉంటూ విప్లవానికి తీవ్రమైన ఆటంకంగా మారాయి. పీడిత వర్గాలను వర్గ ప్రాతిపదికన ఏకం కాకుండా, కార్మికవర్గ విప్లవాలు జరగకుండా చూడడం వీటి లక్ష్యం.

అలాగే ప్రచండ-అవాకిన్‌ల నయా రివిజనిజంతోపాటు రకరకాల రివిజనిజం, పార్లమెంటరిజం, మన దేశంలో గాంధీయిజం కూడా ప్రజల్ని పోరాట మార్గం నుండి పక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయి. కొందరు రివిజనిస్టులు ద్రవ్య పెట్టుబడి ప్రపంచాన్ని పునర్విభజించే పోటీకి ముగింపు పలికిందనీ, ప్రపంచ యుద్ధాలకు కాలం చెల్లిందనీ, అలాగే లెనిన్ సిద్ధాంతానికి కూడా కాలం చెల్లిందనీ సూత్రీకరణలు చేస్తూ ఆధునిక 'కాట్స్కీ' అవతారమెత్తుతున్నారు. మన దేశంలో ఈ సంస్కరణవాద, గాంధీవాద, చట్టబద్ధవాద, ఆర్థికవాద, అవకాశవాద, రివిజనిస్టు, పోస్ట్‌మాడర్నిస్టు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడి ఓడించకుండా నూతన ప్రజాస్వామిక విప్లవాన్నీ, ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని పురోగమింపజేయడం అసాధ్యం.

## సామ్రాజ్యవాద దాస్యంలో భారతదేశం

భారత సమాజం నేటికీ సామ్రాజ్యవాద దాస్యంలో నలిగిపోతున్నది. 18వ శతాబ్దపు మలిభాగంలో బ్రిటీషు సామ్రాజ్యవాదులు భారత దేశాన్ని జయించారు. అప్పటికి, మన దేశంలోని భూస్వామ్య సమాజ గర్భంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందడం మొదలైంది. బ్రిటీషు వలసవాదులు ఆ స్వతంత్ర పెట్టుబడిదారీ విధాన అభివృద్ధిని అడ్డుకున్నారు. బ్రిటిష్ వలసవాదుల ప్రయోజనాలకు అనుగుణంగా భారత సమాజం భూస్వామ్యం నుండి వలస, అర్ధ భూస్వామ్యంగా మార్చివేయబడింది.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలోనూ, ఆ తరువాత జరిగిన పరిణామాలలో ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశాల బలాబలాల సమతౌల్యాలలో నూతన మార్పులు రావడం, వలస దేశాలన్నింటిలో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జాతుల విముక్తి ఉద్యమాలు విజృంభించడంతో పాటు భారత ఉపఖండంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద వలస పాలన దాదాపుగా కుప్పకూలిపోయే స్థితి ఏర్పడడంతో సామ్రాజ్యవాదులు పాత వలస దోపిడీ రూపాన్నీ పాలననూ పరోక్ష పాలన, దోపిడీ, అజమాయిషీ అనే నయావలస రూపంగా మార్చాలనే నిర్ణయానికి వచ్చారు. ఇందుకుగాను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, భారతదేశంలో తమ వలస పాలనా కాలంలో పుట్టుకొచ్చిన నాటి నుండి పెంచి పోషిస్తూ వచ్చిన దళారీలపైన ఆధారపడ్డారు. వీరు ప్రత్యక్ష పాలనను వదులుకోవాల్సిన గత్యంతరం లేని స్థితిలో తమ సామ్రాజ్యవాద పెట్టుబడిని ప్రయోజనాలను పరిరక్షించే షరతుపైన దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గానికి, బడా భూస్వాములకు 1947 ఆగస్టు 15న అధికారాన్ని బదలాయించారు. దీనితో వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ స్థానంలో అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ వచ్చింది.

ఫలితంగా, బ్రిటీషు సామ్రాజ్యవాదం స్థానంలో మన దేశంలోకి పలు సామ్రాజ్యవాద శక్తులు ప్రవేశించాయి. అంతస్సారంలో బూటకమైనదైన లాంచనప్రాయమైన స్వాతంత్రం అనే సైనుబోర్డు కింద సామ్రాజ్యవాద శక్తులే వాస్తవానికి భారత ఆర్థిక వ్యవస్థను, రాజకీయాలనూ, సంస్కృతినీ నియంత్రిస్తూ, భారత పాలక వర్గాల కీలక విధానాలను నిర్ణయిస్తున్నాయి. ఆ విధంగా అది వివిధ సామ్రాజ్యవాద శక్తుల పరోక్ష పాలన, దోపిడీ, అజమాయిషీల కింద ఉన్న అర్ధ వలస, అర్ధ భూస్వామ్య దేశంగా కొనసాగుతోంది. ఇది వలస కాలం నుండి నేటి వరకు సాగిన భారత సామాజిక, ఆర్థిక రాజకీయ వ్యవస్థ అభివృద్ధిని వస్తుగతంగా అధ్యయనం చేయడం నుండి తేలిన వాస్తవం.

### సామ్రాజ్యవాదానికీ, భారత ప్రజారాశులకూ మధ్య వైరుధ్యం

అందువలన 'స్వాతంత్ర్యం' అనబడేది వచ్చిన తర్వాత కూడా భారత ప్రజలపైన సామ్రాజ్యవాద



విప్లవం' ధ్యేయం, సామ్రాజ్యవాద సరుకులకు బందీ అయి ఉండే (కాప్టివ్) మార్కెట్‌ను సమకూర్చి పెట్టడమే కాక, ఆవిష్కృతమవుతున్న ఎర్ర విప్లవ ప్రమాదాన్ని ఎదుర్కోవడం, చిరకాల ఆహార సంక్షోభ పరిష్కారానికి ఒక ప్రయత్నం చేయడం కూడా.

ఉత్పత్తితో సహా ఉత్పాదకతలో పెరుగుదల ఉన్నప్పటికీ, 'హరిత విప్లవం' ప్రతికూల ఫలితాలు త్వరలోనే బహిర్గతమయ్యాయి. అది వ్యవసాయిక ఉత్పాదకాల ధరలను విపరీతంగా పెంచింది. కానీ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మాత్రం చాలా తక్కువగా ఉండడమో లేక ఇంచుమించుగా గిడసబారిపోవడమో జరిగింది. దీంతో, రైతాంగం జీవన పరిస్థితులు మెరుగుపడడం కాకుండా రోజురోజుకూ దిగజారిపోయాయి. వ్యవసాయిక యంత్రాలు, రసాయనిక ఎరువులు, అధిక దిగుబడి రకాల విత్తనాలూ, పురుగు మందులు మొదలైన సామ్రాజ్యవాద సరుకులకు మార్కెట్టూ వారి లాభాలూ పెరుగుతూ పోయాయి. పాత ధనిక రైతాంగం నుండి కొత్తగా పుట్టుకొచ్చిన బడా పెట్టుబడిదారీ అనుకూల భూస్వాములతో సహా అతి కొద్దిమంది పెద్ద భూస్వాములు మినహా, రైతాంగంలోని అత్యధిక సంఖ్యాకులు ముఖ్యంగా పేద రైతులూ, రైతుకూలీలూ, వారితో పాటు మధ్యతరగతి రైతాంగంలో గణనీయమైన సెక్షనూ రోజురోజుకూ వడ్డీ వ్యాపారుల, వ్యాపారస్థుల, పెట్టుబడిదారీ అనుకూల పెద్ద భూస్వాముల కబంధహస్తాలలోకి నెట్టివేయబడుతూ వచ్చారు. మరోవైపు బ్యాంకులూ, ఇతర ద్రవ్య సంస్థల పట్టు కూడా మరింతగా బిగుస్తూ వచ్చింది. సామ్రాజ్యవాద ద్రవ్య పెట్టుబడి చొరబాటు ఇంకా పెరుగుతూ వస్తుండడంతో దాని పట్టూ మరింత బిగిసింది. ఇది వ్యవసాయ రంగంలో కొన్ని పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలను ప్రవేశపెట్టినప్పటికీ, ఈ పెట్టుబడిదారీ విధానం చాలా వక్రమైనది.

వ్యవసాయ రంగం కోసం ప్రభుత్వ కేటాయింపుల్లో 1997-98 నాటికే కోత విధించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వ రంగ పెట్టుబడి తగ్గిపోయింది. అదే కాలంలోని మొత్తం పెట్టుబడి సంచయనంలో (గ్రాస్ క్యాపిటల్ ఫార్మేషన్) దాని వాటా తగ్గిపోయింది. ఒక పక్క నీటి తీరువా, విద్యుత్ ఛార్జీలు, డీజిల్, ఎరువులు, పురుగుల మందులు, యంత్ర సామాగ్రి, సమస్త వ్యవసాయ ఉత్పాదకాల ధరలు పెరిగి పోతుండడం, మరో వంక తమ ఉత్పత్తికి నామమాత్రపు ధరో లేదా గిట్టుబాటు కాని ధరో పలుకుతుండడంతో మధ్య తరగతి రైతులలోని ఒక గణనీయ సెక్షన్ భూములతో సహా మెజారిటీ పేద రైతుల భూములన్నీ బడా భూస్వాముల, ధనిక రైతుల చేతుల్లోకి ఇంచుమించుగా వెళ్లిపోయాయి.

'హరిత విప్లవం'తో కొన్ని నూతన వర్గ శక్తులు రంగం మీదకు వచ్చాయనడంలో సందేహం లేదు. అయితే ఈ పెట్టుబడిదారీ అభివృద్ధిగా చెప్పబడుతున్నది పెద్దయెత్తున కష్టాలకూ, వాటి ఫలితంగా రైతాంగంలో అసంతృప్తికి దారితీయడం తప్ప వ్యావసాయక మౌలిక సమస్యలను పరిష్కరించిందేమీ లేదు. నిజానికి దేశంలోని శ్రమశక్తిలో 60 శాతాన్ని వ్యవసాయంలో

కౌలుదారీ విధానం, పాలు వ్యవసాయం, వెట్టిచాకిరి వంటివి ఇంకా ప్రబలంగా అమల్లో ఉన్నాయి. కౌలుదారీ చట్టాలు, వాటికి సవరణలు ఎన్ని వచ్చినా ఇందులో మౌలిక మార్పు రాలేదు. పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల తరబడి అధికారం చెలాయించిన సిపిఎం నాయకత్వంలోని రివిజనిస్టు ప్రభుత్వం భూ సంస్కరణలు, కౌలుదారీ విధానంపై ఆర్భాటంగా అనేక చట్టాలు చేసినప్పటికీ అవి నామమాత్రంగానే అమలయ్యాయి. భూమిలేని రైతుల సంఖ్య భూమి ఉన్న రైతుల సంఖ్య కంటే మించిపోయింది. వ్యవసాయ కార్మికులు ఉపాధి లేకపోవడం వలన వారు భూస్వాములకు, ప్లాంటేషన్ల యజమానులకు వెట్టి సేవకులై అమానుషమైన శ్రమ చేయవలసి వస్తున్నది. పనులు దొరకక వారిలో ఎక్కువ మంది అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడపక తప్పడంలేదు. ప్రతి సంవత్సరం లక్షల కొలది ప్రజలు ఆకలి, అర్ధాకలి కారణంగా మరణిస్తున్నారు లేదా రోగాల పాలవుతున్నారు.

భారతదేశంలోని భూస్వామ్య దోపిడీకి సంబంధించిన మరొక దారుణమైన అంశం వడ్డీ వ్యాపార దోపిడీ. ప్రైవేటు వడ్డీ వ్యాపారులతోపాటు వివిధ బాంకులు, ద్రవ్య కంపెనీలు కూడా రైతాంగాన్ని దోచుకుంటున్నాయి. నిజానికి బ్యాంకులు రైతులకు తగినంత రుణ సౌకర్యం (ఇవి 13.5 శాతం రుణాలు మాత్రమే అందిస్తున్నాయి) కల్పించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు వడ్డీ వ్యాపారులు, వర్తకులు (65 శాతం రుణాలు వీరే అందిస్తున్నారు) రైతుల నెత్తురు పిండుకుంటున్నారు. విశాల రైతాంగ ప్రజారాశులు, మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకుంటున్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకాలను కొనుక్కొంటున్నప్పుడు, ఏ నీతి నియమాలు లేని వర్తకుల నిర్దాక్షిణ్య దోపిడీ వారిని పీల్చి పిప్పి చేస్తోంది. రైతాంగంలో అత్యధిక సంఖ్యాకులైన పేద, భూమిలేని, మధ్యతరగతి రైతాంగ ప్రజారాశులను భూస్వామ్య శక్తులకు అసంఖ్యాక రూపాలలో దాసులుగా చేయడం అన్నది భావజాలపరమైన సంస్థల ద్వారా, బలప్రయోగం ద్వారా, ఆఖరికి ప్రైవేటు సేనల ద్వారా కూడా అమలు చేయబడుతోంది.

1947లో అధికార మార్పిడి తర్వాత, భారత పాలకవర్గాలు 'దున్నేవారికే భూమి' అనే సూత్రం ప్రాతిపదికన జరగాల్సిన సమూల భూసంస్కరణల స్థానంలో సామ్రాజ్యవాద ప్రయోజనాలతో పాటు తమ ప్రయోజనాలను నెరవేర్చే ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాలను ప్రోత్సాహించడానికి అనేక చర్యలు చేపట్టారు. మొదటగా వారు ఫోర్డు, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్, ప్రపంచబ్యాంకు, ఇతర సామ్రాజ్యవాద ఏజెన్సీల అవసరాలకు, పథకాలకు అనుగుణంగానూ, వాటి సహాయంతోనూ సమూహ అభివృద్ధి కార్యక్రమం, గ్రామీణ కోఆపరేటివ్‌లు, ముమ్మర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం (ఐ.ఎ.డి.పి.) మొదలైన వాటిని ప్రవేశపెట్టారు. పిమ్మట ఈ చర్యలకు కొనసాగింపుగా పంజాబ్‌లోనూ, దేశంలోని ఇంకొన్ని గ్రామీణ ప్రాంతాల్లోనూ 1960ల మధ్యకాలం నాటికే 'హరిత విప్లవం'గా చెప్పబడుతున్న దాన్ని ప్రవేశపెట్టారు. ఈ 'హరిత



దోపిడీ అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశాల బలాబలాల్లో వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకొని భారత పాలకవర్గాలు మొదట దాదాపు రెండు దశాబ్దాల పాటు అమెరికా సామ్రాజ్యవాదుల వైపు, దాని తర్వాత, 60వ దశకం చివరి నాళ్ల నుండి మొదలుకొని రెండు దశాబ్దాలకు పైగా కాలం పాటు సోవియట్ సామ్రాజ్యవాదుల వైపు, 1990ల ప్రారంభం నుండి తిరిగి అమెరికా సామ్రాజ్యవాదుల వైపు మొగ్గు చూపడము, దేశంలో ఆనాటికానాటికీ ఆయా సామ్రాజ్యవాద దేశాల దోపిడీ, పీడనలు పెరగడమే దీనికి నిదర్శనం.

సామ్రాజ్యవాదులు ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న తమ నయా వలసవాద విధానాలకు, పద్ధతులకు, ఎత్తుగడలకు అనుగుణంగా మన దేశ దళారీ నిరంకుశ పెట్టుబడిదారులతో మిలాఖతై, ప్రైవేటు, ప్రభుత్వ రంగాల్లోని వివిధ పరిశ్రమలలో వేల–లక్షల కోట్ల రూపాయల పెట్టుబడిని మదుపు పెట్టారు. 'సహాయం' 'రుణం' అనబడే వాటి ద్వారా వారు యావత్తు భారత ఆర్థిక వ్యవస్థను తమ ద్రవ్య పెట్టుబడి సాలెగూటిలో ఇరికించారు. సామ్రాజ్యవాదులు, తమ సలహాదారులుగా, నిపుణులుగా చెప్పబడే వారిని నియమించి, వివిధ ప్రభుత్వ శాఖలపైన తమ రక్కసి పట్టును బిగించారు.

వాస్తవానికి, సామ్రాజ్యవాదులు, తమ దళారుల సహాయంతో భారతదేశాన్ని తమ సరుకులకు మార్కెట్టుగాను, చౌకగా పెట్టుబడులను ఎగుమతి చేయడానికి వనరుగాను వుంచేసి భారత దేశ సంపదను కొల్లగొడుతూ దాని రక్తాన్ని పీల్చేస్తూ దేశాభివృద్ధిని అడ్డగిస్తున్నారు.

సామ్రాజ్యవాదపు, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదపు దోపిడీ, నియంత్రణ కేవలం ఆర్థిక రంగానికి మాత్రమే పరిమితం కాలేదు. నయా వలస విధానం అనే ఆయుధం సహాయంతో వారు సైనిక 'సహాయం, సహకారం', 'సలహాదారులు' నియామకం వంటి వివిధ పద్ధతుల ద్వారా సైనిక విధానాల పైన గూడా తమ స్వంత పలుకుబడిని, దోపిడీని, అజమాయిషీని నెలకొల్పుకున్నారు. రకరకాల సైనిక ఒప్పందాల ద్వారా వారు తమ స్థానాలను నానాటికి ఇంకా ఎక్కువగా దృఢపర్చుకుంటున్నారు. ఇవన్నీ 'జాతీయ రక్షణ', 'దేశ రక్షణ' వగైరా, వగైరా వివిధ సైను బోర్డుల కింద సాగుతున్నాయి. సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుగునంగా భారత సైన్యం దేశంలోనే కాక యితర దేశాలలో కూడా జాతి విముక్తి పోరాటాలను, విప్లవ పోరాటాలను అణచివేయడానికి కూడా వుపయోగించబడుతోంది.

అమెరికా వల్లిస్తున్న వ్యూహాత్మక సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యం ఉద్దేశ్యం, ప్రపంచవ్యాపిత అమెరికన్ విధానాలకు భారత్ మద్దతును మరింతగా పెంచడం, ఇక్కడి ముడిపదార్థాలపై వారి జాగీర్‌ను ఖాయం చేయడమే కాకుండా పెద్దమొత్తంలో తన దేశానికి

లాభాలు తరలించుకుపోవడం, భారత డిఫెన్స్ రంగంలో అమెరికా అనుకూల విధానాలను అమలు చేయడం, ప్రపంచవ్యాప్తంగా 'తీవ్రవాదానికీ', విప్లవోద్యమాలకూ వ్యతిరేకంగా తాము అనుసరిస్తున్న విధానాలకు అనుకూలంగా భారత్‌ను నిలబెట్టడం, దక్షిణాసియాలో, మొత్తం ఆసియాలో భారత్‌ను ముందుపెట్టి దాని విస్తరణవాదానికి దన్నుగా నిలవడం ద్వారా అమెరికన్ విధానాన్ని మరింత బలోపేతం చేసుకోవడమే తప్ప మరొకటి కాదు.

దక్షిణాసియా దేశాలన్నిటిపై భారతదేశం పెత్తందారీ స్థానాన్ని దృష్టిలో ఉంచుకుంటూ సామ్రాజ్యవాదులు ఈ విశాలమైన, లాభాల పంటల నందించే మార్కెట్‌పై ఎదురులేకుండా తమ అజమాయిషీని కొనసాగించడానికి అనువుగా భారత దళారీ పాలకవర్గాల విస్తరణవాద పన్నాగాలను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, రెచ్చగొడుతూ, మద్దతునిస్తూ వచ్చారు. ఇందులో భాగంగా భారత దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గం ఒక వంక ప్రధానంగా సామ్రాజ్యవాదులకు ఊడిగం చేస్తూనే మరోవంక ఈ దేశాల పెట్టుబడినీ, మార్కెట్‌నూ, ముడి పదార్థాలు మొదలైన వాటిని కొల్లగొట్టడంలో తన స్వప్రయోజనాలు నెరవేర్చుకుంటూ వస్తున్నది. సామ్రాజ్యవాదుల అండదండలు గల భారత దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల విస్తరణవాద ప్రయోజనాలు, జోక్యందారీ చర్యలు, వెన్నుపోటు కార్యకలాపాల ఫలితంగా భారత విస్తరణవాదం, దక్షిణాసియా దేశాల కంటే అపార అధిక్యత గల సైన్యం, చాలా కేంద్రీకృతమై ఉన్న రాజ్యాంగయంత్రంతో ఆ దేశాల భద్రతకు, సార్వభౌమత్వానికి, ప్రత్యేకించి ఆ దేశాల ప్రజలకు పెను ప్రమాదకారిగా తయారైంది. 1971లో తూర్పు పాకిస్తాన్‌కు (ఇప్పటి బంగ్లాదేశ్), 1987లో ఎల్.టి.టి.ఇ.ని అణచడానికి శ్రీలంకకు భారత సేనలను పంపడం, 2009లో ఎల్.టి.టి.ఇ.ని నిర్మూలించేందుకు సాగిన అంతిమ యుద్ధంలో పూర్తి మద్దతును అందించడం, నేపాల్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం, 2015 వేసవిలో బర్మా సరిహద్దుల్లోకి చొచ్చుకొని వెళ్లి కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ఆపరేషన్లు నిర్వహించడం, 2016లో పాకిస్తాన్ సరిహద్దుల్లోకి చొచ్చుకొని వెళ్లి ఆర్భాటంగా 'కశ్మీర్ ఉద్యమకారులపై సర్జికల్ ఆపరేషన్లు' నిర్వహించడం ఇందుకు ఉదాహరణలు. దక్షిణాసియా దేశాలపై ప్రత్యేకించి వాటి ప్రజలపై సామ్రాజ్యవాద దోపిడీ, అజమాయిషీలకు భారత పాలకవర్గాలు ఒక ముఖ్య మాధ్యమంగా తయారయ్యాయి. నూతన సోషల్ సామ్రాజ్యవాద చైనాను నిలువరించేందుకు అమెరికా మోడీ ప్రభుత్వంతో 2016 ఆగష్టులో కీలక సైనిక భాగస్వామ్య దేశంగా మార్చుకోవడానికి సైనిక ఒప్పందం (లాజిస్టిక్స్ ఎక్స్‌చేంజ్ మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్–లెమోవా) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం అటు అమెరికా సామ్రాజ్యవాద ప్రయోజనాలను, ఇటు దక్షిణాసియాలో దాని దళారీగా భారత్ విస్తరణవాద ప్రయోజనాలనే ప్రతిబింబిస్తుంది.

ఈ విధంగా భారత ఆర్థిక వ్యవస్థ పైనా, రాజకీయాల పైనా, విదేశాంగ విధానం, సైనిక



విధానం రాజ్య ప్రభుత్వ విధానాల పైనా, సంస్కృతి పైనా అంటే, సామాజిక జీవితంలోని ప్రతి ఒక్క అంశం పైనా సామ్రాజ్యవాదులు తమ పలుకుబడిని, దోపిడీని, నియంత్రణను నెలకొల్పుకున్నారు. అంతేకాక భారతదేశం అంతర్జాతీయ ప్రతీఘాతుక విప్లవానికి ముఖ్యమైన దుర్గంగా కూడా వుంది. ఈ విధంగా సామ్రాజ్యవాదానికీ, భారత ప్రజారాశులకూ మధ్య వున్న వైరుధ్యం నేటి భారత సమాజంలోని మౌలిక వైరుధ్యాలలో ఒకటిగా వుంది. ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా కొనసాగే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే దేశం నుంచి సామ్రాజ్యవాదాన్ని సమూలంగా తుదముట్టించడం సాధ్యమవుతుంది.

## భూస్వామ్యానికీ విశాల భారత ప్రజానీకానికీ మధ్య వైరుధ్యం

పాశ్చాత్య దేశాలలో పెట్టుబడిదారీ విధానం భూస్వామ్య విధానాన్ని కూలదోసి అభివృద్ధి చెందింది. అందుకు భిన్నంగా భారతదేశంలో బ్రిటీషు వలసవాదం భూస్వామ్య విధానాన్ని పరిరక్షించి, తనకు సామాజికమైన దన్నుగా వుపయోగించుకుంది. విశాల రైతాంగ ప్రజారాశులను భూస్వామ్య విధానపు రక్కసి పట్టు నుంచి మౌలికంగా విముక్తి చేయకుండానే బ్రిటీషు సామ్రాజ్యవాద పాలకులు వికృతమైన పెట్టుబడిదారీ సంబంధాలను ప్రవేశపెట్టారు. దీని ఫలితంగా దేశంలో అర్ధ భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు ఏర్పడ్డాయి. ప్రత్యక్ష వలస పాలన అంతమైన తర్వాత కూడా యీ అర్ధ భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు కొనసాగాయి. సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గాన్నీ, భూస్వామ్య వర్గాన్నీ రెంటినీ కూడా తమ నయా వలస అజమాయిషీకి, దోపిడీకి సామాజిక ఆనరాలుగా వుపయోగించుకుంటున్నారు. భారత ప్రజల యీ ముగ్గురు ప్రధాన శత్రువుల కూటమి కారణంగా వివిధ ప్రభుత్వాలు అమలు చేసిన భూసంస్కరణలతో పాటు వ్యవసాయ రంగంలో అమలు చేసిన విధానాలు వ్యవసాయ రంగంలోని వర్గ సంబంధాల మౌలిక చట్రాన్ని మార్చలేదు. స్వాతంత్ర్యం అనబడేది వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిపోయిన తర్వాత కూడా విస్తార గ్రామీణ ప్రాంతంలోని విశాల ప్రజా బాహుళ్యంపైన భూస్వాముల, వడ్డీ వ్యాపారుల, వర్తక వర్గాల దోపిడీ యింకా నిరాటంకంగా కొనసాగుతోంది.

ఒక వంక కొద్ది మంది భూస్వాముల, ధనిక రైతుల చేతుల్లో భూమి కేంద్రీకృతమై వుండడం, మరోవంక భూమిలేని, పేద రైతాంగం గల మెజారిటీ గ్రామీణ జనాభా ఉండడం గ్రామీణ ప్రాంతపు స్వాభావిక లక్షణంగా ఉంది. అన్ని భూసంస్కరణల నాటకాల తర్వాత కూడా జనాభాలో 5 శాతంగా మాత్రమే ఉన్న భూస్వాముల చేతుల్లో మొత్తం భూమిలో 30 శాతం భూమి కేంద్రీకృతమై ఉంది. మొత్తం రైతాంగంలో 65 శాతం భూమిలేనివారు లేదా నామమాత్రంగా భూమి గల పేద రైతులే. గ్రామాల్లో అతి తీవ్రమైన అర్ధ భూస్వామ్య దోపిడీ రూపాలు –